PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 256 | విజయవాడ, ఆదివారం 21 ఏప్రిల్ 2024 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 21 April 2024 | Rs

ఐటిలో 64 వేల ఉద్యోగాలు ఫట్

- టాప్ 3 కంపెనీల్లో భారీగా కుదింపు
- కొత్త నియామకాలపై నీలినీడలు
- టెక్ విద్యార్థుల్లో తీవ్ర ఆందోళనలు

8

హెడ్, అభిషేక్ వీరవిహారం..

- పవర్‌ప్లే 36బంతుల్లో 125 పరుగులు
- సన్‌రైజర్స్ ఖాతాలో మూడో రికార్డు స్కోర్
- ఢిల్లీపై 67పరుగుల తేడాతో నెగ్గిన హైదరాబాద్

8

మున్సిపల్ టీచర్లకు వేతనాలొచ్చేనా?

- జిపిఎఫ్ ఖాతా నెంబరు మెలికతో కష్టాలు
- ఆందోళనలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఏప్రిల్ నెల వేతనాలు తమకు పడతాయా? లేదా? అని మున్సిపల్ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. సాధారణ ప్రావిడెంట్ ఫండ్ (జిపిఎఫ్) లేదా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) అకౌంట్లు అప్‌డేట్ నెంబర్లు లేనివారికి వేతనాలు డ్రా చేయడానికి వీలుండదని ఆర్థికశాఖ ఇచ్చిన ఆదేశాలు ఉపాధ్యాయులతోపాటు ఆ శాఖ ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. వేతనాల కోసం జిపిఎఫ్, పర్మినెంటు రిటైర్‌మెంటు అకౌంట్ నెంబర్ (ప్రాన్) నెంబర్ సమర్పించాలని ఆర్థికశాఖ తమ వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఏళ్ల తరబడి మున్సిపల్‌శాఖ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఇప్పటివరకు జిపిఎఫ్, సిపిఎస్ ఖాతాలు లేవు. వీటిని ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు, మున్సిపల్ ఉద్యోగ సంఘాలు చాలా సార్లు రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు అందించినా ఫలితం లేకుండా పోయింది. రాష్ట్రంలో 2,114 మున్సిపల్ పాఠశాలలున్నాయి. మొత్తం 13,948 ఉపాధ్యాయ మంజూరు పోస్టులుండగా, 12,006 మంది పనిచేస్తున్నారు. 1,942 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పాఠశాలల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది పర్యవేక్షణను పాఠశాల విద్యాశాఖ పరిధిలోకి తీసుకొస్తూ 2022 జూన్‌లో మున్సిపల్‌శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మండల, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు ఉన్న జిపిఎఫ్ వంటి సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఉత్తర్వులు విడుదలై రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీ నెరవేరలేదు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల వేతనాలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి (ఎంఇఒ) ఇచ్చేలా డిడిఒ అధికారాలను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. జిపిఎఫ్ నెంబర్లు ఏర్పాటులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవ్వడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఖాతాల ఏర్పాటుకు సంబంధించిన ఫైల్ ఆర్థికశాఖ, పాఠశాల విద్యాశాఖ, మున్సిపల్‌శాఖ, సిఎఫ్‌ఎంఎస్ చుట్టూ చక్కర్లు కొడుతుందే తప్ప పరిష్కారం కాలేదు. ఈ అంశంపై ఆయా శాఖల అధికారులు ఇప్పటి వరకు రెండుసార్లు సమావేశమయ్యారు. జిపిఎఫ్ రూపకల్పన, ప్రత్యేక వెబ్‌సైట్ కోసం భారీగా ఖర్చవుతుందని మున్సిపల్‌శాఖకు సిఎఫ్‌ఎంఎస్ తెలిపింది. ఈ నిధులను విడుదల చేయాలని ఆర్థికశాఖకు మున్సిపల్‌శాఖకు సుమారు రెండు నెలల క్రితం లేఖ రాసింది. అయితే ఇప్పటి వరకు దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఖాతాల ఏర్పాటుపై త్వరలో మరోసారి సమావేశం ఉంటుందని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. సాధ్యమైన మేరకు ఈ అంశాన్ని పరిష్కరిస్తామని చెబుతున్నారు.



FINANCE DEPARTMENT
GOVT. OF ANDHRA PRADESH

APU (20113 617) (314428 41)

Important Notes to DDO* :

- Verify GPF/CPS details of all employees.
- If Employee belongs to CPS and PRAN number does not exist or not a valid number, then it is the DDO's responsibility to apply or update PRAN at DTA Head Office. Make sure PRAN is updated before May 2024 pay bill.
- If Employee belongs to GPF and GPF number does not exist or not a valid number, then it is the DDO's responsibility to update existing GPF number in the "Employee Master [illegible]" tile which is under the "Master data" Tab. Make sure GPF number is updated before May 2024 pay bill.
- From May 2024, DDO is not allowed to submit Pay bill of the employees whose GPF/PRAN number is not valid.

Continue to Regular Pay Bill

ఆర్థిక శాఖ వెబ్‌సైట్‌లో డిడిఒలకు హుకుం

ప్రత్యేక విషయంగా పరిగణించాలి : యుటిఎఫ్

విద్యాశాఖ ప్రత్యేక విషయంగా పరిగణించి జిపిఎఫ్ ఖాతాలను ప్రారంభించాలని యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్‌వి ప్రసాద్ కోరారు. ఈ సమస్య పరిష్కరించాలని అధికారులందరికీ యుటిఎఫ్ తరపున ప్రాతినిధ్యం వహిస్తూ పోరాటాలు చేశామని తెలిపారు. ఇప్పటికీ పరిష్కరించకపోవడంతో వేతనాలు నిలిచిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల వేతనాలు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

పాటియాలా జిల్లాలోని శంభూ సరిహద్దులో రైల్వే పట్టాలపై బైఠాయించి ఆందోళన చేస్తున్న రైతులు

పాటియాలాలో ఉధృతంగా రైతన్నల పోరాటం

- నాలుగు రోజులుగా పట్టాలపై బైఠాయింపు
- 54 రైళ్ల రద్దు

న్యూఢిల్లీ/పాటియాలా : పంజాబ్‌లో రైతన్నల పోరాటం మళ్లీ ఉధృతమవుతోంది. కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కు చట్టపరమైన గ్యారంటీ ఇవ్వాలని, వ్యవసాయోత్పత్తులను ప్రభుత్వమే సేకరించాలని తదితర డిమాండ్లతో గత ఫిబ్రవరిలో రైతు, కార్మిక సంఘాలు చలో ఢిల్లీ మార్చ్ చేపట్టిన సంగతి తెలిసిందే. పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో వేలాది మంది రైతన్నలను పోలీసులు అప్పట్లో అడ్డుకున్నారు. ఇదే సందర్భంలో పలువురు నేతలను, రైతులను హర్యానాలోని బిజెపి ప్రభుత్వం అరెస్టు చేసి జైలులో పెట్టింది. వీరిపై తప్పుడు కేసులు బనాయించింది. వీరిలో కొందరు రైతులను ఇప్పటికీ జైలులోనే మగ్గుతున్నారు. ఈ నేపథ్యంలో హర్యానా రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేసిన రైతులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిట్‌కల్) వివిధ రూపాల్లో ఆందోళనలు సాగిస్తోంది. దీనిపై ప్రభుత్వం, పోలీసులు స్పందించకపోవడంతో హర్యానా సరిహద్దుకు సమీపంలో పంజాబ్‌లోని పాటియాలా జిల్లాలోని శంభు రైల్వే స్టేషన్‌ను ఈ నెల 17న రైతులు దిగ్బంధించారు. వందలాది మంది రైతులు రైల్వే పట్టాలపై బైఠాయించారు. వీరి ఆందోళన శనివారం నాలుగో రోజుకు చేరుకుంది. దీంతో రైల్వే అధికారులు అంబాలా - లూధియానా - అమృత్‌సర్ మార్గంలో 54 రైళ్లను రద్దు చేస్తున్నట్లు శనివారం ప్రకటించారు. అన్నదాతల నిరసనల కారణంగా ఈ నెల 17 నుంచి దాదాపు 380 రైళ్ల రాకపోకలపై ప్రభావం పడింది. అయితే తమ ఉద్దేశం ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించడం కాదని, దేశంలో అన్నం పెట్టే రైతన్నను కారాగారాల్లో బంధించిన బిజెపి ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకేనని సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం) నాయకులు పేర్కొన్నారు. ప్రయాణికులు ఇతర ప్రయాణ ఏర్పాట్లు చేసుకొని శ్రమజీవుల పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు. హర్యానా ప్రభుత్వం దిగివచ్చి తమ ముగ్గురు రైతు నాయకులను విడుదల చేసే వరకు ఉద్యమం కొనసాగుతుందని సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్) నేత శర్వాణ్ సింగ్ పందేర్ తెలిపారు. దేశంలో రైతన్న పండించే అన్ని పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కి చట్టబద్ధమైన హామీతో సహా తమ డిమాండ్లను ఆమోదించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఎస్‌కెఎం , కెఎంఎం ఈ ఏడాది ఫిబ్రవరి 13న 'ఢిల్లీ చలో' మార్చ్ చేపట్టారు. కార్మిక, కర్షకుల పాదయాత్రను భద్రతా దళాలు అడ్డుకోవడంతో పంజాబ్, హర్యానా మధ్య శంభు, ఖనౌరీ సరిహద్దు పాయింట్ల వద్దే అన్నదాతలు వివిధ రూపాల్లో తమ ఆందోళనలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే.

అన్నమయ్య జిల్లాలో విషాదం

- భర్తతో గొడవ.. ముగ్గురు పిల్లలతో కలిసి తల్లి ఆత్మహత్య

నేడు 197 మండలాల్లో వడగాడ్పులు

- 45 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు

బిజెపిని వదిలేసి మమ్మల్ని టార్గెట్ చేస్తారా?

- కేరళలో కాంగ్రెస్ తీరుపై ఏచూరి

లోపలి పేజీల్లో..

కడప ఎంపీ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేస్తున్న వైఎస్.షర్మిల

న్యాయం, ధర్మం కోసం పోరాటం

- అవినాష్‌ను కాపాడడంపై సమాధానం చెప్పాలి : వైఎస్ షర్మిల
- కడప పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

న్యాయం, ధర్మం కోసం పోరాడుతున్నామని, ప్రజలు ఆదరించాలని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల కోరారు. శనివారం కడప పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ఆమె నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కడప నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వివేకా హత్యపై మాట్లాడొద్దని కోర్టు ఆర్డర్ తీసుకొచ్చారని, 2019 ఎన్నికల్లో ఈ అంశాన్ని ఎలా వాడుకున్నారని ప్రశ్నించారు. అప్పుడు సక్రమమైతే, ఇప్పుడు ఎలా అక్రమమవుతుందని నిలదీశారు. ఛార్జ్‌షీట్‌లో ఉన్న అంశాలను, సిబిఐ సాక్ష్యాధారాలతో బయట పెట్టిన వాటినే ప్రస్తావిస్తున్నామని తెలిపారు. ఐదేళ్లుగా న్యాయం జరగలేదని, సాక్ష్యాధారాలు ఉన్నాయని చెప్తుంటే నోరుమూయించే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. వివేకా కుమార్తె సునీత ఐదేళ్లుగా న్యాయం కోసం తొక్కని గడప లేదని, అటువంటి వ్యక్తి కొంగుచాపి న్యాయం చేయాలని మిగతా 2లో

పాడేరు ఏజెన్సీలో భారీ వర్షం

- తెలంగాణలో వడగళ్ల వాన, గాలి బీభత్సం
- పంటలకు తీవ్ర నష్టం

ప్రజాశక్తి- యంత్రాంగం

రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో శనివారం భారీ వర్షం కురిసింది. తెలంగాణలో వడగళ్ల వాన, ఈదురుగాలుల బీభత్సంతో పంటలకు నష్టం వాటిల్లింది. రోడ్లపై చెట్లు కూలాయి. పాడేరు పట్టణంలో గంటకుపైగా ఉరుములు, మెరుపులతో వాన కురవడంతో పలుచోట్ల నీరు చేరింది. హోరుగాలి వీచింది. శనివారం నాటి వర్షమే ఈ ఏడాది తొలి పెద్ద వర్షమని ప్రజలు చెప్పుకుంటున్నారు. జి.మాడుగుల, అనంతగిరి మండల కేంద్రాలతోపాటు పలు గ్రామాల్లోనూ భారీ వర్షం కురిసింది. పది రోజులుగా ఎండల తీవ్రత అధికమై ఇబ్బందులు పడుతున్న ప్రజలకు వర్షం ఉపశమనం కలిగించింది. చల్లని గాలులకు ప్రజలు సేదతీరారు.

తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. పలుచోట్ల వడగళ్ల వాన పడింది. హైదరాబాద్‌లో రోడ్లన్నీ జలమయమయ్యాయి. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలంలో వర్షం బీభత్సం సృష్టించింది. సుమారు 40 నిమిషాలపాటు బలమైన ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షంతో వరి, జొన్న, నువ్వు పంటలు నేలవాలాయి. కళ్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయింది. ప్లాస్టిక్ కవర్లను కప్పి ఉంచినప్పటికీ ఈదురు గాలులకు, వర్షానికి అవి ఎగిరిపోవడం, కొట్టుకుపోవడం, తడిచిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. పలుచోట్ల చెట్లు వేర్లతో సహా రోడ్లకడ్డంగా కూలిపోయాయి. వరి పంటకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లడంతో రైతులు వాపోతున్నారు. వడగాడ్పులు, ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న హైదరాబాద్ నగరవాసులకు వర్షం కాస్త ఊరటనిచ్చింది. ఈ నెల 22, 23 తేదీల్లో తెలంగాణలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

పాడేరు పట్టణంలో కురుస్తున్న వర్షం

ఇకపై అన్ని వయసుల వారికి వైద్య బీమా

- ఐఆర్‌డిఎ వెల్లడి

న్యూఢిల్లీ : వైద్య బీమా పాలసీ కొనుగోలుకు వయస్సు నిబంధనను ఎత్తివేస్తూ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎ) నిర్ణయం తీసుకుంది. పాలసీ కొనుగోలు చేయడానికి గల వయో పరిమితి నిబంధనను తొలగిస్తున్నట్లు పేర్కొంది. ఇక నుంచి వైద్య బీమా పాలసీని వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ తీసుకోవచ్చని స్పష్టం చేసింది. ఇంతకు ముందు గరిష్టంగా 65 ఏళ్ల వరకు మాత్రమే వైద్య బీమా తీసుకునే వీలుండేది. సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక పాలసీను ఆవిష్కరించాలని ఐఆర్‌డిఎ సూచించింది. వారి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చానెల్ ఏర్పాటు చేయాలని పేర్కొంది. తాజా నిర్ణయాన్ని బీమా కంపెనీలు స్వాగతించాయి.

మను బకర్ ప్రపంచరికార్డు

- పారిస్ ఒలింపిక్స్ సెలెక్షన్ ట్రయల్స్

న్యూఢిల్లీ: మహిళా స్టార్ షూటర్ మను బకర్ ప్రపంచ రికార్డును నమోదు చేసింది. డా.కర్ణి సింగ్ షూటింగ్ రేంజ్‌లో జరుగుతున్న పారిస్ ఒలింపిక్స్ సెలెక్షన్ ట్రయల్స్‌లో శనివారం మనుబకర్ 25మీ. పిస్టల్ ఫైనల్లో 50 షాట్స్‌కు గాను 47 షాట్స్ గురితప్పకుండా కొట్టింది. దీంతో 22ఏళ్ల మను 582పాయింట్లతో ప్రపంచ రికార్డు నెలకొల్పి 0.60పాయింట్ ఆధిక్యతతో ఫైనల్‌కు చేరింది. ఇక క్వాలిఫికేషన్ టాపర్‌గా ఈషా సింగ్(585పాయింట్లు) నిలువగా.. రిథమ్ సంఘ్వాన్, అభిద్యా పాటిల్, సిమ్రన్‌ప్రీత్ కౌర్ బ్రార్ ఫైనల్‌కు చేరిన వారిలో ఉన్నారు. 20ఏళ్ల రిథమ్ 595పాయింట్లు అప్పట్లోనే బాకు వేదికగా జరిగిన ప్రపంచ షూటింగ్ పోటీల్లో రికార్డు నెలకొల్పగా.. ఈ పోటీల్లో ఆమె 574పాయింట్లతో ఫైనల్‌కు చేరడంలో విఫలమైంది.

ఓటువేసే అవకాశాన్ని కోల్పోవద్దు

సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో



సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసే అవకాశాన్ని కోల్పోవద్దని, ఇది రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో కీలకమైన కర్తవ్యమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ 'మై ఓట్ మై వాయిస్' మిషన్‌కు ఆయన వీడియో సందేశం ఇచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత పౌరులమని, రాజ్యాంగం పౌరులైన మనకు అనేక హక్కులు కల్పించిందని అన్నారు. పౌరులకు రాజ్యాంగం కల్పించిన విధుల్లో ఒకటి ఓటు వేయడమన్నారు. గొప్ప మాతృభూమి పౌరులుగా బాధ్యతాయుతంగా ఓటు వేసే అవకాశాన్ని వదులుకోవద్దని అందరినీ అభ్యర్థిస్తున్నానన్నారు. ప్రతి ఐదేళ్లకూ ఐదు నిమిషాలు కేటాయించవచ్చని, గర్వంగా ఓటు వేయాలని సిజెఐ పిలుపునిచ్చారు. ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో పౌరులకు పాత్ర ఉందని, అందుకే రాజ్యాంగంలో 'భారత ప్రభుత్వం ప్రజలచే.. ప్రజల కొరకు' అని రాసుందన్నారు. ఈ సందర్భంగా సిజెఐ ఆయన తొలిసారిగా ఓటరుగా ఓటు వేసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. పోలింగ్ బూత్ వద్ద క్యూలో నిలబడి ఉన్నప్పుడు ఎంతో ఉత్సాహంగా అనిపించిందన్నారు. న్యాయవాదిగా పనిచేస్తున్న సమయంలో ఓటు వేయడంలో విఫలం కాలేదన్నారు.

క్రిమినల్ జస్టిస్ వ్యవస్థలో మార్పులకు దేశం సిద్ధం

క్రిమినల్ జస్టిస్ వ్యవస్థలో గణనీయమైన మార్పులకు దేశం సిద్ధంగా ఉందని సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. 'క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ అడ్మినిస్ట్రేషన్‌లో భారతదేశ ప్రగతిశీల మార్గం' అనే అంశంపై కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన నిర్వహించిన సదస్సులో సిజెఐ ప్రారంభోపన్యాసం చేశారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన చట్టాలు భారతదేశం చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను కొత్త యుగంగా మార్చాయన్నారు. బాధితుల ప్రయోజనాలను కాపాడేందుకు, నేరాలపై విచారణ జరిపేందుకు ఈ మార్పు చేయడం చాలా ముఖ్యమని అన్నారు. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కోవడానికి కొత్త చట్టపరమైన చర్యలు అవసరమని సిజెఐ అన్నారు. కొత్త క్రిమినల్ చట్టాలతో తీసుకొచ్చిన మార్పుల నుంచి దేశం పూర్తిగా ప్రయోజనం పొందేలా అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఫోరెన్సిక్ నిపుణులు, పరిశోధకులకు శిక్షణ ఇవ్వడంతోపాటు కోర్టు వ్యవస్థపై పెట్టుబడులు పెట్టాలన్నారు. సదస్సులో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ తదితరులు పాల్గొన్నారు.

రేపు 'పది' ఫలితాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పదోతరగతి పరీక్షల ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. సోమవారం ఉదయం 11 గంటలకు విజయవాడలో విడుదల చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టరు డి దేవానంద రెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫలితాలను పాఠశాల విద్యాశాఖ కమిషనరు సురేష్‌కుమార్ ప్రకటిస్తారని పేర్కొన్నారు. ఫలితాలను https://results.bse.ap.gov.in వెబ్‌సైట్‌లో చూడొచ్చన్నారు. పదోతరగతి పరీక్షలను మార్చి 18 నుంచి 30 వరకు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు దాదాపు 6.3 లక్షల మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు.

ఎన్‌డిఎకు ఎదురుగాలి

- తొలి విడత పోలింగ్‌లో సంకేతమిదేనన్న ఇండియా బ్లాక్

లక్నో: బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎకు ఎదురుగాలి వీస్తోందని తొలి విడత పోలింగ్ సంకేతాలు స్పష్టం చేస్తున్నాయని ఇండియా బ్లాక్ పేర్కొంది. బిజెపి పతనానికి అమ్రోహాలోని దోలఖ్ స్థానం నాంది పలకనుందని ఇండియా బ్లాక్‌లో ప్రధాన భాగస్వామ్య పార్టీల్లో ఒకటైన సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ పేర్కొన్నారు. బిఎస్‌పి ఎంపీ, ప్రస్తుతం అమ్రోహాలోని దోలక్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డానిష్ అలీకి మద్దతుగా ఆయన శుక్రవారం ఓ ర్యాలీనుద్దేశించి మాట్లాడారు. మోడీ పదేళ్ల పాలనపై యువత, రైతుల, సామాన్య ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఆయన తెలిపారు. ఇదిలా వుండగా. తొలివిడత పోలింగ్ తీరు తెన్నులపై ఎన్నికల పరిశీలకుల విశ్లేషణలు కూడా దీనినే బలపరుస్తున్నాయి. 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 102 లోక్‌సభ నియోజకవర్గాలకు శుక్రవారం జరిగిన తొలి విడత పోలింగ్‌లో బిజెపికి గతం కన్నా తగ్గవచ్చని పేర్కొన్నారు. 2019 ఎన్నికల్లో ఈ నూట రెండు స్థానాల్లో బిజెపి 62 సీట్లు గెలుచుకుంది. గతసారి పుల్వామాలో ఉగ్రవాద దాడిని ఉపయోగించుకుని దేశవ్యాపితంగా భావోద్వేగాలను రెచ్చగొట్టింది. అంతకుముందు అంటే 2014 ఎన్నికల్లో ముజఫర్ నగర్ మత అల్లర్లపై బిజెపి పెద్దయెత్తున తప్పుడు కథనాలను ప్రచారంలో పెట్టింది. హిందూ యువతులను ముస్లింలు ఎత్తుకుపోతున్నారంటూ మత విద్వేషాలను రెచ్చగొట్టింది.

ఈసారి అయోధ్యలో రామ మందిరాన్ని ముందుకు తెచ్చి లబ్ధి పొందాలని బిజెపి ప్రయత్నించినా, అది అంతగా క్లిక్ కాలేదు. పైగా బిజెపికి ఇంతవరకు మద్దతుగా ఉన్న జాట్ రైతులు దాని నుంచి దూరమవుతున్నారు. పంటలకు కనీసమద్దతు ధర (ఎంఎస్‌పి) ఇస్తానని చెప్పి మోసగించడం, ఎంఎస్‌పి కోసం ఉద్యమించిన పంజాబ్, హర్యానా రైతులపై తీవ్ర నిర్బంధం ప్రయోగించడం వంటి చర్యలతో బిజెపి అభాసుపాలైంది. బిజెపి అవినీతికి పరాకాష్టగా నిలిచిన ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారం, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు వంటి చర్యలతో మోడీ గ్రాఫ్ మరింత పడిపోయిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. గతసారి రాజస్థాన్‌లోని మొత్తం 25 పార్లమెంటు స్థానాలను బిజెపి క్లీన్ స్వీప్ చేసింది. ఈసారి అక్కడ ఒక అంకెకు మాత్రమే పరిమితమవుతుందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

విద్యుదాఘాతానికి రైతు మృతి

ప్రజాశక్తి - రేగిడి (విజయనగరం జిల్లా)

విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన విజయనగరం జిల్లా రేగిడి మండలంలో శనివారం చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాలకొండ మండలం అంపిలి గ్రామానికి చెందిన రైతు వావిలపల్లి అప్పల నాయుడు (58) సంకిలి పంచాయతీలోని బొడ్డవలస గ్రామ సమీపంలోని తన వ్యవసాయ పొలం వద్దకు వేకువజామున నీళ్లు పెట్టేందుకు వెళ్లారు. మోటారు ఆన్ చేసేందుకు ప్రయత్నించగా అక్కడే వేలాడుతున్న విద్యుత్ వైరు తగలడంతో విద్యుదాఘాతానికి గురయ్యారు. పొలానికి నీరు రావడంలేదని గ్రహించిన తోటి రైతులు మోటార్ షెడ్డు వద్దకు వెళ్లి చూడగా అప్పలనాయుడు మృతి చెంది ఉన్నారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ రాజారావు తెలిపారు.

ప్రచార సామగ్రితో పట్టుబడ్డ వైసిపి నేత

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

ప్రచార సామగ్రితో ఓ వైసిపి నేత పట్టుబడిన సంఘటన పార్వతీపురం మన్యం జిల్లాలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. చిన్నబొండపల్లి కూడలిలో ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ కారులో తరలిస్తున్న వైసిపికి చెందిన ప్రచార సామగ్రిని కనుక్కొన్నారు. కారులో మహిళలకు పంచేందుకు 420 బొట్టు ప్యాకెట్లు, చీరలు మూడు, చేతి వాచీలు 21, రిస్ట్ బ్యాండ్స్ 12, కండువాలు 12, జెండాలు 150, కీ చైన్లు 9, పెద్ద చిన్న జెండాలు 52, ప్లాస్టిక్ విసన కర్రలు ఉన్నట్లు గుర్తించారు. అనుమతులు లేకుండా తరలిస్తున్న కారణంగా వాటిని ఫ్లైయింగ్ స్క్వాడ్ స్వాధీనం చేసుకుని రూరల్ పోలీసులకు అప్పగించారు. కారు పార్వతీపురం మండలం వైసిపి కన్వీనర్ బొమ్మి రమేష్‌దిగా గుర్తించి కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ దినకర్ తెలిపారు.

ఆ ముగ్గురూ మాయల మరాఠీలు

ఎవరు గెలిచినా స్టీల్‌ప్లాంట్ నాశనం

మోడీ, జగన్, చంద్రబాబులపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శ

ఉత్సాహంగా సిపిఎం గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు నామినేషన్

జగ్గునాయుడు నామినేషన్ కార్యక్రమంలో భాగంగా గాజువాకలో సాగుతున్న భారీ ర్యాలీ

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

'ప్రభుత్వ రంగంలోని విశాఖ ఉక్కు కర్మాగారం లేకుంటే గాజువాక అభివృద్ధే లేదు. అటువంటి ఉక్కు ఫ్యాక్టరీని ప్రయివేటీకరణతో నాశనం చేసేందుకు కేంద్రంలోని మోడీ పూనుకున్నారు. ఆయనకు చంద్రబాబు, జగన్ మద్దతుగా నిలుస్తున్నారు. ఈ ముగ్గురు మాయల మరాఠీలూ ఉక్కు ఉసురు తీసేందుకు కంకణం కట్టుకున్నారు' అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి మరడాన జగ్గునాయుడు గాజువాక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం నామినేషన్ వేశారు. తొలుత కొత్త గాజువాక నుంచి పాత గాజువాక వరకూ ర్యాలీ నిర్వహించారు. సిపిఎం, ఇండియా వేదిక శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాయి. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లేసి జగ్గునాయుడును గెలిపించాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఆద్యంతం ఈ ర్యాలీ ఉత్సాహంగా సాగింది. అనంతరం పాత గాజువాక జంక్షన్‌లో జరిగిన సభలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ గాజువాకలో టిడిపి, వైసిపిల్లో ఎవరికి ప్రజలు ఓటేసినా బిజెపికి వేసినట్టేనన్నారు. ఇటీవల గాజువాక వచ్చిన చంద్రబాబు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రయివేటీకరణ జరగకుండా మోడీకి నచ్చచెబుతాననడం హాస్యాస్పదమన్నారు. ఇన్నాళ్లూ ఎందుకు నచ్చజెప్పలేదని ప్రశ్నించారు. నారా లోకేష్ విశాఖ వచ్చినప్పుడు స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు మద్దతు ఇవ్వాలని కార్మికులు కోరితే... వాహనంతో రూట్ మార్చుకుని ఆయన అమరావతి వెళ్లిపోయారని గుర్తు చేశారు. మాట తప్పి, రూటు మార్చే టిడిపికి ఓటేస్తే అధికారంలోకి వచ్చాక ఉక్కు ఫ్యాక్టరీని అమ్మేస్తారన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపితో కలిసి మంచి చేస్తానని చంద్రబాబు చెప్పడం పెద్ద మోసమన్నారు. రాష్ట్రంలో 0.8 శాతం మాత్రమే ఓట్లున్న బిజెపికి ఆరు ఎంపీ సీట్లు ఎలా ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకొస్తే పాలన అమరావతి నుంచి సాగదని, ఢిల్లీ నుంచే జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వారానికోసారి ఢిల్లీకెళ్లి మోడీని కలసి ఒక్కసారైనా ఉక్కు ఫ్యాక్టరీపై మాట్లాడారా? లేదా ఆయన కేసుల గురించే మాట్లాడారా? అనేది చెప్పాలని డిమాండ్ చేశారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి మాట్లాడుతూ బిజెపి పీడ విరగడైతేనే ప్రజలకు, ప్రభుత్వ రంగ సంస్థలకు రక్షణ ఉంటుందన్నారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ గాజువాక ప్రాంతంలో పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు రావడానికి 1980వ దశకంలో సిపిఎం చేసిన పోరాటాలే కారణమన్నారు. కాంగ్రెస్ విశాఖ ఎంపీ అభ్యర్థి సత్యారెడ్డి మాట్లాడుతూ బిజెపిని, దానికి మద్దతు తెలుపుతున్న పార్టీలను ఓడించాలని కోరారు. ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపిస్తే మేలు జరుగుతుందన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ శీర రమేష్ మాట్లాడుతూ ఢిల్లీలోని తమ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను మోడీ సర్కారు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ప్రతిపక్షాలను లేకుండా చేసే కుట్ర దేశంలో సాగుతోందని విమర్శించారు. సిపిఐ జివిఎంసి ఫ్లోర్ లీడర్ ఎజె.స్టాలిన్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి ప్రభుత్వం కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతోందన్నారు. వేదికపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ, గాజువాక సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మరడాన జగ్గునాయుడు ఉన్నారు. సభకు సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు అధ్యక్షత వహించారు.

కుట్రల కూటమి

- 2014లో ఆ పార్టీలు ఏ హామీనీ నెరవేర్చలేదు
- 'మేమంతా సిద్ధం' సభలో సిఎం జగన్

నర్సింగబిల్లి సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న జగన్

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి, కశింకోట విలేకరి

'ప్రజలకు మంచి చేసి తాను ఒక్కడినే ఒక వైపు ఉంటే... బిజెపి, టిడిపి, దత్తపుత్రుడు (పవన్ కల్యాణ్) కలిసి బాణాలు, ఆయుధాలు పట్టుకొని ఇంకోవైపు నిల్చుని ఉన్నారు. ఉక్రోషంతో చంద్రబాబు నాపై రాళ్లు వేయమంటున్నారు. నన్ను దగ్ధం చేయమంటున్నారు. వారిదంతా కుట్రల కూటమి' అని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఒక్కడిని ఎదుర్కొనేందుకు ఇంత మంది కలిసి వస్తున్నారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర శనివారం అనకాపల్లి జిల్లాలో కొనసాగింది. యాత్రలో భాగంగా కశింకోట మండలం నర్సింగబిల్లిలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. దోచుకోవడానికి, పంచుకోవడానికి, జగన్‌ను కొట్టడానికి, హాని చేయడానికి కూటమికి అధికారం కావాలంట అని ఎద్దేవా చేశారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు నాయకత్వంలో ఏర్పడిన ఇదే కూటమి అనేక హామీలిచ్చి నెరవేర్చలేదని విమర్శించారు. ఇప్పుడు అదే కూటమి మళ్లీ అబద్ధాలతో మోసపూరిత వాగ్దానాలు, మేనిఫెస్టోతో వస్తోందని తెలిపారు. లంచాలు, వివక్షలేని పాలన కొనసాగాలంటే వైసిపి ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చే ఎన్నికలు కావడంతో ఈసారీ తమ ప్రభుత్వాన్ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం 58 నెలల్లో చేసిన మంచి పని 14 ఏళ్ల పాటు సిఎంగా ఉన్న చంద్రబాబు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. చేసిన మంచిలేక మోసాలు, కుట్రలు, పొత్తులతో కూటమి పార్టీలు ముందుకు వస్తున్నాయని విమర్శించారు. ప్రజలకు భ్రమలు కల్పిస్తూ తిరుగుతున్న కూటమిని ఓడించేందుకు ప్రజలు సిద్ధం కావాలన్నారు. జగన్‌ను ఒక బచ్చా అంటున్నారని, పోయేకాలం, ఓడిపోయే కాలం వచ్చినప్పుడు హీరోలు కూడా బచ్చాలుగా కనిపిస్తారని బాబును ఉద్దేశించి అన్నారు. కుట్రల కూటమైనా, పేదలు, అక్క, చెల్లెమ్మల తోడు తనకు ఉంటే చాలన్నారు. సభలో వైసిపి అనకాపల్లి ఎంపి అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, అనకాపల్లి, నర్సీపట్నం, చోడవరం, పెందుర్తి, పాయకరావుపేట, యలమంచిలి, మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థులు మలసాల భరత్ కుమార్, ఉమా శంకర్ గణేష్, కరణం ధర్మశ్రీ, అదీప్‌రాజ్, కంబాల జోగులు, యువి.రమణమూర్తి రాజు, ఈర్లె అనురాధలను సిఎం పరిచయం చేసి గెలిపించాలని కోరారు. పాయకరావుపేట నియోజకవర్గంలోని గొడిచర్ల నుంచి ప్రారంభమైన బస్సు యాత్ర ఉద్దండపురం, కాగిత, సీతపాలెం, నక్కపల్లి, పులపర్తి, రేగుపాలెం, యలమంచిలి (బైపాస్) మీదుగా నర్సింగబిల్లికి చేరుకుంది. అక్కడ సభ అనంతరం తాళ్లపాలెం జంక్షన్, జమదులపాలెం, బుచ్చెయ్య పేట, కశింకోట, కొత్తూరు, అనకాపల్లి, శంకరం, రేబాక, మర్రిపాలెం టోల్, దేవీపురం, గాలి భీమవరంల్లో సాగింది. సిఎం జగన్ చిన్నయ్యపాలెంలోని టెర్రకాన్ రాయల్‌లో బస చేశారు.

కోడుమూరు సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న వైఎస్ షర్మిల

ఆ పార్టీలకు ఓటు వేస్తే బిజెపికి వేసినట్లే

- కోడుమూరు సభలో వైఎస్. షర్మిల

ప్రజాశక్తి - గోనెగండ్ల (కర్నూలు)

రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్రంలోని బిజెపి ప్రాపకం కోసం పాకులాడుతున్నాయని పిసిసి అధ్యక్షులు వైఎస్. షర్మిల విమర్శించారు. ఎపిన్యాయ్ యాత్రలో భాగంగా శనివారం ఆమె కర్నూలు జిల్లా కోడుమూరులో పర్యటించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేనల కలయిక ఒక ట్రయాంగిల్ లవ్ స్టోరీని తలపిస్తోందని ఎద్దేవా చేశారు. బిజెపి, టిడిపి, వైసిపి పార్టీలలో ఏ పార్టీకి ఓటు వేసినా అది బిజెపికే చేరుతుందన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాల పరిపాలనలో మాట తప్పను మడమ తిప్పను అని హామీ ఇచ్చిన జగన్‌మోహన్ రెడ్డి జాబ్ కేలలెండర్ విడుదల చేయలేదని, ఒక డిఎస్‌సి కూడా ఇవ్వలేదని విమర్శించారు. స్పెషల్ స్టేటస్ సాధించలేకపోయారన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిని ధ్వంసం చేశారని విమర్శించారు. నాసిరకం మద్యం తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమారుతున్నారని విమర్శించారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్‌లో 25 శాతం మంది ప్రభుత్వం విక్రయిస్తున్న నాసిరకం మద్యం తాగి లివర్, కిడ్నీలు చెడిపోయి మృతి చెందుతున్నారని ఆరోపించారు. తాగునీటి కోసం ప్రజలు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారన్నారు. వచ్చేనెల 13న జరగనున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కోడుమూరు ఎమ్మెల్యేగా మురళీకృష్ణను, కర్నూలు ఎంపిగా రాంపుల్లయ్య యాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం కోడుమూరు డివిజన్ కార్యదర్శి గపూర్ మియ్యా, సిపిఐ నాయకులు రాజు పాల్గొన్నారు.

నా భర్త ఆచూకీ చెప్పండి

- విజయవాడ సిపి కార్యాలయం ముందు వేముల దుర్గారావు భార్య ఆందోళన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాయితో దాడి ఘటనకు సంబంధించి పోలీసులు అదుపులోకి తీసుకున్న వేముల దుర్గారావు ఆచూకీ తెలపాలంటూ శనివారం ఆయన సతీమణి శాంతి విజయవాడ సిపి కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఆమెకు మద్దతుగా వారి కుటుంబ సభ్యులతోపాటు రాష్ట్ర వడ్డెర సంఘం నేతలు బత్తుల దుర్గారావు, కుంచెం సావిత్రి, వేముల బాజీ నిలిచారు. ఈ సందర్భంగా శాంతి మీడియాతో మాట్లాడుతూ.. రాయి దాడి కేసులో తన భర్తకు ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు. ఆయన్ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దుర్గారావు ఆచూకీ తెలపాలంటూ వినతిపత్రం ఇచ్చేందుకు సిపి కార్యాలయానికి తాము వచ్చామని, తమకు పోలీసులు అనుమతినివ్వలేదని ఆమె పేర్కొన్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుందనే ఉద్దేశంతో కార్యాలయం ముందు ఆందోళన చేసిన వారిని సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. సౌత్ ఎసిపి రత్నరాజు, ఎడిసిపి టాస్క్‌ఫోర్స్ శ్రీహరిబాబు, నార్త్ ఎసిపి ప్రసాద్ వడ్డెర సంఘం నాయకులతో మాట్లాడారు.

రాయి దాడి కేసులో 'బొండా'కు వేధింపులు

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు

రాయి దాడి కేసులో తమ పార్టీ విజయవాడ సెంట్రల్ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలనే వేధిస్తున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు విమర్శించారు. విజయవాడ పోలీస్ కమిషనర్ ప్రకటనపై ఎన్నికల సంఘం విచారణకు ఆదేశించాలని శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికారుల ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై గవర్నరు జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ అంశంపై హైకోర్టు చీఫ్ జస్టిస్‌తోపాటు ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఇదే అంశంపై ఆ పార్టీ మాజీ ఎంపి కనకమేడల రవీంద్రకుమార్ కేంద్ర ఎన్నికల సంఘానికి, పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య రాష్ట్ర ఎన్నిల ప్రధాన అధికారికి లేఖలు రాశారు. రాయి డ్రామాకు విజయవాడ పోలీసులు సారథ్యం వహించి అభాసుపాలయ్యారని ఆ పార్టీ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విలేకరుల సమావేశంలో అన్నారు. కాపులపై జగన్ కక్ష కట్టారని టిడిపి నేతలు నిమ్మకాయల చినరాజప్ప, గంటా శ్రీనివాసరావు, నిమ్మల రామానాయుడు ఒక ప్రకటనలో ఆరోపించారు.

కడప జిల్లాలో శాంతిభద్రతలు లేవు : ఇసికి ఫిర్యాదు

కడప జిల్లాలో శాంతిభద్రతలు లేవని టిడిపి నాయకులు వర్ల రామయ్యతోపాటు దేవినేని ఉమామహేశ్వరరావు... రాష్ట్ర ఎన్నిల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాను శనివారం సచివాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. లింగాల మండలానికి చెందిన టిడిపి సానుభూతిపరులపై వైసిపి నాయకులు అనుచితంగా దాడి చేశారని తెలిపారు. మంత్రి ఆదిమూలపు సురేష్ నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ఆయన భార్య, కర్ణాటక ఆదాయపు పన్నుల విభాగం అధికారి విజయలక్ష్మిని సస్పెండ్ చేయాలని కోరారు. మీనాను కలిసిన వారిలో టిడిపి నాయకులు ఎఎస్ రామకృష్ణ, మన్నవ సుబ్బారావు, వల్లూరి కిరణ్ ఉన్నారు. డ్వాక్రా మహిళలను బెదిరింపులు, ప్రలోభాలకు గురిచేస్తున్న వైసిపి నేతలపై చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు ఆచంట సునీత మరో ఫిర్యాదు చేశారు.

మే ఒకటినే పింఛను ఇవ్వాలి : దేవినేని ఉమా

సామాజిక పింఛన్లు మే ఒకటినే ఇంటింటికి పంపిణీ చేయాలని దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ నెల పంపిణీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల 60 మంది పింఛనుదారులు మరణించారని, బాధ్యత వహిస్తూ సిఎస్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఎపి బేవరేజెస్ కార్పొరేషన్ ఎమ్‌డిగా చేతన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపి స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ ఎమ్‌డిగా టిఎస్ చేతన్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు శనివారం రాష్ట్ర కమర్షియల్ ట్యాక్స్ చీఫ్ కమిషనరు గిరిజాశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు చేతన్ కమర్షియల్ ట్యాక్స్ కమిషనరు (ఎన్‌ఫోర్స్‌మెంట్)గా విధులు నిర్వహించారు. విశాఖపట్నం డిసిగా ఆనంద్‌ను నియమించారు. బేవరేజస్ ఎమ్‌డిగా పనిచేస్తున్న వాసుదేవరెడ్డిపై ఎన్నికల కమిషన్ ఇటీవల బదిలీ వేటు వేసిన విషయం తెలిసిందే.

న్యాయం, ధర్మం కోసం పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలను కోరుతోందని అన్నారు. ఇటువంటి పరిస్థితిలో న్యాయం కోసమే పోటీ చేస్తున్నట్లు తెలిపారు. సిబిఐ ఐదేళ్లుగా విచారణ చేసి అవినాష్‌రెడ్డి దోషని చెప్పిందని, గూగుల్ మ్యాప్స్‌తో సహా ఆధారాలను సేకరించిందని అన్నారు. సిబిఐ ఆధారాలను చూపుతుంటే ముఖ్యమంత్రి జగన్ ఎందుకు అడ్డుపడుతున్నారో తెలియడం లేదని, నిందితుడిని ఎందుకు కాపాడుతున్నారో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఓబులేసు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వైఎస్ షర్మిలను, వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాయలసీమ కరువు సమస్యలను పరిష్కరించే ప్రణాళికలు వామపక్షాల వద్ద ఉన్నాయన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని, సమైక్యతను ప్రధాని మోడీ దెబ్బతీస్తున్నారని, దీనిపై వైసిపి, టిడిపి ప్రశ్నించడం లేదని వివరించారు. పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి, వివేకా కుమార్తె సునీత ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్‌ఖాన్, డిసిసి మాజీ అధ్యక్షులు నజీర్‌అహ్మద్, సంఘసేవకులు సలావుద్దీన్, కాంగ్రెస్ నగర అధ్యక్షులు విష్ణుప్రీతమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ నేతలు భారీ కేక్ కట్ చేశారు. దేశ రాజకీయ రంగంలో సుస్పష్టమైన ప్రణాళిక, దార్శనికత, ముందుచూపు కలిగిన అతికొద్ది మంది నాయకుల్లో చంద్రబాబు ఒకరని నాయకులు కొనియాడారు. ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, ఎంఎ షరీఫ్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు, ఎఎస్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే చంద్రబాబుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్, కేంద్ర మాజీ మంత్రి, నటుడు చిరంజీవి ట్విట్టర్‌లో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

నేడు అభ్యర్థులకు బి-ఫారాలు

సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేయనున్న అభ్యర్థులకు ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు స్వయంగా బి-ఫామ్స్ ఇవ్వనున్నారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో అందజేయనున్నారు. టిడిపి నుంచి 114 మంది శాసనసభకు, 17 మంది లోక్‌సభ నియోజకవర్గాలకు పోటీ చేయనున్నారు. అయితే ముందుగా ప్రకటించిన జాబితాలో సుమారు పది నియోజకవర్గాల్లో అభ్యర్థుల మార్పు ఉండే అవకాశం ఉంది. ఉండి, దెందులూరు, మడకశిర, మాడుగుల, తంబలపల్లెతోపాటు మరికొన్ని ఉండే అవకాశం ఉంది.

ప్రేమ జంట ఆత్మహత్య

- వివాహేతర సంబంధంతో మరో జంట మృతి

ప్రజాశక్తి -మార్కాపురం రూరల్ (ప్రకాశం)

పెద్దలు కుదిర్చిన పెళ్లి ఇష్టం లేక ఓ ప్రేమ జంట ఆత్మహత్య చేసుకోగా, వివాహేతర సంబంధంతో మరో జంట మృతి చెందారు. ఈ రెండు సంఘటనలు ప్రకాశం జిల్లా మార్కాపురం మండలంలో శనివారం చోటు చేసుకున్నాయి. పోలీసుల వివరాల మేరకు.. పిచ్చిగుంటపల్లికి చెందిన నారు వెంకట నాగేశ్వరి(19), అదే గ్రామానికి చెందిన వలంటీర్ జక్కుల గోపి(25) ప్రేమించుకుంటున్నారు. ఇద్దరి కులాలు వేరు కావడంతో యువతి తరుపు కుటుంబసభ్యులు పెళ్లికి నిరాకరించారు. నాగేశ్వరికి మరో యువకుడితో వివాహం కుదిర్చారు. పెద్దలు నిశ్చయించిన యువకుడితో పెళ్లి ఇష్టం లేని నాగేశ్వరి, గోపి ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. పెద్దారవీడు మండలంలోని పుచ్చకాయలపల్లికి చెందిన కొమ్ముసాని పోలిరెడ్డికి మాల్యవంతునిపాడు గ్రామానికి చెందిన విజయలక్ష్మి (40)కి, అదే గ్రామానికి చెందిన వలంటీర్ పోతిరెడ్డి సత్యనారాయణరెడ్డి(30)తో పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. పెద్దలు మందలించడంతో గ్రామ శివారులో విజయలక్ష్మి, సత్యనారాయణరెడ్డి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

పేదరికం లేని సమాజమే నా కోరిక

ప్రతి ఇంట్లో ఫైనాన్స్ మినిస్టర్ ఆడబిడ్డలే ఉండాలి

సంక్షేమాన్ని రెట్టింపు చేస్తాం : చంద్రబాబు



గూడూరులో మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో నారాచంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుక

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, నెల్లూరు ప్రతినిధి

రాష్ట్రంలో పేదరికం లేని సమాజం చూడాలనేది తన కోరిక అని టిడిపి అధినేత చంద్రబాబు అన్నారు. కేంద్రంలో ఫైనాన్స్ మినిస్టర్‌గా నిర్మలా సీతారామన్ ఉన్నారని, ప్రతి ఇంట్లో ఫైనాన్స్ మినిస్టర్ ఆడబిడ్డలే ఉండాలని పేర్కొన్నారు. తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని సిఆర్‌రెడ్డి కల్యాణ మండపంలో 'ప్రజాగళం'లో భాగంగా మహిళలతో ముఖాముఖి, నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. 'గూడూరును నెల్లూరు జిల్లాలోనే ఉండాలని మీరు అడిగారు.. మీరు కోరుకున్నట్లే తప్పకుండా చేస్తాను' అని హామీ ఇచ్చారు. గూడూరు పరిసర ప్రాంతాల్లో ఉన్న సిలికాన్‌ను ఎలా దోచుకోవాలని ఇక్కడి రాజకీయ నాయకులు ఆలోచిస్తున్నారని విమర్శించారు. స్వర్ణముఖి నదిలో ఎక్కడికక్కడ చెక్‌డ్యామ్‌లు కట్టి, భూగర్భజలాలు పెంచి ఇసుక దోపిడీ జరగకుండా చూడాలన్నదే తన కోరిక అని చెప్పారు. ఒకప్పుడు మహిళలు ఇంట్లో నుంచి బయటకు వచ్చేవారు కాదని, మహిళలను చదివించాలని మాజీ సిఎం తారక రామారావు హయాంలో పద్మావతి మహిళా యూనివర్సిటీ స్థాపించారని తెలిపారు. ఆస్తిలో సమాన హక్కు కల్పించారని గుర్తు చేశారు. మహిళలు ఆత్మగౌరవంగా జీవించాలని తాము డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశామని చెప్పారు. మహిళలు చదువుకోవడం వల్ల నేడు రివర్స్ కట్నం ఇచ్చే పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రస్తుతం అమలు జరుగుతున్న సంక్షేమాలను రెట్టింపు చేసి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని రంగాలను సిఎం జగన్ వెనక్కి నెట్టారని, తాము అధికారంలో వచ్చిన తరువాత సంపద సృష్టించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమపాళ్లలో అమలు చేస్తామన్నారు. వలంటీర్లు ఎవరూ రాజీనామా చేయొద్దని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రసుత్తం ఇస్తున్న రూ.ఐదు వేల గౌరవవేతనాన్ని రూ.పది వేలకు పెంచుతామని, పేదలకురూ. నాలుగు వేలు పింఛను అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో నిలిచిపోయిన అన్ని ప్రాజెక్టులను గాడిలో పెట్టడానికి కృషిచేస్తామని చెప్పారు. నెల్లూరు జిల్లాలో కెజిఎఫ్‌గా కాకాణి గోవర్ధన్‌రెడ్డి తయారయ్యారని, తాను అధికారంలో వచ్చిన తరువాత అందరి లెక్కలు తేల్చుతానని హెచ్చరించారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేంద్రంతో మాట్లాడి రాష్ట్రానికి రావాల్సిన నిధులు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. మహిళలతో ముఖాముఖి సందర్భంగా తొలుత ఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ, తిరుపతి బిజెపి అభ్యర్థి వరప్రసాద్, సర్వేపల్లి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్

వైసిపి అధికారంలోకొస్తే రాష్ట్రం సర్వనాశనం

- పవన్ కల్యాణ్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

వైసిపి మరోసారి అధికారంలోకొస్తే రాష్ట్రం సర్వ నాశనమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ విమర్శించారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కోరుకొండ బస్టాప్ సెంటర్‌లో మాజీ మంత్రి కెఎస్ జవహర్ అధ్యక్షత నిర్వహించిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై 38 కేసులు ఉన్నాయని, వాటిని ఆయన అవార్డుల్లా ఫీల్ అవుతున్నారని విమర్శించారు. 16 నెలలు చిప్పకూడు తిన్నవ్యక్తి తనకు నీతులు చెబుతున్నాడని అన్నారు. 2024లో కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. మోడీతో మాట్లాడి జగన్ కోసం ఎక్స్‌క్లూజివ్ సెంట్రల్ జైల్ కట్టిస్తామన్నారు. పోలవరం పూర్తి చేసే బాధ్యత ఎన్‌డిఎ ప్రభుత్వానిదేనని, గంగ ప్రక్షాళను చేసినట్లుగానే గోదావరి ప్రక్షాళన చేస్తామని హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయిస్తానని చెప్పారు. గంజాయి అక్రమ రవాణాకు, బెట్టింగ్ రాకెట్‌కు, ఇసుక దోపిడీకి రాష్ట్రంలోనే రాజానగరం రాజధానిగా నిలిచిందని ఆరోపించారు. జక్కంపూడి రామ్మోహనరావు అంటే తనకు అభిమానమని, ఆయన పిల్లలు జగన్‌తో సహవాసం చేసి పాడైపోయారన్నారు. కోట్ల విలువ చేసే కొండలను కొల్లగొట్టారని ఆరోపించారు. పేదల ఇళ్ల కోసం రాజానగరం నియోజకవర్గంలో నిర్వహించిన భూసేకరణలో రూ.600 కోట్ల మేర దోపిడీ జరిగిందని, బ్లేడ్ బ్యాచ్‌ల అరాచకాలు ఎక్కువయ్యాయని విమర్శించారు. ఇటువంటి అరాచకాలను సహించబోమని హెచ్చరించారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరి మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధికి డబుల్ ఇంజిన్‌కాదు.. ట్రిబుల్ ఇంజిన్ కావాలని అన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన కావాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. రాజానగంలో జనసేనను, పార్లమెంటు అభ్యర్థిగా తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజానగరం జనసేన అభ్యర్థి బత్తుల బలరామకష్ణ, రాజానగరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, మాజీ ఎమ్మెల్యే చిట్టూరి రవీంద్ర పాల్గొన్నారు.

కృష్ణా జిల్లా గన్నవరంలో ప్రచారంలో పాల్గొన్న కళ్లం వెంకటేశ్వరరావు

నెల్లూరులోని కోటమిట్ట ప్రాంతంలో ప్రచారం నిర్వహిస్తున్న మూలం రమేష్

పేదలకు అండ ఎర్రజెండా

• విద్వేష రాజకీయాలకు స్వస్తి పలకాలంటే బిజెపిని గద్దెదించాలి • సిపిఎం అభ్యర్థుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి- యంత్రాంగం

ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం పోరాటం చేస్తున్న సిపిఎంను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ అభ్యర్థులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎర్రజెండా ఎల్లప్పుడు పేదలకు అండగా ఉంటుందని తెలిపారు. బిజెపి విద్వేష రాజకీయాలకు స్వస్తి పలకాలంటే రానున్న ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

గుంటూరు జిల్లా మంగళగిరి మండలంలోని సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిన్నకాకానిలోని సిపిఐ కార్యాలయంలో ఇండియా వేదిక బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోరుతూ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బిజెపిని, దాన్ని బలపరుస్తున్న టిడిపి, జనసేన, వైసిపిలను ఓడించాలని కోరారు. 22న మంగళగిరిలో జొన్నా శివశంకరరావు నామినేషన్ కార్యక్రమానికి, సభ, ర్యాలీకి భారీగా హాజరు కావాలని కోరారు. దుగ్గిరాల మండలంలోని తుమ్మపూడి, చిలువూరు, మంచికలపూడిలో ప్రచారం నిర్వహిస్తూ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి అభివృద్ధిని అడ్డుకున్న వారికి ఓటుతో గుణపాఠం చెప్పాలని కోరారు.

అల్లూరి జిల్లా దేవీపట్నం మండలంలోని రమణయ్యపేట, కచ్చులూరు, కె.గొందూరు గ్రామాల్లో సిపిఎం అరకు ఎంపి అభ్యర్థి పి.అప్పలనర్స, రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావులను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నేతలు ఉపాధి హామీ పని ప్రదేశాల్లో ప్రచారం నిర్వహించారు. విఆర్.పురం మండలంలో జీపు ప్రచారం, జికె.వీధి, డుంబ్రిగుడ మండలాల్లో విస్తృత ప్రచారం చేశారు. ఈ నెల 22న రంపచోడవరంలో తలపెట్టిన తన నామినేషన్ కార్యక్రమానికి తరలిరావాలని లోతా రామారావు రాజవొమ్మంగి, వై.రామవరం మండలాల్లోని పలువురు ప్రజాప్రతినిధులకు, ప్రముఖులకు, వివిధ ప్రజా సంఘాల నాయకులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం బుద్ధవరం పంచాయతీ పరిధిలోని దావాజీగూడెంలో సిపిఎం గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు విస్తృత ప్రచారం నిర్వహించారు. మహిళలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా పోరాటం చేస్తుందని, దానికి అందరూ అండగా నిలవాలని కోరారు. బుద్ధవరం సర్పంచ్ బడుగు బాలమ్మ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిరంకుశ పాలన కొనసాగిస్తోందని, ఈ పాలనకు రానున్న ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడాలన్నారు. అనంతరం కళ్లం వెంకటేశ్వరరావు ఎన్నికల ఖర్చుకు బాలమ్మ ఒక నెల జీతం రూ.3 వేలు విరాళంగా అందజేశారు. విజయవాడలోని 32వ డివిజన్ లోటస్ ల్యాండ్ మార్క్, అయోధ్య నగర్‌లో సిపిఎం సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సిహెచ్.బాబూరావు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. విజయవాడ అభివృద్ధికి ఇండియా వేదిక అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

నెల్లూరు నగరంలోని పలు ప్రాంతాల్లో సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ ప్రచారం నిర్వహిస్తూ పేద సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న తమను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రమేష్ విజయాన్ని కాంక్షిస్తూ కోటమిట్ట, జెండా వీధి ప్రాంతాల్లో సిపిఎం కార్యకర్తలు ఇంటింటికి కర పత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. పాణ్యం నియోజకవర్గంలోని పలు వార్డుల్లో సిపిఎం అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్‌కి ఎక్కడికక్కడ ప్రజలు స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. చింతలముని నగర్ ప్రాంతంలో మంచినీటి పైప్‌లైన్ సరిగ్గా లేక సమస్య తీవ్రంగా ఉందని, సిపిఎంను ఆదరించి ఓట్లు వేసి గెలిపిస్తే సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలంలోని ఉడయపురం, మొండెంఖల్లులో పలు గిరిజన గ్రామాల్లో సిపిఎం కురుపాం నియోజకవర్గ అభ్యర్థి మండంగి రమణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

అన్నమయ్య జిల్లాలో విషాదం

భర్తతో గొడవ.. ముగ్గురు పిల్లలతో కలిసి తల్లి ఆత్మహత్య

ముగ్గురు పిల్లలతో నాగమణి (ఫైల్)

ప్రజాశక్తి-గాలివీడు (అన్నమయ్య జిల్లా)

అన్నమయ్య జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. కుటుంబ కలహాలతో ఓ తల్లి తన ముగ్గురు పిల్లలతో కలిసి గాలివీడులోని వెలిగల్లు ప్రాజెక్టు వద్ద గండిమడుగులో దూకి బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటనలో నలుగురు మృతి చెందారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గాలివీడులోని చిలకలూరిపేటకు చెందిన వేముల నాగమణి(30), వేముల విక్రమ్ భార్యాభర్తలు. వీరికి నవ్యశ్రీ (10), దినేశ్ (6). జాహ్నవి (3) ముగ్గురు పిల్లలు ఉన్నారు. విక్రమ్ ఆటో నడపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. చాలీచాలని ఆదాయంతో తరచూ ఇంట్లో గొడవలు జరిగేవి. భర్త, అత్తమామల వేధింపులూ ఎక్కువగానే ఉండేవి. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి నాగమణితో విక్రమ్ ఘర్షణ పడ్డాడు. గొడవ పెద్దది కావడంతో తన పిల్లలతో కలిసి నాగమణి ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయారు. తీవ్ర మనస్తాపానికి గురైన నాగమణి గండిమడుగు వద్దకు వెళ్లి పిల్లలతో సహా నీటిలో దూకేశారు. దీంతో ఆ నలుగురు మృతి చెందారు. గండిమడుగు ఒడ్డున ఉన్న ఉన్న చప్పులు, సెల్ ఫోన్ గుర్తించి స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేసురుకొని వారి గురించి గాలించగా మృతదేహాలు లభ్యమయ్యాయి. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను లక్కిరెడ్డిపల్లి ఆస్పత్రికి తరలించారు. మృతురాలి తల్లి రమణమ్మ ఫిర్యాదు మేరకు భర్త విక్రమ్, అతని తల్లిదండ్రులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

UCO BANK (A Govt. of India Undertaking) **ZONAL OFFICE, HYDERABAD**
కారు అమ్మకం
యూకో బ్యాంక్ జోనల్ కార్యాలయం, హైదరాబాద్ 02 పాత కార్లను అమ్మడం కొరకు **"ఎక్కడ ఉందో అలాగే మరియు ఆధారం ఏమిటి"** ప్రాతిపదికన సీల్డ్ టెండర్లను ఆహ్వానించడమైనది, బిడ్లను **02.05.2024న సా.04.00 గం.** లేదా అంతకు ముందు సమర్పించవలెను. తదుపరి వివరాలకు దయచేసి మా వెబ్‌సైట్ **www.ucobank.com** లాగిన్ అవ్వండి. ఎటువంటి కారణం చెప్పకుండానే ఏదైనా లేదా అన్నీ టెండర్లను ఆమోదించే లేదా తిరస్కరించే హక్కు యూకో బ్యాంక్‌కి ఉంది. ఈ విషయంలో ఎలాంటి ఉత్తరప్రత్యుత్తరాలు నిర్వహించరాదు.
మరిన్ని వివరాలకు సంప్రదించండి : **8074284215**

కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

గంగవరం పోర్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

• సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - గాజువాక (విశాఖపట్నం)

అదానీ గంగవరం పోర్టు కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. వేతనం పెంచాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అదానీ గంగవరం పోర్టులో కార్మికులు చేస్తున్న ఆందోళన శనివారానికి 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారి పోరాటానికి శ్రీనివాసరావు మద్దతు తెలిపి మాట్లాడారు. ఒక సంవత్సరంలో రూ.800 కోట్ల నికర లాభాలు సంపాదించిందంటే అది కార్మికుల చెమటవల్లేనన్నారు. అటువంటి కార్మికులకు కనీస వేతనం ఇవ్వకపోవడం దారుణమన్నారు. అదానీకి భారతదేశ చట్టాలు వర్తించవా? అని ప్రశ్నించారు. పోర్టు యాజమాన్యం పోలీసుల మాటగానీ, కలెక్టర్ మాటగానీ, అధికారుల మాటగానీ వినడం లేదన్నారు. అటువంటి పోర్టు యజమాని మెడలు వంచకపోతే ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు ఎందుకని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో మీకోసమే మేమున్నామంటూ మాటలు చెప్పే నాయకులు కార్మికుల ఉద్యమాన్ని బలహీనపరచడానికి ఎన్నికల కోడ్ ఉందని చెప్పడం సిగ్గుచేటన్నారు. గంగవరం పోర్టు వల్ల ఈ ప్రాంత ప్రజలు నిర్వాసితులయ్యారని, సముద్ర వేట, ఉపాధి కోల్పోయారని గుర్తుచేశారు. ఇంతటి త్యాగం చేసిన వారికి కనీసం బతకడానికి కూడా తగిన జీతాలు చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికులతో చర్చలు జరిపి రూ.36 వేల వేతనం, మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పోర్టు స్తంభించడం వల్ల వచ్చిన నష్టానికి, దుష్పలితాలకు యాజమాన్యమే బాధ్యత వహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అండతోనే అదానీ యాజమాన్యం ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాసరావు, గంగవరం పోర్టు ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నొల్లి తాతారావు, నాయకులు కొవిరి అప్పలరాజు పాల్గొన్నారు.

అమెజాన్‌లో 200 పైగా డబ్డ్ చిత్రాలు

ముంబయి : ప్రాంతీయ ప్రేక్షకుల కోసం 200 పైగా ప్రముఖ డబ్డ్ షోలూ, చిత్రాలను తీసుకొచ్చినట్లు ఉచిత వీడియో ప్రసార వేదిక అమెజాన్ మినీ టివి వెల్లడించింది. తమిళ, తెలుగు భాషా కంటెంట్‌లో ఇదొక ముందడుగు అని పేర్కొంది. ప్రాంతీయ డబ్డ్ షోలు అమెజాన్ మినీటివిపై ఉచితంగా ప్రసారం అవుతాయని తెలిపింది. వినియోగదారులకు డబ్ చేయబడిన కొరియన్, టర్కిష్, మాండరిన్ షోలు కూడా ఉన్నాయని అమెజాన్ మినీటివి హెడ్ ఆఫ్ కంటెంట్ అమోఘ్ దుసాద్ తెలిపారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా (बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda)
కుంచనపల్లి బ్రాంచ్, అరవింద స్కూల్ ప్రక్కన, కెఎల్‌యు రోడ్, తాడేపల్లి మండలం, గుంటూరు-522 501, ఆంప్ర, ఫోన్: 08645-246171
ఇ-మెయిల్ : vjkunc@bankofbaroda.co.in

స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1)) (స్థిరాస్తుల కొరకు)

ఇందుమూలముగా, **బ్యాంక్ ఆఫ్ బరోడా, కుంచనపల్లి బ్రాంచ్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 3 తో చదివే సదరు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తం **తేది.13.01.2024 నాటికి రూ.12,77,910.24/- (అక్షరాల పన్నెండు లక్షల డెబ్భై ఏడు వేల తొమ్మిది వందల పది రూపాయల ఇరవై నాలుగు పైసలు మాత్రమే)+14.01.2024** నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి ఈ నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా <u>ఋణగ్రహీత :</u> **శ్రీ తోట వెంకట రావు, తండ్రి : శ్రీ టి. అప్పలస్వామి,** నివాసం : ఫ్లాట్ నెం.ఎఫ్5, డోర్ నెం.60-16-10, రామరత్న అపార్ట్‌మెంట్స్, ఎస్‌బిహెచ్ కాలనీ రోడ్, సిద్ధార్థ నగర్, విజయవాడ- 520 010. వార్లను కోరుతూ **తేది.23.01.2024 న డిమాండ్ నోటీసు** జారీచేసినారు. సదరు డిమాండ్ నోటీసు తిరిగి వచ్చినందున తేది.04.02.2024న ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మరియు ప్రజాశక్తి దిన పత్రికలలో ప్రచురించినారు.

ఋణగ్రహీత, తనఖాదారులు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత, తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు చట్టము నందలి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, రూల్ 8 తో చదివే సదరు సెక్షన్ 13 (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.18.04.2024 న స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **తేది.13.01.2024 నాటికి రూ.12,77,910.24/- (అక్షరాల పన్నెండు లక్షల డెబ్భై ఏడు వేల తొమ్మిది వందల పది రూపాయల ఇరవై నాలుగు పైసలు మాత్రమే) + 14.01.2024** నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి **బ్యాంక్ ఆఫ్ బరోడా, కుంచనపల్లి బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత'లు, హామీదారు'లు మరియు తనఖాదారు'లు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

స్థిరాస్తి వివరములు
(MOD నెంబర్ 2946/2014, తేది. 30.04.2014 ప్రకారం విజయవాడ, సిద్ధార్థ నగర్, పటమట గ్రామం, ఆర్ఎస్ నెం.15, డోర్.నెం.60-16-10 నందు ఉన్న **రామ రత్న అపార్ట్‌మెంట్స్** ఫస్ట్ ఫ్లోర్, ఫ్లాట్ నెం.ఎఫ్-5, తనఖా ఉంచిన స్థిరాస్తి).
<u>షెడ్యూలు -ఎ:</u> కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, పటమట సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ-10, సిద్ధార్థ నగర్, పటమట గ్రామం, ఆర్ఎస్ నెం.15లో 1165 చ॥గ॥ల విస్తీర్ణం యావత్తు ఆస్తి. **<u>హద్దులు :</u> తూర్పు** : వేములపల్లి కృష్ణమూర్తి & యలమంచిలి నారాయణ రావు గార్లకు చెందిన ఆస్తి, **దక్షిణం** : మున్సిపల్ కార్పోరేషన్ రోడ్, **ఉత్తరం** : కానూరు చారుమతి గారికి చెందిన ఆస్తి, **పడమర** : పిడికిటి రామ మోహన్ రావు మరియు అడపా రత్నం గార్లకు చెందిన ఆస్తి.
పైన పేర్కొన్న హద్దుల మధ్య విస్తీర్ణం 1165 చ॥గ॥లు లేదా 974.09 చ॥మీ॥లులో 38.83 చ॥గ॥లు లేదా 32.47 చ॥మీ॥లు అవిభాజ్యమైన మరియు అనిర్దేశ్యపు విస్తీర్ణం.
<u>షెడ్యూలు -బి:</u> ఎ-షెడ్యూలు ఆస్తి, విజయవాడ, సిద్ధార్థ నగర్, వార్డు నెం.32/4, డోర్ నెం.60-16-10 వద్ద **"రామ రత్న అపార్ట్‌మెంట్స్"** లోని మొత్తం విస్తీర్ణం 1165 చ॥గ॥లలో అవిభాజ్యమైన వాటా కలిగిన 38.33 చ॥గ॥లలో 603 చ॥అ॥లు ప్లింత్ ఏరియా, 42 చ॥అ॥లు పార్కింగ్ మరియు 146 చ॥అ॥లు వాష్ మరియు సిట్ ఏరియా కలిగిన మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం.ఎఫ్-5 నకు **<u>హద్దులు :</u>** ఓపెన్ వరండా మరియు ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ వరండా మరియు ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఉమ్మడి మెట్లు & ఫ్లాట్ నెం.ఎఫ్-6, **దక్షిణం** : ఫ్లాట్ నెం.ఎఫ్-4.
పైన పేర్కొన్న హద్దుల మధ్య మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం.ఎఫ్-5 నందు 603 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 146 చ॥అ॥లు వాష్ మరియు సిట్ ఏరియా, 42 చ॥అ॥లు పార్కింగ్ ఏరియా అందుగల అన్ని సౌకర్యాలు మరియు ఈజుమెంటరీ హక్కులతో సహా.

తేది : 18.04.2024
ప్రదేశం : కుంచనపల్లి
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

ఎర్రబాలెంలో మిర్చి కూలీలతో మాట్లాడుతున్న నారా బ్రాహ్మణి

మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తాం

• ఎర్రబాలెం ఎన్నికల ప్రచారంలో నారా బ్రాహ్మణి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

రాష్ట్ర ప్రజల కోసం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారని, పేదలను కష్టాలనుంచి ఉపశమనం కలిగించేందుకే సూపర్-6 పథకాలను ప్రకటించారని నారా బ్రాహ్మణి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజవర్గంలోని యర్రబాలెం సంధ్య స్పైసెస్ కంపెనీని శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న మహిళా కార్మికుల తో బ్రాహ్మణి మాట్లాడారు. డ్వాక్రాసంఘాల్లో ప్రస్తుతం కోటిమంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, డ్వాక్రాగ్రూపులు ఈ స్థాయికి చేరాయంటే గతంలో చంద్రబాబు చేసిన కృషే కారణమని తెలిపారు. రాష్ట్రంలో గత అయిదేళ్లుగా నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్తు బిల్లులు విపరీతంగా పెరిగి పోవడంతో సామాన్యుల బతుకు దుర్భరంగా మారిందన్నారు. మహిళల ఆదాయాన్ని పెంచి వారికి ఆర్థికంగా చేయూతనందించాలని నారా లోకేష్ మంగళగిరిలో స్త్రీశక్తి పథకాన్ని అమలు చేస్తూ వారి స్వావలంబనకు కృషిచేస్తున్నా రనీ చెప్పారు. నియోజకవర్గ ప్రజల కోసం సొంతనిధుల తో 29 సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం న్నారు. కార్మికులు మాట్లాడుతూ గతంలో రాజధాని పనులు జరిగే సమయంలో తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉండేదని, వైసిపి అధికారం లోకి వచ్చాక రాజధాని పనులు నిలిపివేశారని, కౌలు కూడా ఇవ్వకపోవడంతో రైతులు సైతం కూలీపనులకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. గతంలో ఎర్రబాలెంలో ఆరు వేల జనాభా ఉంటే ప్రస్తుతం 20వేలకు చేరిందని, తాగునీటికి కటకటలాడాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసికర సభ్యులు ఆకుల జయసత్య, తమ్మిసెట్టి జానకి తదితరులు పాల్గొన్నారు.

కెఆర్ఎంబి పదేళ్ల నిధుల ఖర్చుపై రేపు సమీక్ష

ప్రజాశక్తి-హైదరాబాద్ బ్యూరో

కృష్ణా నది యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి) బడ్జెట్‌పై సోమవారం సమావేశం జరగనుంది. హైబ్రిడ్ మోడ్‌లో కెఆర్ఎంబి, తెలుగు రాష్ట్రాల సాగునీటి శాఖ ఉన్నతాధికారుల హాజరుకానున్నారు. 2014-15 నుంచి 2023-24 వరకు బడ్జెట్ కేటాయింపులు, ఖర్చు, తదితర అంశాలపై చర్చించనున్నారు. కొత్తగా 2024-25 బడ్జెట్‌ను ఆమోదించనున్నారు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి కెఆర్ఎంబి బోర్డు నిర్వహణకు 50:50 నిష్పత్తిలో నిధులు విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. కొత్త బడ్జెట్‌పైనా ప్రతిపాదనలు సమర్పిస్తారు. చర్చ అనంతరం ఆమోదం తీసుకోనున్నారు. కెఆర్ఎంబి చైర్మన్, మెంబర్ సెక్రెటరీ, ఇరు రాష్ట్రాల సాగునీటి శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొననున్నారు.

వైసిపిని గద్దె దించేందుకు సిద్ధం : శివశంకర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపిని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిరెడ్డి శివశంకర్ పేర్కొన్నారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. పవన్‌కల్యాణ్ వ్యక్తిగత జీవితంపై సిఎం అనుచిత వ్యాఖ్యలు చేయడం చూస్తుంటే ఆయనకు ఓటమి భయం పట్టుకుందని స్పష్టమైందన్నారు. రాష్ట్రంలో మహిళలకు వైసిపి పాలనలో రక్షణ లేకుండా పోయిందని, రాష్ట్రం అధోగతి పాలైందని జనసేన అధికార ప్రతినిధి కీర్తన, టిడిపి నాయకులు ఆచంట సునీత, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామినీశర్మ ఆరోపించారు.

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175
బహిరంగ ప్రకటన
తకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం UNIMONI FINANCIAL SERVICES LIMITED ద్వార 24.04.2024 ఉదయం 10:00 గంటలకు దిగువ ఇవ్వబడిన సంబంధిత కేంద్రలలో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేస్తున్నం. వేలం వేయబోయే బంగారు ఆభరణాలు బకయిలు చెల్లించడంలో విఫలమైన మా వివిధ కస్టమర్ల రుణ ఖాతలకు చెందినవి,. ఈ రుణగ్రహీతలకు మా వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడ్డాయి, మా వివిధ కస్టమర్లు గడువు ముగిసిన ఋణం తిరిగి చెల్లించనందున వేలం వేయడం జరుగుతుంది,ఈ క్రింద వేలం వేయబడే బంగారు ఆభరణాలు బ్రాంచ్ పేరుతో పేర్కొన్నం.

Auction Centre Address & Loan Nos: KHAMMAM (KHM - D No 8-3-215, First Floor beside Indus Ind Bank, Wyra Roakhammam, Khammam - 507001, Contact no : 9959617256) 2040048, 2040360, 2040627, 2022761, 2023142, 2023034, 2001234, 2058416, 2057684, 2033124, 2042621, 2019102, 2057367, 2055104, 2020166, 2004432, 2017658, 2020239, 2040342, 2040588, 2057054, 2055876, 2056586, 2057044, 2058759, 2058583, 2063464, 2072917, 2071577, 2075749, 2062114, 2026246, 2072275, 2060045.

(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

బ్యాంక్ ఆఫ్ బరోడా (बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda)
సికింద్రాబాద్ శాఖ : హౌ.నం.1-2-64/1, గ్రౌండ్ ఫ్లోర్, నదవనం ఛాంబర్స్, సిటిసి పార్క్ లేన్ ఎదురు, హైదరాబాద్, తెలంగాణ-500003.
ఫోన్ : 91-040-23465131/132/33

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం- విక్రయ నోటీసు
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) మరియు 8(6) నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టుపెట్టిన/చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని, బ్యాంక్ ఆఫ్ బరోడా, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోబడి, 13.04.2024 నాటికి బ్యాంక్ ఆఫ్ బరోడా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కి బకాయి ఉన్న దిగువ పేర్కొన్న ఖాతా/లలోని బకాయిలు తిరిగిరాబట్టుకొనుటకు 21.05.2024న "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతి ప్రకారం" మరియు "ఏది ఎక్కడ ఉందో ఆ విధంగా" పబ్లిక్ ఇ వేలం ద్వారా అమ్మబడును. 14.04.2024 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు దానిపై ఖర్చుల వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి :

రుణగ్రహీత/లు, హామీదారు/లు మరియు తనఖాదారు/ల పేరు మరియు చిరునామా :
1. మెసెర్స్.లిఖిత్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, 8-2-684/111/15, భవాని నగర్, ఓల్వో షోరూము లేన్, రోడ్డు నం.12, బంజారా హిల్స్, హైదరాబాద్-500031. 2. శ్రీ.కృష్ణారెడ్డి జి, రుణగ్రహీత, హామీదారు 4బి, పీర్ల్ గ్రామం విల్లాస్, అంగర ఫోర్టు కోర్టు లైన్ ఎదురు, మజీద్ బండ, హైదరాబాద్-500084. 3. శ్రీ.జి.దినేష్ రెడ్డి, రుణగ్రహీత, హామీదారులు 4బి పీర్ల్ గ్రామం విల్లాస్, అంగర ఫోర్టు కోర్టు లైన్ ఎదురు, మజీద్ బండ, హైదరాబాద్-500084. 4. శ్రీ.హరీష్ రెడ్డి జి., హామీదారు 4బి, పీర్ల్ గ్రామం విల్లాస్ అంగర ఫుడ్ కోర్టు లేన్ మజీద్ బండ, హైదరాబాద్-500084. 5. శ్రీమతి. జి.సుశీల (హామీదారులు) 4బి, పీర్ల్ గ్రామం విల్లాస్ అంగర ఫుడ్ కోర్టు లేన్ మజీద్ బండ, హైదరాబాద్-500084. 6. శ్రీ.పరమేష్ రెడ్డి జి. (హామీదారులు) 4బి, పీర్ల్ గ్రామం విల్లాస్ అంగర ఫుడ్ కోర్టు లేన్ మజీద్ బండ, హైదరాబాద్-500084.

స్థిరాస్తుల వివరణ : గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, ప్రస్తుత కొరిటేపాడు ఉపజిల్లా, గోరంట్ల గ్రామం పంచాయతీ ఏరియా గోరంట్ల గ్రామంలో ప్రస్తుత గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా శ్రీ.గొలమరి వెంకట రెడ్డి మరియు శ్రీమతి.గొలమరి సుశీల రెడ్డి పేరు మీద ఉన్న డో.నం.11/ఎఫ్, విస్తీర్ణం ఎసి. 0-69 సెంట్లు. మరియు వైడ్ డాక్యుమెంట్ల ద్వారా హద్దులు : ఉత్తరం : శ్రీ.గొలమరి పరమేశ్వరరెడ్డి, శ్రీ.గొలమరి వెంకట రెడ్డి మరియు ఇతరులకు చెందిన స్థలం, దక్షిణం : చలువాది సాంబశివరావు మరియు ఇతరులకు చెందిన స్థలం, తూర్పు : కొమ్మినేని సాంబశివరావు మరియు ఇతరులకు చెందిన స్థలం, పడమర : శ్రీ.గొలమరి పరమేశ్వరరెడ్డి, శ్రీ.గొలమరి వెంకట రెడ్డికి చెందిన స్థలం.

స్వాధీనతా విధానం : భౌతికం | **తెలిసిన భారాలు : లేవు**

బ్యాంక్‌కు ఉన్న బకాయి : బ్యాంక్‌కు ఉన్న మొత్తం బకాయి : రూ.3,80,60,982/- (మూడు కోట్ల ఎనభై లక్షల అరవై వేల తొమ్మిది వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) 13.04.2024 నాటికి ప్లస్ 14.04.2024 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు దానిపై ఖర్చులు.

రిజర్వు ధర : రూ.1,14,88,000/- (ఒక కోటీ పద్నాలుగు లక్షల ఎనభై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)

బయానా మొత్తం : రూ.11,48,800/- (పదకొండు లక్షల నలభై ఎనిమిది వేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే)

వేలం తేది మరియు సమయం : 21.05.2024, మ.02.00 గం. నుండి సా.06.00 గం. వరకు

గమనిక : 1. విక్రయం నియమాలు మరియు షరతుల కొరకు, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ అందించిన లింక్ "https://www.bankofbaroda.in/e-auction.htm అనగా.. బ్యాంకు వెబ్‌సైట్ https://ibapi.in, చూడండి. మరియు ఇ వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ : https://www.mstcecom-merce.com. వేలం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ ఇ వేలం జరుగుతుంది. ఉద్దేశించబడిన బిడ్డర్‌దారులు ఎమ్ఎస్‌టిసి పోర్టల్‌తో తమను తాము నమోదు చేసుకోవాలని మరియు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలని అభ్యర్థించబడ్డారు. 2. ఉద్దేశించబడిన బిడ్డర్‌దారులు తమ ఆస్తిని తనిఖీ చేయాలని భావిస్తే తనిఖీకి ఒక రోజు ముందుగా శాఖను సంప్రదించవలెను. సంప్రదింపు వివరాలు : శ్రీ.మృత్యుంజయ్ కుమార్ ప్రజాపతి- చీఫ్ మేనేజర్- 7993316567.

తేది: 18.04.2024 ప్రదేశం: హైదరాబాద్ | సం/- అధీకృత అధికారి బ్యాంక్ ఆఫ్ బరోడా

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
RACPC మంగళగిరి బ్రాంచ్
1వ అంతస్తు, సి.ఎ-5, సి.ఎఫ్.సి ఏరియా, హోండా షోరూమ్ వెనుక, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

స్వాధీనత ప్రకటన APPENDIX IV
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1) క్రింద) (స్థిరాస్తి కొరకు)
1) HTL A/c No. 39986707587, 2) CC A/c No. 39203851704.

ఇందుమూలంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **భారతీయ స్టేట్ బ్యాంక్, RACPC, మంగళగిరి బ్రాంచ్, గుంటూరు జిల్లా** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటీసులో పేర్కొన్న బకాయి **తేది.31.01.2024 నాటికి HTL కు రూ.34,03,343/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల మూడు వేల మూడు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే), తేది.31.01.2024 నాటికి CC ఖాతా కు రూ.7,96,445/- (అక్షరాల ఏడు లక్షల తొంభై ఆరు వేల నాలుగు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే)** మరియు పైన తెలిపిన సొమ్ము మీద కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీతో ఖర్చులు, కాస్ట్స్, చార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా <u>**ఋణగ్రహీత :**</u> **శ్రీ శ్రీకాకొళపు వీర బాబు, తండ్రి : సూర్యనారాయణ,** డి.నెం.1-90, ఆత్మకూరు గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా-522503, ఆంప్ర. & సమీప డోర్ నెం.223, ఫ్లాట్ నెం.306, 2వ అంతస్తు, ఆర్.కె, ఎవిఎన్ టవర్స్, మంగళగిరి పంప్ హౌస్ ఎదురుగా, అబెట్టింగ్ తెనాలి రోడ్, ఆత్మకూరు గ్రామం, మంగళగిరి మండలం, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503, ఆంధ్రప్రదేశ్. వారిని కోరుతూ **తేది.31.01.2024 న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

ఋణగ్రహీత డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత ఎటువంటి అమౌంట్ చెల్లించలేదు. మరియు ఋణగ్రహీత/హామీదారు చెల్లించవలసిన ప్రస్తుత బకాయి **తేది.16.04.2024 నాటికి HTL కు రూ.34,42,839/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల నలభై రెండు వేల ఎనిమిది వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే), తేది.16.04.2024 నాటికి CC ఖాతా కు రూ.8,31,441/- (అక్షరాల ఎనిమిది లక్షల ముప్పై ఒక్క వేల నాలుగు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే)** + వడ్డీతో ఖర్చులు, కాస్ట్స్, చార్జీలు మొ॥నవి.

ఋణగ్రహీతలు/హామీదారు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌లో 8 & 9తో చదివే సదరు యాక్టులోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **ది.16.04.2024 న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు/హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది.16.04.2024 నాటికి HTL కు రూ.34,42,839/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల నలభై రెండు వేల ఎనిమిది వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే), తేది.16.04.2024 నాటికి CC ఖాతా కు రూ.8,31,441/- (అక్షరాల ఎనిమిది లక్షల ముప్పై ఒక్క వేల నాలుగు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే)** + వడ్డీతో ఖర్చులు, కాస్ట్స్, చార్జీలు మొ॥నవి. సహా **భారతీయ స్టేట్ బ్యాంక్, RACPC, మంగళగిరి బ్రాంచ్, గుంటూరు జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించగలరు

<u>స్థిరాస్తి వివరములు</u>
<u>**షెడ్యూలు -ఎ :**</u> గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామం, ఆత్మకూరు గ్రామ పంచాయితీ ఏరియా, సర్వే నెం.137/1, రీ-సర్వే నెం. 137/1ఎ1, 138/3ఎ, ఆత్మకూరు గ్రామ పంచాయితీ సమీప డోర్ నెం.223 వద్ద ఉన్న విస్తీర్ణం 2420 చ॥గ॥లు స్థలం యావత్తు ఆస్తి.
<u>**హద్దులు :**</u> **తూర్పు** : రమ్మ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్స్ మరియు కాటమనేని సుజాత గారి ఆస్తి-242.0 అ॥లు, **దక్షిణం :** బుల్లా నరసింహయ్య గారి భూమి-90.0 అ॥లు, **పడమర:** కొల్లి సాంబశివ రావు గారి భూమి-242.0 అ॥లు, **ఉత్తరం** : తెనాలి వెళ్ళు సర్కార్ ఆర్ & బి రోడ్ 90.0 అ॥లు.
పైన పేర్కొన్న హద్దుల మధ్య విస్తీర్ణం 2420.0 చ॥గ॥లు లేదా 2023.362 చ॥మీ॥లు ఖాళీ స్థలం నందు 53.0 చ॥గ॥లు లేదా 44.31 చ॥మీ॥లు అవిభాజ్యమైన, అనిర్దేశ్యపు వాటా కలిగి ఉన్నది.
<u>**షెడ్యూలు -బి :**</u> పైన పేర్కొన్న ఎ-షెడ్యూలు ఆస్తి, డాక్యుమెంట్ నెం.996/2021, తేది.05.02.2021 ప్రకారం **"ఎ.వి.ఎన్ టవర్స్"** అపార్ట్‌మెంట్, రెండవ అంతస్తు, 2బిహెచ్‌కెతో ఉన్న ఫ్లాట్ నెం.306 యావత్తు ఆస్తి **శ్రీ శ్రీకాకొళపు వీర బాబు, తండ్రి : సూర్యనారాయణ** గారికి చెందినది.
<u>**హద్దులు :**</u> **తూర్పు** : ఓపెన్ టు స్కై, **దక్షిణం** : ఓపెన్ టు స్కై మరియు మెట్లు, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై మరియు ఫ్లాట్ నెం.305.
పైన పేర్కొన్న హద్దుల మధ్య 1205 చ॥అ॥ (809 చ॥అ॥ ప్లింత్ ఏరియా, 215 చ॥గ॥ కామన్ ఏరియా, 100 చ॥అ॥లు కార్ పార్కింగ్, కామన్ టూవీలర్ పార్కింగ్ ఏరియా) అందుగల అన్ని సౌకర్యాలు, కామన్ ఏరియా మరియు ఉమ్మడి హక్కులు మరియు అన్ని ఈజుమెంటరీ హక్కులు మొ॥నవి వాటితో కలిపి.

తేది : 16.04.2024
ప్రదేశం : మంగళగిరి
సం/-అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

మోడీ, దీదీ పాలనలో మసకబారిన 'డార్జిలింగ్' టీ

- తేయాకు కార్మికుల వ్యథ వర్ణనాతీతం
- తప్పుదారి పట్టించేందుకు ఉత్తర బెంగాల్‌లో బిజెపి, టిఎంసి మతతత్వం
- ప్రజల ఎజెండాతో సిపిఎం, లెఫ్ట్ ప్రచారం

ప్రజాశక్తి- న్యూఢిల్లీ బ్యూరో

ఉత్తర బెంగాల్‌లో తొలి రెండు దశల పోలింగ్‌లో తేయాకు తోటల క్షీణత, కార్మిక కుటుంబాల దుస్థితిపై ప్రధానంగా చర్చ జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వ విధానాలు, తృణమూల్ ప్రభుత్వ వైఖరి లక్షలాది కుటుంబాలను తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయి. అలీపుర్దార్, జల్పాయిగుడి, కూచ్ బిహార్, డార్జిలింగ్ లోక్‌సభ నియోజకవర్గాలలో జనాభాలో సగానికి పైగా ప్రజలు తేయాకు తోటల రంగంపై ఆధారపడి ఉన్నారు. తేయాకు తోటలపై సరళీకరణ విధానాల ప్రభావం గత పదేళ్లలో అపారంగా పెరిగింది. కార్మిక కుటుంబాల దుస్థితి ఎన్నికల్లో ప్రతిబింబించకుండా ఉండేందుకు బిజెపి, టిఎంసి మతతత్వాన్ని, ఆ భావాలను విస్తృతంగా వ్యాప్తి చేస్తున్నాయి. మతతత్వ భావజాలాన్ని ఎదుర్కొంటూనే, ప్రజల జీవితాలను హత్తుకునే అంశాలపై వామపక్ష కూటమి ప్రచారం నిర్వహిస్తోంది.

జీవనోపాధికి విఘాతం

డార్జిలింగ్ మినహా మిగిలిన మూడు నియోజకవర్గాలు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ చేయబడ్డాయి. అడవులపై ఆధారపడి జీవించే వారు పెద్ద సంఖ్యలో ఉన్నారు. అటవీ పరిరక్షణ చట్టం, అటవీ ఖనిజాల వినియోగ చట్టంలో కేంద్రం చేసిన సవరణలు పర్యావరణ సమతుల్యతకు, గిరిజనుల జీవనోపాధికి విఘాతం కలిగిస్తున్నాయి. అటవీ ఆక్రమణలను, దోపిడీలను ప్రోత్సహించే ఈ విధానాలను ఎన్నికల్లోనూ ప్రయోగిస్తున్నారు. ఆరోగ్య సంరక్షణ, విద్యా రంగాలు క్షీణతను ఎదుర్కొంటున్నాయి. పాఠశాల, కళాశాల స్థాయిల్లో డ్రాపవుట్లు పెరుగుతున్నాయి.

కార్మికుల వలసలు

ఆల్ ఇండియా ప్లాంటేషన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి జియావుల్ ఆలం మాట్లాడుతూ.. 1953 టీఈ చట్టాన్ని బిజెపి రద్దు చేయడంతో పాటు టీ మార్కెటింగ్, నియంత్రణ వ్యవస్థలో తరచూ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. టీ ఉత్పత్తి, నాణ్యత, వేలం, ఎగుమతి, దిగుమతులు, ధరల స్థిరత్వంపై ఎటువంటి నియంత్రణ లేదు. కేంద్ర ప్రభుత్వ సంస్థల తోటలు కూడా క్షీణించాయి. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రసిద్ధ డార్జిలింగ్ టీ ఉత్పత్తి సగానికి పడిపోయింది. కనీస వేతనాల్లేని కారణంగా ఆ రంగంపై ఆధారపడ్డ కార్మికులు ఇతర ఉద్యోగాలు వెతుక్కుంటూ దూరప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తోంది. బెంగాల్, బిజెపి పాలిత అస్సాంలో కార్మికులకు రోజుకు కనీస వేతనం రూ.250 ఉంది. కేంద్రం డిజిటల్ ఇండియా ప్రకటన ప్రకారం ఈ ప్రాంతంలో ఎలాంటి సౌకర్యాలూ అందలేదు... అని జియావుల్ ఆలం చెప్పారు. బెంగాల్‌లోని తేయాకు తోటలకు కేంద్ర విధానాల వల్ల కలిగే నష్టం చాలా ఘోరమైనది.

నిత్య అన్వేషి థామస్ ఐజాక్

- మంత్రిగా, ఎంఎల్‌ఏగా కేరళ ప్రజలకు విశేష సేవ
- పత్తనంతిట్ట సిపిఎం ఎంపి అభ్యర్థి

జె.జగదీష్

కేరళలోని పత్తనంతిట్ట లోక్‌సభ అభ్యర్థి టిఎం థామస్ ఐజాక్‌కి కొత్త విషయాలు తెలుసుకోవాలనే తపన, ఉత్సుకత ఎప్పుడూ ఉంటుంది. ఏ ప్రజా సమస్యనైనా కార్మిక వర్గ దృక్పథంతో చూస్తారు. జ్ఞాన సముపార్జన ఆయన జీవన విధానం. కాబట్టి ఉపాధ్యాయ-విద్యార్థి సంబంధం ఎల్లప్పుడూ ఆయన మనస్సులో ఉంటుంది. అందువల్ల దేశం అభివృద్ధి, ప్రజా సమస్యలలో కూడా అదే ఆలోచన, విశ్లేషణ ఉంటుంది.



సామాన్యుల కోణం

కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ బోర్డ్ (కెఐఎఫ్‌బిఐ)తో రాష్ట్రంలో రూ.80 వేల కోట్ల విలువైన డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పనకు కూడా ఆయన నాయకత్వం వహించారు. ఎకెజి స్టడీ రీసెర్చ్ సెంటర్ నిర్వహిస్తున్న మైగ్రేషన్ కాన్ క్లేవ్ తో పాటు, పత్తనంతిట్ట జిల్లాలో ఐదు వేల మందికి ఉపాధి కల్పించేందుకు అవసరమైన చర్యలతో ముందుకు సాగుతోంది. 20 ఏళ్లుగా శాసన సభ్యుడిగా కొనసాగుతున్న థామస్ ఐజాక్,

పలు పథకాల రూపకర్త

వేలాది మంది గృహిణుల ఆర్థిక స్వావలంబనకు దారితీసిన ప్రాజెక్టులు కుటుంబశ్రీ, జానకీయసూత్రం వంటి వాటితో ప్రపంచ దేశాలు సైతం ఆశ్చర్యపోయేలా చేశారు. కేరళ అభివృద్ధి పథంలో ఈ బంగారు విజయాల వెనుక, టిఎం థామస్ ఐజాక్ ఉన్నారు. గొప్ప ఆర్థికవేత్తగా, ఉపన్యాసకునిగా, పలు గ్రంథాల రచయితగా, గొప్ప నిర్వాహకుడిగా తనదైన ముద్ర వేసుకున్నారు.

ఆర్థిక వేత్త, మేధావి, రచయిత

మహారాజాస్ కళాశాల నుండి గ్రాడ్యుయేషన్ తరువాత ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం నుండి ఆర్థికశాస్త్రంలో పిహెచ్‌డి చేశారు. ఆయన తిరువనంతపురంలోని సెంటర్ ఫర్ స్టడీస్‌లో ఫెలో కూడా ఉన్నారు. ఇప్పుడు సిడిఎస్, జిఐఎఫ్టిలో హానరరీ ఫెలోగా ఉన్నారు. ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు థామస్ ఐజాక్ ప్రస్తుతం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడుగా ఉన్నారు.

ఈ తడవ ఎన్నికల్లో తొలిసారిగా సిపిఎం నుంచి లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. పదేళ్లపాటు రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ప్లానింగ్ కమిటీ మెంబర్‌గా కూడా పనిచేశారు. ఆయన 2001-06లో మరారికుల్, 2011-16లో అలప్పుజ అసెంబ్లీ స్థానానికి ప్రాతినిధ్యం వహించారు. రెండు నియోజకవర్గాల్లోనూ లెక్కలేనన్ని వినూత్న అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. చేపట్టే ప్రాజెక్టులన్నీ సామాన్యులకు ఏ విధంగా మేలు చేకూరుస్తాయన్న దానిపైనే దృష్టి సారించారు.

మోడీ, రాహుల్ మధ్య యుద్ధం : అజిత్ పవార్

ఈ లోక్‌సభ ఎన్నికలు ప్రధాని నరేంద్ర మోడీ, రాహుల్‌గాంధీకి మధ్య జరుగుతున్న యుద్ధం అని మహారాష్ట్ర డిప్యూటీ సిఎం అజిత్ పవార్ అన్నారు. పూణే జిల్లాలోని బారామతి లోక్‌సభ నియోజకవర్గానికి పోటీ చేస్తున్న తన భార్య సునేత్ర తరుపున ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ప్రచారంలో ఆయన కుమారులు పార్థ్, జై హాజరయ్యారు. ఎన్సీపీ చీలిక తర్వాత శరద్‌పవార్ కుమార్తె సుప్రియా సూలే, సునేత్రల మధ్య పోటీ నెలకొనడంతో ఈ స్థానం చర్చనీయాంశం అయిన సంగతి తెలిసిందే. సూలేకు కాంగ్రెస్, ఉద్ధవ్ శివసేన మద్దతు ఉండగా సునేత్రకు బిజెపి, అజిత్ పవార్ ఎన్సీపి, షిండే శివసేన మద్దతునిస్తున్నాయి. బారామతిలో మే 7న ఓటింగ్ జరగనుంది. బిజెపి ప్రోద్బలంతో శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ చీలిక అనంతరం ఒకే కుటుంబానికి చెందిన రెండు పార్టీల తరఫున అభ్యర్థులుగా ఎన్నికల బరిలో ఉండటంతో అజిత్‌పవార్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారు.

కాశ్మీర్‌లో ఓటు వేసిన నవదంపతులు

జమ్మూకాశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. శుక్రవారం జరిగిన తొలిదశ పోలింగ్ సమయంలో పెళ్లివస్త్రాలతో ఉన్న నూతన వధూవరులు అందరి దృష్టినీ ఆకర్షించారు. కిష్త్వార్ జిల్లాలోని బంజ్వా గ్రామానికి చెందిన రాజేష్ ఠాకుర్, శ్రద్ధాదేవిలు పెళ్లిరోజున పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేశారు. ప్రజల గొంతుకను పార్లమెంటులో వినిపించే నాయకులను ఎన్నుకోవటం గౌరవంగా భావిస్తున్నామని చెప్పారు.

బెంగళూరు సౌత్ బిజెపికి సవాల్..

బెంగళూరు సౌత్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపిల మధ్య పోటీనెలకొంది. ఏప్రిల్ 26న పోలింగ్ జరగనున్న ఈ సీటుకు కాంగ్రెస్ నుంచి సౌమ్యరెడ్డి, బిజెపి నుంచి తెజస్వీ సూర్య తలపడుతున్నారు. గత ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన తెజస్వీ సూర్యకు ఈసారి గెలుపు నల్లేరు మీద నడకలా మారనుంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సొంతగడ్డ కావడంతో వీలైనన్ని ఎక్కువ స్థానాలను గెలుపొందెందుకు ఆపార్టీ అన్ని విధాలా ఉపక్రమిస్తోంది. ఓబిసి సామాజిక వర్గానికి చెందిన సౌమ్యకు సీటును కేటాయించింది. సౌమ్య అటు కాంగ్రెస్ నాయకులతోపాటు నియోజకవర్గ ప్రజలను సైతం ఆకట్టుకుంటోందని అధిష్టానం భావిస్తోంది. ఇప్పటికే మాజీ బిబిఎంపి (బృహత్ బెంగళూరు మహానగర పలికే) కార్పొరేటర్లను తనవైపు తిప్పుకుంది. హిందు, ఈబిసి, దళిత ఓటర్లను ఏకీకృతం చేసేందుకు సిఎం సిద్ధారామయ్య ఇప్పటికే ఈ ప్రాంతంలో విస్తృతంగా ప్రచారం చేశారు. డిప్యూటీ సిఎం డికె.శివకుమారు కూడా సౌమ్య తన కూతురిగా భావించి ఆశీర్వదించాలని వొక్కలిగాలను కోరారు. రెడ్డి, నాయుడు సామాజికవర్గాలకు చెందిన తెలుగు మాట్లాడే ప్రజలు సౌమ్యకు మొగ్గు చూపుతున్నారు. మండ్య జిల్లా నుంచి బెంగళూరు దక్షిణ ప్రాంతానికి వచ్చిన వొక్కలిగాలు జెడిఎస్‌కు మొగ్గు చూపుతున్నారు. బిజెపి-జెడిఎస్‌తో పొత్తు వల్ల వొక్కలిగాలు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన సూర్యకు మద్దతు ఇచ్చే అవకాశముంది. అయితే చాలావరకు సూర్యకు వ్యతిరేకత ఎదురౌతోంది.

ఇటీవల శ్రీగురు రాఘవేంద్ర కోఆపరేటివ్ బ్యాంక్ కుంభకోణంపై డిపాజిర్ల మీటింగ్‌లో సూర్య, ఆయన మామయ్య బసవనగుడి ఎమ్మెల్యే రవిసుబ్రమణ్య పాలొన్నా వారంతా కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారు.

బెంగళూరు సౌత్ పరిధిలోని ఎనిమిది అసెంబ్లీ సెగ్మెంట్లలో ఐదు బిజెపికి, మూడు కాంగ్రెస్ గెలుచుకున్నాయి. సౌమ్య 2018లో జయనగర ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2023లో ఓటమి పాలయ్యారు. ఈ నియోజకవర్గంపై మూడు దశాబ్దాలుగా బిజెపికి పట్టుంది. 2018లో అకాల మరణం చెందిన మాజీ ఎంపి అనంతకుమార్ ఐదుసార్లు గెలిచారు. అనంతకుమార్ ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు నందన్ నిలెకనిపై గెలిచారు. సౌమ్య 2018లో జయనగర ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2023లో ఓటమి పాలయ్యారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందెందుకు కృషిచేస్తున్నారు. 2019లో కాంగ్రెస్ అభ్యర్థి బికె.హరిప్రసాద్‌పై సూర్య గెలిచారు. ఈ సారి అధికార వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. సూర్య ప్రధానంగా మోడీ చరిష్మాపై దృష్టి సారించారు. ఇటీవల ఓ హిందు దుకాణదారుడుపై గూండాలు దాడి చేశారు. ఈ సంఘటన నుంచి సూర్య రాజకీయ లబ్ధి చెందాలని చూసిన వీలుపడలేదు. మరోవైపు సౌమ్య కాంగ్రెస్ ఐదు హామీలను జోడిస్తూ తన తండ్రి రవాణాశాఖ మంత్రి రామలింగా రెడ్డి బాటలో నడుస్తున్నారు. బెంగళూరు శ్రామిక వర్గం ప్రత్యేకించి మహిళలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు. అత్యధికులు దాదాపు 60 మురికివాడల్లో నివసిస్తున్న ప్రజలు ఉన్నారు. ఇటీవల అధికారుల సోదాల్లో ఒక కారులో రూ1.4కోట్ల నగదు పట్టుబడటంతో ఈ నియోజకవర్గంలో నగదు నీరులా ప్రవహిస్తుందన్న ఊహాగానాలు జోరందుకున్నాయి. ఈ నగదుపై ఇరుపార్టీల వారు మాటల తూటాలు పేల్చారు.

అభివృద్ధి లేమి కారణంగా బీహార్‌లో తగ్గిన ఓటింగ్

పాట్నా : దేశవ్యాప్తంగా శుక్రవారం తొలిదశ ఓటింగ్ 21 రాష్ట్రాల్లో జరిగింది. ఈ రాష్ట్రాల్లో బీహార్ రాష్ట్రంలోనే అతి తక్కువ ఓటింగ్ నమోదయింది. ఓటింగ్ ముగిసే సమయానికి 48.23 శాతం పోలింగ్ నమోదైందని హెచ్‌ఆర్. శ్రీనివాస్ తెలిపారు. అభివృద్ధి పనులు, ఇతర సమస్యల్ని కారణంగా చూపిస్తూ ఏడు పోలింగ్ బూత్‌లలో ఓటర్లు ఎన్నికలను బహిష్కరించారు. అందులో నాలుగు పోలింగ్ బూత్‌లు ఔరంగబాద్‌లో (నెంబర్ 97,65, 42, 43), నవాడలోని (8, 137 నంబర్లు) బూత్‌లు ఉన్నాయి. అలాగే ఓటర్లకు బూత్‌లు దూరంగా ఏర్పాటు చేయడం వల్ల కూడా ఓటర్లు ఓటింగ్‌కి దూరమయ్యారని శ్రీనివాస్ తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవ్వడం వల్ల కూడా పోలింగ్ శాతం తగ్గి ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు తెలిపారు. పట్నా వాతావరణశాఖ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం బీహార్ రాష్ట్రంలో ఔరంగాబాద్‌లో అత్యధికంగా 42.2 డిగ్రీల సెలియస్, గయలో 42.1 డిగ్రీల సెల్సియస్, నవాడలో 42 డిగ్రీల సెల్సియస్, జముయిలో 41.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

కలం బాణాలు

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు మేం వ్యతిరేకం...వై.వి సుబ్బారెడ్డి

ఎన్నాళ్ళకు విన్నామో
తమ నోటీ మాట
కార్మిక సోదరయోధుల
పోరాటపు బాట

అంటే చాలదు సారూ
ఆపడమది ముఖ్యం
జగన్ చేతపడతారా
రాష్ట్ర సమర బావుటా?

రాయి ఘటనపై రచ్చ

సిఎం నుదుటన రాయి
చేసినట్టి గాయం
దానిపైన రోజు రచ్చ
మరీమరీ హేయం

డ్రామా కుట్ర అంటూ
సాగిన హంగామా?
చేసినోళ్ళు తెలిసినాక
రాజకీయమిక మామా!

మళ్ళీ అధికారానికి వస్తే ఎలక్టోరల్ బాండ్ల పునరుద్ధరణ.. నిర్మలా సీతారామన్

మళ్ళీ వచ్చారంటే
తెస్తారట బాండ్లు
ఇతరులపై మాత్రం
ఇడి జేమ్స్ బాండ్లు

సంకోచం లేదుకదా
కార్పోరేటు రాజ్యం
సుప్రీం వద్దన్నగాని
వదలుకోదు భాగ్యం

- తె.ర

మోడీ వ్యాఖ్యలను ఖండించిన ప్రియాంక

బెంగళూరులో జరిగిన సభలో తొలిదశ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను, ఇండియా కూటమిని ప్రజలు తిరస్కరించారని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ తిప్పికొట్టారు. ఫలితాలు వెలువడకుండా కాంగ్రెస్ కూటమి ఓటమి పాలౌతుందని ఎలా చెబుతారని, బిజెపికి 400 సీట్లు వస్తాయని ఎలా అంచనా వేస్తారని మోడీని ప్రియాంక ప్రశ్నించారు. తాను ఎక్కడికి వెళ్లినా మార్పు కోసం ఎదురు చేసే వాళ్లని చూస్తున్నానని, ఈసారి కచ్చితంగా మార్పు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ఈ గ్రామం నుంచి ఒక్కరూ ఓటేయ్యలేదు

రాయపూర్ : ఛత్తీస్‌గఢ్‌లో శుక్రవారం తొలిదశలో ఎన్నికల్లో భాగంగా బీజాపూర్, కుంట, జగదల్‌పూర్, దంతేవాడ, సుక్మా, బస్తర్ ఎంపీ స్థానాలకు పోలింగ్ జరిగింది. అయితే ఛత్తీస్‌గఢ్‌లో ఒక్క గ్రామంలో మాత్రం అసలు పోలింగే జరగలేదు. ఆ గ్రామం నుంచి ఒక్కరూ ఓటేయలేదు. ఇంతకీ ఆ వూరు పేరు పువర్తి. ఈ గ్రామం మావోయిస్టు నాయకుడు, వ్యూహకర్తగా పేరున్న హిడ్మా సొంతూరు. ఈ ఊరు బీజాపూర్ జిల్లా సరిహద్దులో ఉన్న సుక్మా జిల్లా పరిధి కిందకు వస్తుంది. మావోయిస్టుల హెచ్చరికల మేరకే ఆ ఊరి ప్రజలు ఓటేయలేదు. భద్రతా బలగాలకు మోస్ట్ వాంటెడ్‌గా హిడ్మా ఉన్నాడు.

కూటమిలో కలహాలు

- పెరిగిన అసంతృప్తులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి ఎంపి స్థానంలో సమీకరణలు రోజురోజుకూ మారుతున్నాయి. బిజెపితో పొత్తు టిడిపి కేడర్‌లో అసంతృప్తిని నింపింది. ఈ సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో సైకిల్ పార్టీ నాలుగు అసెంబ్లీ స్థానాలకే పరిమితం అవ్వడంపై టిడిపి శ్రేణులను తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. 2014లో ఏడు అసెంబ్లీ స్థానాలతోపాటూ పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకున్న ఆ పార్టీ పరిస్థితి గడిచిన పదేళ్లలో పూర్తిగా తలకిందులైంది. రాజమండ్రి పార్లమెంటు సీటును పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించిన విషయం తెలిసిందే. ఇక్కడ్నుంచి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి పోటీ చేస్తున్నారు. వైసిపి నుంచి ప్రముఖ వైద్యులు గూడూరు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నుంచి సీనియర్ నేత గిడుగు రుద్రరాజు పోటీలో ఉన్నారు.

జిల్లాలో రెండు ఎస్‌సి నియోజకవర్గాలు ఉన్నాయి. రాజమండ్రి అసెంబ్లీ స్థానంలో ముస్లిములతో పాటూ బిసిలు, మైనార్టీలు ఎక్కువగా ఉన్నారు. కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన పదేళ్లలో దళితులపైనా, ముస్లిములు, మైనార్టీలపైనా దాడులు పెరిగాయి. కొన్ని ఘటనలు ప్రధాన వార్తా స్రవంతిలో రానప్పటికీ సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి. ఈ నేపథ్యంలో దళితులు, ముస్లిముల్లో బిజెపిపై వ్యతిరేకత పెరిగింది. ఎన్నికల ముందు కేంద్రంలో బిజెపి సర్కారు సిఎఎ నోటిఫికేషన్ జారీ చేయడం కూడా వారిని ఆలోచింపజేసింది. ఈ నేపథ్యంలో బిజెపిపై ముస్లిములతో పాటూ, ఎస్‌సి, బిసిలు కూడా బహిరంగంగానే వ్యతిరేకించారు. పార్టీల కతీతంగా మీడియా ముందుకు వచ్చి సైతం ఖండించారు. ఇప్పుడు అదే పార్టీతో టిడిపి పొత్తుకు వెళ్లడాన్ని ఆయా తరగతులకు చెందిన నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.



ప్రధాన ప్రత్యర్థిగా 'గిడుగు'

రాజమండ్రి పార్లమెంటు స్థానంలో బిజెపి అభ్యర్థి పురందేశ్వరికి ప్రత్యర్థులుగా వైసిపి నుంచి గూడూరి శ్రీనివాస్, కాంగ్రెస్ నుంచి గిడుగు రుద్రరాజు ఉన్నారు. వైసిపి అభ్యర్థి ఎన్నికలకు కొత్తముఖం కావడం, వైసిపి కూడా లోపాయికారిగా బిజెపికి తొత్తుగా ఉండటంతో గూడూరు అంత పోటీ ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో ఇక్కడ బిజెపి అభ్యర్థికి ప్రధాన ప్రత్యర్థిగా గిడుగు రుద్రరాజు నిలిచే అవకాశం ఉంది. రుద్రరాజు జిల్లా రాజకీయాల్లో కాంగ్రెస్ హయాంలో చక్రం తిప్పిన నేత. కేంద్రంలో బిజెపి సర్కారు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, మతతత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. బిజెపి వస్తే జరిగే అనర్థాలను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇండియా వేదికలో భాగంగా ఉన్న సిపిఐ, సిపిఎం, ఆప్ ఇతర పార్టీలు సైతం ఆయన గెలుపు కోసం కృషి చేస్తున్నాయి. రోజురోజుకూ ప్రజల మద్దతు కూడగడుతూ ప్రధాన ప్రత్యర్థిగా బిజెపిని ఢీకొనేందుకు రుద్రరాజు సిద్ధమవుతున్నారు. గతంలో కాంగ్రెస్ బలంగా ఉన్న కొవ్వూరు, రాజమహేంద్రవరం రూరల్, అనపర్తి, గోపాలపురం నియోజకవర్గాల్లో ఇప్పటికే ఆయన పర్యటించారు.

అనపర్తిలో అయోమయం

అనపర్తి నియోజకవర్గంలో కూటమి అభ్యర్థులు ఎవరు అనేది అనుమానంగా ఉంది. మొదట టిడిపి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే మొదటిగా ప్రకటించిన అభ్యర్థి రామకృష్ణారెడ్డి. అనంతరం కూటమిలో బిజెపి చేరడంతో ఈ నియోజకవర్గాన్ని పట్టు లేని బిజెపికి కేటాయించారు. మాజీ సైనికుడు శివకృష్ణంరాజును బిజెపి అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో అసంతృప్తికి గురైన రామకృష్ణారెడ్డి అనుచరులు, కుటుంబ సభ్యులతో కలిసి మూడు రోజుల పాటూ నియోజకవర్గం మొత్తం కలియతిరిగారు. అనంతరం పురందేశ్వరితో రామకృష్ణారెడ్డి భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో కూటమి తిరిగి ఈ సీటును నల్లమిల్లికి కేటాయిస్తారనే వార్తలు వచ్చాయి. అలాగే ఈ నెల 19న టిడిపి అభ్యర్థి తన నామినేషన్‌ను రామకృష్ణారెడ్డి భార్యతో వేయించారు. ఆయనకు టిడిపి బి-ఫామ్ ఇస్తుందా లేదా స్వతంత్రంగానే పోటీలో ఉంటారనే దానిపై ఇంకా ఉత్కంఠ సాగుతోంది.

సైకిల్ సింబల్ మాయం

పొత్తు నేపథ్యంలో నిడదవోలు, రాజానగరం నియోజకవర్గాలను జనసేనకు, అనపర్తి నియోజకవర్గాన్ని బిజెపికి కేటాయించారు. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం ఏర్పడిన నిడదవోలులో 2009, 2014లో టిడిపి నుంచి బూరుగుపల్లి శేషారావు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం జనసేన పోటీ చేయటంతో అసెంబ్లీ స్థానానికి గాజు గ్లాసుకు పార్లమెంటు స్థానానికి కమలానికి వేయాలంటూ టిడిపి కార్యకర్తలు ప్రచారం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజానగరం నియోజకవర్గంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. 2009, 2014లో టిడిపి అభ్యర్థి పెందుర్తి వెంకటేష్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. తాజాగా ఈ సీటును జనసేనకు కేటాయించటంతో అక్కడ కూడా సైకిల్ సింబల్ కనుమరుగైంది. అనపర్తి నియోజకవర్గంలో ఇప్పటికీ ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. ఈ స్థానాన్ని బిజెపికి కేటాయించడంతో ఇక్కడ కూడా సైకిల్ సింబల్ మాయమైంది.

మూడో రోజు 263 నామినేషన్లు

- పార్లమెంటుకు 40

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మూడో రోజు శనివారం అసెంబ్లీ స్థానాలకు 263, పార్లమెంటు స్థానాలకు 40 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్లు దాఖలు చేసిన ఎంపి అభ్యర్థుల్లో పలువురు ప్రముఖులు కూడా ఉన్నారు. ఒంగోలు పార్లమెంటు నుంచి వైసిపి తరపున చెవిరెడ్డి భాస్కరరెడ్డి, నంద్యాల టిడిపి ఎంపి అభ్యర్థిగా బైరెడ్డి శబరి, కడప ఎంపి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి వైఎస్ షర్మిల ఉన్నారు. అసెంబ్లీకి పోటీచేసే ప్రముఖుల్లో చీపురుపల్లి నుంచి వైసిపి అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ, ఆయన కుమారుడు బొత్స సందీప్, విజయనగరం నుంచి వైసిపి అభ్యర్థిగా కోలగట్ల వీరభద్రస్వామి ఉన్నారు. చీపురుపల్లి నియోజకవర్గం నుంచి వైసిపి తరపున బొత్స సందీప్ రెండు, బొత్స సత్యనారాయణ ఒక నామినేషన్ దాఖలు చేశారు. ఇండియా వేదిక అభ్యర్థిగా తిరుపతి అసెంబ్లీ స్థానానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి నామినేషన్ వేశారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాగంటి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా మంత్రి విడదల రజని నామినేషన్ వేశారు. విశాఖ పశ్చిమ నుంచి కూటమి వేదిక బలపరిచిన సిపిఐ అభ్యర్థిగా ఎ.విమల నామినేషన్ వేశారు.

బాలయ్య హ్యాట్రిక్ కొట్టేనా?

- ఆవిర్భావం నుంచి టిడిపికి కంచుకోట హిందూపురం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సినీనటుడు నందమూరి బాలకృష్ణ హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ముచ్చటగా మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ సాధిస్తారా? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా నడుస్తోంది. హిందూపురం నియోజకవర్గం అంటేనే టిడిపికి కంచుకోటగా పిలుస్తారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు అక్కడ టిడిపి ఓటమి చెందిన దాఖలాల్లేవు. 1983 నుంచి 2019 వరకు జరిగిన ప్రతి ఎన్నికలోనూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులే గెలుస్తూ వస్తున్నారు. ఇక్కడి నుంచి టిడిపి వ్యవస్థాపకులైన నందమూరి తారక రామారావు మూడుసార్లు విజయం సాధించారు. అందుకే ఈ నియోజకవర్గాన్ని హిందూపురంతోపాటు నందమూరి పురంగానూ పిలుస్తూ ఉంటారు.

ప్రత్యర్థుల్లోని గ్రూపులతోనే లబ్ధి

హిందూపురంలో ఇన్నేళ్లుగా టిడిపి విజయం సాధిస్తూ రావడానికి కారణం టిడిపి బలం కొంత కారణమైతే, ప్రత్యర్థుల్లోని ముఠాపోరులు ప్రధాన కారణంగా ఉంటూ వస్తున్నాయి. ఈ గ్రూపులు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. 2019 ఎన్నికల్లో ఈ గ్రూపు తగాదాలతోనే నవీన్‌నిశ్చల్‌ను కాదని చివరి నిమిషంలో రిటైర్డు ఐపిఎస్ అధికారి మహ్మద్ ఇక్బాల్‌ను తెచ్చి వైసిపి అభ్యర్థిగా పెట్టింది. స్థానికేతరుడు అయిన మహ్మద్ ఇక్బాల్ అనుకున్నంతగా రాణించలేకపోయారు. అయినా వెంటనే ఆయనకు ఎమ్మెల్సీ ఇచ్చి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమించారు. వైసిపి అధికారంలోకి వచ్చాక అక్కడి గ్రూపు తగాదాలు మరింత పెరగడంతోపాటు రామకృష్ణారెడ్డి అనే వైసిపి నాయకుడు హత్య జరిగింది. ఈ తగాదాల నడుమ ఇక్బాల్‌ను ఇన్‌ఛార్జి బాధ్యతల నుంచి తప్పించి కొత్త అభ్యర్థి, స్థానికేతరులైన దీపికను తీసుకొచ్చారు. ఇప్పుడు ఆమెకు కూడా స్థానిక నాయకుల నుంచి పెద్దగా సహకారం లభించడం లేదు. ఇప్పటికే మహ్మద్ ఇక్బాల్ వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ద్వితీయ శ్రేణి నాయకులు కూడా వరుసగా పార్టీని వీడుతున్నారు. వీటిని చక్కబెట్టేందుకు వైసిపి రాయలసీమ ప్రాంత ఇన్‌ఛార్జి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనేక ప్రయత్నాలు చేశారు. అయితే పైకి కలిసినట్లు కనిపిస్తున్నా తగాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ తగాదాలే టిడిపికి సానుకూలంగా మారుతూ వస్తున్నాయి.

ఎన్టీయార్... వరుసగా మూడు తడవలు

1985, 1989, 1994లో వరుసగా మూడుసార్లు టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు హిందూపురం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తరువాత 1996లో జరిగిన ఉప ఎన్నికల్లో నందమూరి హరికృష్ణ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తరువాత 2014 వరకు నందమూరి కుటుంబం నుంచి ఎవరూ పోటీ చేయనప్పటికీ టిడిపి అభ్యర్థులే ఇక్కడ గెలుపొందుతూ వచ్చారు. 2014లో మొదటిసారి బాలకృష్ణ ఇక్కడి నుంచి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి నవీన్ నిశ్చల్‌పై 16,196 వేల ఓట్ల మెజార్టీతో బాలకృష్ణ గెలుపొందారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర మంతటా వైసిపి గాలి వీచినా.. హిందూపురంలో మాత్రం 18,028 ఓట్ల మెజార్టీతో బాలకృష్ణ గెలుపొందారు. ఇప్పుడు 2024 ఎన్నికల్లో మూడోసారి బాలకృష్ణ హిందూపురం నుంచి పోటీకి సిద్ధమయ్యారు. ఈ మేరకు ఇప్పటికే ఆయన నామినేషన్ సైతం దాఖలు చేశారు. ఇక్కడ వైసిపి నుంచి దీపిక అనేక కొత్త అభ్యర్థిని ఆ పార్టీ బరిలో దింపింది.

2009 ఎన్నికలు - వైఎస్ విజయం - హెలికాప్టర్ ప్రమాదంలో మృతి

వైఎస్ రాజశేఖరరెడ్డి



కె. రోశయ్య

ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి

చిరంజీవి

కూనంనేనిసాంబశివరావు

జూలకంటి రంగారెడ్డి

జి.కిషన్‌రెడ్డి

2004 మాదిరిగానే 2009లోనూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి, లోక్‌సభకూ ఒకేసారి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల నాటికి రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ అనేక రాజకీయ పరిణామాలు జరిగాయి. దీనికితోడు 2004 ఎన్నికల అనంతరం 'తెలంగాణా రాష్ట్ర సమితి' ఒక శక్తిగా ముందుకు రాగా, 2009 నాటికి సినీ నటుడు చిరంజీవి 'ప్రజారాజ్యం' పార్టీ ఏర్పాటుచేసి ఎన్నికల గోదాలోకి దిగారు. 'లోక్‌సత్తా' పార్టీ కూడా ఎన్నికల్లో పోటీచేసింది. ఈ ఎన్నికల్లో రాజకీయ సమీకరణలు మారాయి. వామపక్షాలు ఏ పార్టీతో మిత్రపక్షంగా వ్యవహరించినా ప్రజా సమస్యలపై రాజీలేకుండా ఉద్యమిస్తుంటాయి. ఇక్కడ పాలకవర్గాలు నిర్వహించే పాత్రనుబట్టి అవి తమ పాత్రను నిర్ధారించుకుంటాయి. ఆ నిర్ణయం మేరకు ఎన్నికల్లో ఆ పాలకవర్గాలను వదిలేయడమో, వాటితో కలిసి పనిచేయడమో చేస్తుంటాయి. అలాగే 2000 ఆగస్టులో విద్యుత్తు ఉద్యమాన్ని అణచివేసేందుకు కాల్పులు జరిపించి ముగ్గురిని బలిగొన్నందుకు చంద్రబాబు (టిడిపి)ని వామపక్షాలు వదిలేశాయి. అదే చంద్రబాబును ఓడించేందుకు 2004లో కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాటు చేసుకున్నాయి. అయితే వైఎస్ రాజశేఖరరెడ్డి (కాంగ్రెస్).. చంద్రబాబు కన్నా అత్యంత పాశవికంగా ఇళ్ల స్థలాల సమస్యపై 2007 జులై 28న ముదిగొండలో కమ్యూనిస్టులు నిర్వహిస్తున్న ధర్నాపై కాల్పులు జరిపించి, ఎనిమిది మందిని బలి తీసుకున్నారు. దీంతో వామపక్షాలు కాంగ్రెస్‌కు దూరంగా జరగాల్సి వచ్చింది. దీనికితోడు కేంద్రంలోని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం దేశ వినాశకరమైన 'భారత-అమెరికా అణు ఒప్పందం' కుదుర్చుకోవడంతో వామపక్షాలు కాంగ్రెస్ (యుపిఎ) ప్రభుత్వంపై 2008 జూలై 22న అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాయి. దీంతో కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేసేందుకు వామపక్షాలకు ప్రాతిపదిక లేకుండా పోయింది. అంతకుముందు చంద్రబాబు బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ నుంచి వైదొలిగి థర్డ్ ఫ్రంట్‌లో చేరారు. వామపక్షాలు ఈ థర్డ్ ఫ్రంట్‌లో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో 2009 ఎన్నికలకు చంద్రబాబు ఏర్పాటు చేసిన మహాకూటమితో టిఆర్‌ఎస్‌తో పాటు వామపక్షాలు కూడా సీట్ల సర్దుబాట్లు చేసుకున్నాయి.

సాధారణ మెజారిటీకి 8 సీట్లే ఆధిక్యత

2009 ఎన్నికల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి(కాంగ్రెస్)కి గతంకన్నా సీట్లు బాగా తగ్గాయి. కేవలం 8 సీట్ల ఆధిక్యత మాత్రమే లభించింది. మొత్తం 294 సీట్లకు పోటీ చేసిన కాంగ్రెస్ 156 స్థానాలే గెలుచుకుంది. అంటే సాధారణ మెజారిటీకి ఎనిమిది స్థానాలే ఎక్కువ. ఈ పార్టీకి 1,53,74,448 (36.55 శాతం) ఓట్లు లభించాయి. 225 స్థానాలకు పోటీ చేసిన తెలుగుదేశం పార్టీకి 92 స్థానాలు లభించాయి. 1,18,26,457 (28.12 శాతం) ఓట్లు వచ్చాయి. 45 స్థానాలకు పోటీ చేసిన తెలంగాణా రాష్ట్ర సమితి కేవలం 10 స్థానాల్లోనే గెలిచింది. ఈ పార్టీకి 16,78,905 (3.39 శాతం) ఓట్లు వచ్చాయి. 288 సీట్లకు పోటీ చేసిన (సినీనటుడు చిరంజీవి ఏర్పాటు చేసిన) ప్రజారాజ్యం పార్టీ 18 స్థానాల్లో విజయం సాధించింది. ఆ పార్టీ 68,63,509 (16.32 శాతం) ఓట్లు సంపాదించింది. 246 స్థానాలకు పోటీ చేసిన లోక్‌సత్తా ఒక స్థానం గెలిచింది. 14 స్థానాల్లో పోటీచేసిన సిపిఐ 4 స్థానాల్లో విజయం సాధించింది. 5,14,682 (1.22 శాతం) ఓట్లు లభించాయి. 18 స్థానాలకు పోటీ చేసిన సిపిఐ(ఎం) 1 స్థానంలోనే గెలుపొందింది. 6,03,407 (1.43 శాతం) ఓట్లు వచ్చాయి. ఎంఐఎం 8 సీట్లకు పోటీ చేసి 7 స్థానాల్లో విజయం సాధించింది. 3,49,896 (0.83 శాతం) ఓట్లు వచ్చాయి. 271 సీట్లకు పోటీ చేసిన బిజెపి 2 స్థానాల్లోనే గెలిచింది. 11,92,814 (2.84 శాతం) ఓట్లు వచ్చాయి. ఇండిపెండెంట్లు 1,406 మంది పోటీ చేయగా ముగ్గురు మాత్రమే విజయం సాధించారు. వీరందరికీ 19,22,490 (4.57 శాతం) ఓట్లు లభించాయి. ఈ శాసనసభ ఎన్నికలతోపాటే లోక్‌సభకూ ఎన్నికలు జరిగాయి. మొత్తం 42 స్థానాలకుగాను కాంగ్రెస్ 33 సీట్లలో విజయం సాధించింది. తెలుగుదేశం పార్టీ 6 సీట్లలోనూ, టిఆర్‌ఎస్ 2 సీట్లలోనూ, ఎంఐఎం 1 స్థానంలోనూ విజయం సాధించాయి.

ముఖ్యమంత్రిగా వైఎస్, ప్రతిపక్ష నేతగా చంద్రబాబు

ముఖ్యమంత్రిగా తిరిగి వైఎస్ రాజశేఖరరెడ్డి పదవీప్రమాణ స్వీకారం చేశారు. ప్రతిపక్ష నేతగా చంద్రబాబు నాయుడు ఎన్నికయ్యారు. ప్రజారాజ్యం పార్టీకి చిరంజీవి, తెలంగాణా రాష్ట్ర సమితికి ఈటెల రాజేందర్, సిపిఐకి కూనంనేనిసాంబశివరావు, సిపిఐ(ఎం)కు జూలకంటి రంగారెడ్డి, ఎంఐఎంకు అక్బరుద్దీన్ ఒవైసీ, లోక్‌సత్తాకు జయప్రకాష్ నారాయణ, బిజెపికి జి.కిషన్‌రెడ్డి శాసనసభా పక్ష నాయకులుగా వ్యవహరించారు.

హెలికాప్టర్ ప్రమాదంలో వైఎస్ కన్నుమూత

ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తాను బాధ్యతలు చేపట్టిన కొద్ది నెలలకే (2009 సెప్టెంబరు 2న) హెలికాప్టర్ ప్రమాదంలో కన్నుమూశారు. హైదరాబాద్ నుంచి చిత్తూరు పర్యటనకు వెళ్తూ ప్రకాశం జిల్లా సరిహద్దులోని ఆత్మకూరు-వెలుగోడుకు సమీపంలోని నల్లమల అడవుల్లో హెలికాప్టర్ కూలిపోయింది. 25 గంటల ఆచూకీ తరువాతగాని హెలికాప్టర్ ప్రమాద ప్రదేశాన్ని గుర్తించలేకపోయారు. హెలీకాప్టర్ ప్రమాదంలో వైఎస్ రాజశేఖరరెడ్డితోపాటు మరో నలుగురు అధికారులు కూడా కన్నుమూశారు.

ముఖ్యమంత్రిగా రోశయ్య, అనంతరం కిరణ్‌కుమార్‌రెడ్డి

కాంగ్రెస్ మంత్రి మండళ్లలో 17 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి కొణిజేటి రోశయ్య సీనియారిటీని దృష్టిలో పెట్టుకొని ఆయనను ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ నియమించింది. వైఎస్ మరణం తదుపరి రోజున ఆయన ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన 14 నెలలపాటే సిఎంగా ఉన్నారు. 2010 నవంబరు 24వ తేదీన తన పదవికి రాజీనామా చేశారు. అదే తేదీన నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన 2014 ఎన్నికల ముందు రాష్ట్ర విభజన చట్టాన్ని పార్లమెంట్‌లో ఆమోదించిన మార్చి 20న పదవికి రాజీనామా చేశారు. సాధారణ ఎన్నికల ఫలితాలొచ్చాక ఎపి, తెలంగాణ రాష్ట్రాలను ఏర్పాటు చేసిన జూన్ 2, జూన్ 8 వరకు ఉమ్మడి రాష్ట్రపతి పాలన అమల్లో ఉంది.

రాష్ట్ర విభజనకు యుపిఎ ప్రభుత్వ నిర్ణయం

2004 నుంచి ఐదేళ్లుగా టిఆర్‌ఎస్, తెలంగాణ ప్రజల ఉధృతి పోరాటం కారణం, టిఆర్‌ఎస్ అధినేత కె. చంద్రశేఖరరావు నిరవధిక నిరాహారదీక్షల కారణంగా.. 2014 ఎన్నికలకు కొద్దికాలం ముందు.. రాష్ట్ర విభజనకు నాటి యుపిఎ-2 కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది.

- యు. రామకృష్ణ

2004 శాసనసభలో పార్టీల బలాబలాలు

పార్టీ	పోటీ	గెలుపు	ఓట్లు	శాతం
కాంగ్రెస్	294	156	1,53,74,448	36.55
తెలుగుదేశం	225	92	1,18,26,457	28.12
ప్రజారాజ్యం	288	18	68,63,509	16.32
టిఆర్ఎస్	45	10	16,78,905	3.39
సిపిఐ	14	04	5,14,682	1.22
సిపిఐ(ఎం)	18	01	6,03,407	1.43
ఎంఐఎం	08	07	3,49,896	0.83
బిజెపి	271	02	11,92,814	2.84
ఇండిపెండెంట్లు	1406	03	19,22,490	4.57

2014 ఎపి నుంచి లోక్‌సభలో బలాబలాలు

మొత్తం స్థానాలు	42
కాంగ్రెస్	33
తెలుగుదేశం	06
టిఆర్ఎస్	02

ఓటు కోసం కోటి తిప్పలు

- సంక్షేమం..అభివృద్ధి..సమస్యలు అన్నీ పక్కదారి..
- గెలుపు కోసం ప్యాకేజీలు, చేరికలు, ఫిరాయింపులు
- సోషల్ ఇంజినీరింగ్ పేరుతో కులాల కుంపటు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

నిన్నామొన్నటి వరకూ నేతల ఉపన్యాసాల్లో వినిపించిన సంక్షేమ ఎజండా పక్కదారి పట్టింది. జిల్లా సమస్యలపై చర్చ లేదు. పెండింగ్ ప్రాజెక్టుల ఊసే లేదు. అభివృద్ధి ప్రాజెక్టుల ప్రస్తావనే కరువైంది. తెలుగుదేశం, వైసిపి అభ్యర్థుల నోట ఇప్పుడు ఇవేవీ వినిపించడం లేదు. అధినేత సభల్లోనే వీటి గురించి ప్రస్తావనలు కనిపించాయి. సిఎం జగన్, చంద్రబాబు.. ఇద్దరూ జిల్లాలో సభలు నిర్వహించి వెళ్లారు. వాళ్లిద్దరూ ఒకరిపై ఒకరు విమర్శలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. ఇప్పుడు నామినేషన్ల పర్వం మొదలైంది.

ఎవరిని ఎలా...?

ఏప వర్గాలను ఎలా రాబట్టుకోవాలన్న దానిపైనే అభ్యర్థులు దృష్టి సారించారు. అనేక ప్రలోభాలకు తెరలేపారు. అసంతృప్తిగా ఉన్న నేతలకు ప్యాకేజీలు ఇస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో భారీగా చేరికలు పేరుతో పార్టీల ఫిరాయింపులు కొనసాగుతున్నాయి. గిద్దలూరు నియోజకవర్గంలో నిత్యం ఇదే తరహా కార్యక్రమాలు రోజూ జరుగుతున్నాయి. ఒక పార్టీలో ఉంటూ అసంతృప్తిగా ఉన్ననేతలను ప్యాకేజీలతో లాగేస్తున్నారు. తెల్లారేసరికి పార్టీలు ఫిరాయిస్తున్నారు. వీళ్లంతా మండలస్థాయి నేతలే ఎక్కువగా ఉంటున్నారు. రూ.5 లక్షల నుంచీ నేతల స్థాయి, జనంలో ఉన్న పలుకుబడిని బట్టి రూ.25 లక్షల వరకూ ఇస్తున్నారు. ఒంగోలు నగరంలోని కార్పొరేటర్లకు రూ.3 లక్షలు, డివిజన్ బాధ్యులకు లక్ష రూపాయలు చొప్పున ఓ ప్రధాన పార్టీ అభ్యర్థి ప్యాకేజీలు ఇచ్చారు. వారందరినీ దారిలోకి తెచ్చుకునే వ్యూహాన్ని ఇలా అమలుచేశారు. అన్ని నియోజకవర్గాల్లో పోటాపోటీగా ఉన్నందున సమీకరణల్లో మార్పుల కోసం ఈ తరహా విధానాలను అమలు చేస్తున్నారు. ఎవరు ఏ రోజు ఏ పార్టీలో ఉంటారో కూడా తెలియని పరిస్థితి కొనసాగుతోంది.



ఇప్పుడు హామీలిస్తే నమ్మరనే...

కనిగిరి ప్రాంతంలో ఫ్లోరిన్ పీడితులను కాపాడేందుకు ఎటువంటి కార్యాచరణలు కనిపించడం లేదు. ఎన్నికల నాటికి ఇంటింటికీ కుళాయి వేస్తామన్నారే తప్ప ఆచరణలో జరగలేదు. ఇప్పటికీ జిల్లాలో తాగునీటి ఎద్దడి కొనసాగుతోంది. ట్యాంకర్లతోనే నీటిని అందించే గ్రామాలు వందల్లో ఉన్నాయి. పట్టణాల్లోనూ భారీ తాగునీటి ప్రాజెక్టులు ఆగిపోయాయి. ఒంగోలు పట్టణంలో ఇప్పటికీ మూడు రోజులకోసారే నీరు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన భారీ తాగునీటి పథకం ఇప్పటికీ పూర్తికాలేదు. పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై ఆయా నియోజకవర్గాల అభ్యర్థుల ప్రచారంలోనూ వినిపించడం లేదు. పూర్తిచేస్తామనే మాటలు కూడా దరిదాపుల్లో లేవు. ఎందుకంటే ఇరవై ఏళ్లుగా చెబుతూనే వస్తున్నారు. ఇప్పుడు చెబితే జనం నమ్మరనే భావనకు వచ్చేశారు. అందుకే ఓట్ల కోసం వాటిని వదిలేసి ప్యాకేజీలు, సామాజిక ఎజెండాలు, కొనుగోళ్లు, మద్యం, డబ్బుతోనే నడుస్తున్నారు. నామినేషన్లకు వాహనాలు పెట్టి జనానికి మద్యం డబ్బులు ఇచ్చి భారీగా తరలిస్తున్నారు. నామినేషన్ రోజునే ఒక్కో అభ్యర్థికి రూ.రెండు కోట్ల వరకూ ఖర్చవుతోంది. ఇలా ఎన్నికల్లో గెలవడానికి అభ్యర్థులు పడరాని పాట్లు పడుతున్నారు.

ఏడు చోట్ల వైసిపి కొత్త అభ్యర్థులు

వైసిపిలో దాదాపుగా 7 నియోజకవర్గాల్లో అభ్యర్థులు కొత్తగా వెళ్లి పోటీ చేస్తున్నారు. మంత్రులతో సహ స్థానభ్రంశాలు తప్పలేదు. టిక్కెట్టు ఇచ్చినప్పుడే పార్టీ ఓట్లకు తోడు మీ సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా తెచ్చుకుంటే గెలుపు నీదేనంటూ అధినేతలు స్పష్టంగా చెప్పారు. ఈ తరహా వ్యవహారాలు నడిచిన నియోజకవర్గాల్లో కులాల మధ్య అంతరాలు పెరుగుతున్నాయి. కొండపి రిజర్వుడు నియోజవర్గంలోనే అభ్యర్థులు ఇద్దరూ ఎస్సీలే అయినప్పటికీ సామాజికగ్రూపు వేర్వేరుగా ఉన్నారు. దీంతో ఇప్పటి వరకూ ఎస్సీలు తామున్న పార్టీల నుంచి తారుమారవుతున్నారు. అభ్యర్థులను బట్టి ఈ విభజన ఏర్పడింది. ఇక్కడ ఎస్సీల మధ్య వైరుధ్యం తీవ్రమవుతోంది.కనిగిరి, కందుకూరులో బీసీల ఎజెండా నడుస్తోంది. ఇక్కడా వైసిపి నుంచి నిలబడ్డ అభ్యర్థులు బీసీ ఎజెండాతోనే వారి సామాజికవర్గాలను పార్టీలకు అతీతంగా ఏకం చేయాలనే వ్యూహంతోనే ఉన్నారు. మార్కాపురంలోనూ ఇదే తరహా వ్యవహారం నడిచింది. గెలుపు కోసం ఇలాంటి పద్ధతులనే ఇప్పుడు ఎక్కువగా అవలంబిస్తున్నారు. ఈ నేపథ్యంలో జనం ఎజెండా ఎక్కడా కనిపించడం లేదు. వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఇంత వరకూ ప్యాకేజీలు ఇవ్వలేదు. ప్రాజెక్టును మాత్రం సిఎం జగన్ ఇటీవలే ప్రారంభించారు. దీనిపై ఇప్పుడు నిర్వాసితులకు అభ్యర్థుల నుంచి ఎలాంటి భరోసా కనిపించడం లేదు. ప్యాకేజీలు ఇప్పిస్తామనే మాటే లేదు. దొనకొండలో పారిశ్రామిక వాడను ప్రకటించారు. పదేళ్లలో అతీగతీ లేదు. రెండు పార్టీలూ దీన్ని వదిలేశాయి. ఉపాధి, పరిశ్రమలపై పెద్ద ఎత్తున సాగిన ప్రచారం ఇపుడు వినిపించడం లేదు. కనిగిరి వద్ద సెజ్‌ను ప్రకటించారు. దీని పరిస్థితీ అంతే. కాగితాలకే పరిమితమైంది. సిఎస్‌పురం వద్ద సోలార్ విద్యుత్ కేంద్రం పెడతామన్నారు. ఇదీ మాటలకే పరిమితమైంది.

సంపాదకీయం

చూపుడు వేలు

చూపుడు వేలు పైకి చూపడం బోధనా అధికారానికి సంకేతం. ఇది రాఫెల్ రచించిన 'ఏథెన్స్ పాఠశాల'లో ప్లేటో చిత్రణలో కనిపిస్తుంది. 'అంబేద్కర్ చూపుడువేలు/ భారతదేశ ఆత్మగౌరవానికి/ చెరగని చారిత్రక గుర్తు/ పార్లమెంటును ప్రశ్నిస్తున్న/ అంబేద్కర్ చూపుడువేలు/ చరిత్ర చెరిగిపోయే/ చాక్‌పీస్ రాత కాదు' అంటారు రచయిత కత్తి పద్మారావు. చూపుడు వేలు దేశ భవిష్యత్‌కు దిక్సూచి. ఇది దేశ భవిత దిశను నిర్ణయిస్తుంది. లోక్‌సభ ఎన్నికలు-2024 ప్రారంభానికి గుర్తుగా గూగుల్ సైతం చూపుడు వేలుపై సిరా గుర్తు వేసిన చిహ్నంతో వున్న డూడుల్‌ను ఏప్రిల్ 19న విడుదల చేసింది. ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ఎడమచేతి చూపుడు వేలుకు సిరా చుక్క పెడతారు.

అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఎన్నికల పండగ ప్రారంభమైంది. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా 97 కోట్ల మంది ఓటర్లు తమకు అనుకూలమైన ప్రభుత్వాన్ని ఎన్నుకునే ఎన్నికలివి. 18వ లోక్‌సభ కోసం దేశవ్యాప్తంగా ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఏడు దశల్లో 543 ఎంపీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఓటు వేసిన ప్రతి ఒక్కరూ 'నేను ఓటు వేశానోచ్' అన్నట్టుగా చూపుడు వేలు సగర్వంగా చూపుతారు. కానీ, మన ఓటు సద్వినియోగం అయిందా అన్నదే ప్రశ్న. అంతేకాదు, ఓటు హక్కు వినియోగించుకోడానికి చాలామంది ఆసక్తి చూపరు. కొందరు ప్రలోభాలకు లొంగిపోతారు. మరికొందరిలో దీనివల్ల ఉపయోగం ఏముందిలే అన్న ఉదాసీనత. కానీ, ఇవి దేశ భవితను నిర్ణయించే ఎన్నికలు. గత ఐదేళ్లుగా పాలకులు చెప్పింది విన్నాం. చేసింది చూశాం. ఇప్పుడు మన వంతు. 'మన భవిష్యత్‌కు మనమే రూపురేఖలు దిద్దుకోవాలి' అంటాడు షేక్‌స్పియర్. చూపుడు వేలితో సరైన తీర్పు చెప్పాల్సిన సమయం ఇది. మైనారిటీలపై విద్వేష రాజకీయాలను క్రమపద్ధతిలో వ్యాప్తి చేయడం ద్వారా భారతదేశ వైవిధ్యాన్ని నాశనం చేసేందుకు తెగబడింది మోడీ ప్రభుత్వం. 'అజ్ఞానాన్ని కడుక్కోమన్న ప్రతిసారి/ అంధకారపుగెవుల్లో తోయడానికే ఎత్తులేస్తాడు గాని/ ఇదిగో మరకని వేలెత్తి చూపనిస్తాడా?!/ చూపుడు వేలుపై ప్రశ్నను మొలవనిస్తాడా??' అంటారు కవి పల్లిపట్టు నాగరాజు. వారి తప్పులు ఎత్తి చూపకూడదు. వారిని ప్రశ్నించకూడదు, విమర్శించకూడదు. అందుకే మనకు 'చూపుడు వేలు' వుండకూడదని మోడీ పరివారం కోరుకుంటోంది.

'సిరా చుక్క మౌనం పాటిస్తే/ సార చుక్క రాజ్యమేలుతుంది/ మేధావులు మౌనంగా ఉంటే/ మూర్ఖులు రాజ్యమేలుతారు' అంటాడో కవి. ఎందరెందరో మహామహుల త్యాగాల పునాదులపై ఏర్పడిన ఆధునిక భారత గణతంత్రం మనుగడ సాగిస్తుందా? జమిలి ఎన్నికలు, ఒకే దేశం-ఒకే ఎన్నిక వంటి నినాదాలు, విధానాల మాటున అధ్యక్ష తరహా పాలనకు, ఆ తరువాత ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి కోరుకునే ఫాసిస్ట్ హిందూ దేశంగా మారబోతుందా? అన్నది ఈ దేశ ప్రజల ముందున్న ప్రశ్న. మోడీ తిరిగి గద్దెనెక్కితే, ఇవే చివరి ఎన్నికలైనా ఆశ్చర్యపోనక్కర్లేదన్న పలువురి మాటనూ కొట్టిపారేయలేం. 'నీ చూపుడువేలు/ ఇంకా మావైపునకే చూపిస్తోంది/ నడకలో, నడతలో/ ఏదో అపసవ్యం/ పసిగడుతోంది' అంటాడు కవి ఆనంద. మన నడకలో, నడతలో నవ్యతను సంతరించుకోవాలి. పదేళ్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజల ఒంటివేలు విప్లవానికి ఇది నాంది. 'ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక' అంటాడు కాళోజీ. మన చూపుడువేలుపై వేయించుకునే సిరా చుక్క కోట్లాది జనానికి దిక్సూచి కావాలి. ఇదే స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగిస్తే... ఆధునిక భారతదేశం కాపాడబడుతుంది. 'ప్రతి ముప్పై సంవత్సరాలకి బతుకు తాలూకా ఆలోచన మారుతూ ఉంటుంది. సినిమా వాళ్లు దాన్ని ట్రెండ్ అంటారు. వ్యాపారవేత్తలు ఫ్యాషన్ అంటారు. రాజకీయ నాయకులు తరం అంటారు. మామూలు జనం జనరేషన్ అంటారు. కాని ప్రతి జనరేషన్‌లోనూ ఓ కొత్త థాట్‌ని ముందుకు తీసుకువెళ్లే వాడు మాత్రం ఒక్కడే వస్తాడు. వాడే టార్చ్ బేరర్' అని ఓ సినిమా డైలాగ్. ప్రజా సమస్యలు చట్టసభల్లో ప్రతిధ్వనించాలి. ప్రజా సమస్యలను వినిపించే వేల గొంతుకలు కావాలి. ఇలాంటి గొంతుకలే ఈ దేశాన్ని ముందుకు నడిపించే నిజమైన టార్చ్ బేరర్స్. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, భిన్నత్వంలో ఏకత్వం యొక్క గాయపడిన విలువలకు ఇదే ఔషధం. భారత్‌ను గెలిపిద్దాం... మనమూ గెలుద్దాం!!

సందర్భం



కార్మికుల వార్తా పత్రిక సమరశీలంగా వుండాలి. అగ్రభాగంలో నడవాలి. సమస్యలను సూటిగా ఎదుర్కోవాలి. కార్మిక వర్గ ప్రయోజనాలకు, విప్లవానికి హాని చేసే వాళ్లను ఎండగట్టాలి.

- వి.ఐ. లెనిన్
జననం : 22.4.1870
మరణం : 21.1.1924

ఎన్నికల ప్రాంగణంలో తెలుగు రాష్ట్రాల తీరు

తెలకపల్లి రవి

భారత రాజకీయాల్లో అతి కీలకమైన ఎన్నికల పోరాటం ప్రారంభమైంది. 102 నియోజకవర్గాల్లో ఓటర్లు తీర్పునిచ్చేశారు కూడా. అతి చిన్నదైన లక్షద్వీప్‌లో 82 శాతం అత్యధిక ఓటింగు నమోదైంది. ఇండియా, ఎన్‌డిఎల మధ్య హోరాహోరీ పోరాటం జరిగే బీహార్‌లో బాగా తక్కువగా 48.8 శాతం, తమిళనాడులో 69.4 శాతం పోలింగు జరిగింది. తీవ్రమైన ఎండల మధ్య కూడా ఓటర్లు ఎంతో ఆసక్తి చూపించారని ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెల్పింది. మొత్తం పది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పోలింగ్ ఘట్టం ముగిసింది. తెలుగు రాష్ట్రాలతో సహా ఇంకా పోలింగ్ జరగాల్సి వుండగా నామినేషన్ల ఘట్టం ప్రారంభమైంది. వైసిపి, ఎన్‌డిఎ, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, కాంగ్రెస్, బిఆర్‌ఎస్ తదితర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు కూడా. ఎ.పి ముఖ్యమంత్రి జగన్‌పై రాయి దాడి ఘటనతో రెండు ప్రధాన పార్టీల వేడెక్కిన వాగ్వాదాలు, వివేకానందరెడ్డి హత్య ఆరోపణల చర్చపై కడప కోర్టు ఆంక్షలు, సి.ఎం రేవంత్, కెసిఆర్ ఆరోపణలు వీటి మధ్యనే ప్రజలు తీర్పునకు సిద్ధమవుతున్నారు. నామినేషన్ల తర్వాత ఎన్‌డిఎ కూటమిలో అభ్యర్థుల మార్పులు, చేర్పులు సాగుతున్నాయి. వైసిపి విషయంలో బయటికి పైకి పెద్దగా కనిపించకపోయినా అసంతృప్త నేతలు అటూ ఇటూ మారడం నిరంతర ప్రక్రియగా తయారైంది. మౌలిక విధానాలు సమస్యల విషయంలో నిబద్ధత కంటే తమ అవకాశాలు, టికెట్లను బట్టి ఆయా నేతలు మారుతున్నారు గనక నామినేషన్ల ఉపసంహరణ దాకా ఈ ప్రహసనం సాగుతూనే వుంటుంది.

పోలికలు, తేడాలు

ఎ.పి లో టిడిపి, జనసేన, వైసిపి మూడూ బిజెపికి ప్రధాని మోడీకి లోబడిపోయిన పార్టీలే కాగా తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి మధ్య పోటీ జరుగుతోంది. బిఆర్‌ఎస్ నాయకులు చాలామంది కాంగ్రెస్‌లో చేరి అభ్యర్థులుగా వుండగా బిజెపిలోనూ కొందరు చేరారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది మేమేనని రెండేళ్ల కిందటే హడావుడి చేసి సీట్లు మాత్రం పెంచుకున్న బిజెపి ఇప్పుడు కూడా తమకు అత్యధిక స్థానాలు వస్తాయని చెప్పుకుంటున్నది. సి.ఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ స్టార్ క్యాంపైనర్ హోదాలో పర్యటిస్తూ ప్రధానంగా బిఆర్‌ఎస్‌కి సవాళ్లు విసురుతూ బిజెపిని కూడా విమర్శిస్తున్నారు. విచిత్రంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల తర్వాత రేవంత్‌రెడ్డి బిజెపిలో చేరతారని విడ్డూరపు ఆరోపణ వినిపిస్తున్నారు. ఈ ప్రభుత్వం వుండబోదని జోస్యం చెప్పడంలో మాత్రం బిజెపి, బిఆర్‌ఎస్ ఒకటిగానే వ్యవహరిస్తున్నాయి. తాను తలుపులు తీస్తే బిఆర్‌ఎస్ ఖాళీ అవుతుందని రేవంత్‌రెడ్డి హెచ్చరిస్తున్నారు. ఎ.పి లో కాంగ్రెస్ సిపిఎం, సిపిఐ ఒక అవగాహనకు వచ్చి అభ్యర్థులను నిలబెట్టాయి. కాని తెలంగాణలో అటువంటి స్థితి ఏర్పడలేదు. స్థానికంగా మాత్రం కొన్ని చోట్ల వారి ఆహ్వానంపై కమ్యూనిస్టులు కూడా ఎన్నికల సభల్లో పాల్గొంటున్నారు. రెండు చోట్లా ఒకేరోజు పోలింగ్ గనక సమన్వయం కోసం అధికారులు కొన్ని ఏర్పాట్లు చేసినట్లు కనిపిస్తుంది.

'వైనాట్ 175' అని జగన్ ప్రచారం, 165 వస్తాయని చంద్రబాబు అతిశయాల మధ్య ఇరుపక్షాలు కూడా వాస్తవంలో 110-120కి అటూ ఇటుగా తెచ్చుకుంటే పదివేలని పాచికలేస్తున్నాయి. తెలంగాణలోనైతే పది స్థానాలకు పైగా తెచ్చుకుంటేనే రేవంత్ సర్కారు స్థిరపడుతుందనే భావన వుంది. 129 స్థానాలున్న దక్షిణ భారతంలో గతంలో 25 మాత్రమే తెచ్చుకున్న బిజెపి ఇప్పుడు వాటిని కూడా నిలబెట్టుకునే అవకాశం లేదనేది స్పష్టం. క్షేత్ర స్థాయిలో ప్రచారంలో పాల్గొంటున్న ప్రజలను కలుసుకుంటున్న సీనియర్ నాయకులు, పరిశీలకులకు కొన్ని అంచనాలు స్థూలంగా వున్నా వాటిని ఎన్నికల ముందు వెల్లడించడం లేదు. ఎవరి సర్వేలు ఎవరూ నమ్మే పరిస్థితి దేశంలో లేదని రాజ్‌దీప్ సర్దేశాయి సూటిగానే చెప్పేశారు. కనుక ప్రజల సమస్యలపై సమగ్రమైన వైఖరితో ప్రచారం చేయడం, ఎన్నికల పోరాటాన్ని ప్రశాంతంగా ముగిసేట్టు చూడటం ఇప్పుడు కర్తవ్యం.



ఎందుకంటే తెలంగాణలో మరీ ముఖ్యంగా హైదరాబాద్‌లో వున్న ఎ.పి ఓటర్లనూ తెలుగు ఓటర్లనూ కూడా ఈ ఎన్నికల్లో ఉపయోగించే వ్యూహాలపై టిడిపి, వైసిపిల మధ్య ఆరోపణల యుద్ధం జరిగిన నేపథ్యంలో, జిహెచ్‌ఎంసి ప్రాంతంలో బిఆర్‌ఎస్ అత్యధిక స్థానాలు తెచ్చుకున్న రీత్యా ఈ ఏర్పాటు ప్రాధాన్యత సంతరించుకుంటుంది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ కోయంబత్తూరు వెళ్లి బిజెపి అభ్యర్థి అన్నామలై తరపున ప్రచారం చేశారు గాని తెలంగాణలో వారు ఒక వైఖరి తీసుకోలేదు. అలాగే జనసేన, బిఆర్‌ఎస్‌కూ వైసిపికి సత్సంబంధాలు వుండటంతో ముఖ్యమంత్రి జగన్...కాలుకు గాయమైన కెసిఆర్‌ను పరామర్శించి వెళ్లారు గానీ తనకు అభినందనలు తెల్పలేదని రేవంత్ రెడ్డి బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఎ.పి లో ఏం జరుగుతుందనే దానిపై తాము మాట్లాడబోమని కెటిఆర్, హరీశ్‌రావు వంటి వారు ప్రతిస్పందించారు. రెండు రాష్ట్రాల్లో రాజకీయ పరిస్థితిలో తేడాలు, పోలికల తీరిది.

సమస్యలు వదలి ఉద్రిక్తతలతో..

విభజన తర్వాత మూడోసారి ఎన్నికలు జరుగుతున్న ఎ.పి లో ఎవరు అధికారంలోకి వస్తారనే దానిపైనే ఇప్పుడు అందరి దృష్టి కేంద్రీకృతమైంది. ఎన్నికల సర్వేలు రకరకాలుగా వస్తుంటే ఎవరివైపు వస్తే వారు మురిసిపోతూ మిగిలినవి పెయిడ్ సర్వేలని ఈసడిస్తున్నారు. దేశ వ్యాపితంగా బిజెపి అనుకూల సర్వేలు గుప్పిస్తున్న బడా మీడియా ఇక్కడ మాత్రం రెండు రకాలుగా వ్యవహరిస్తున్నది. తెలుగు మీడియా ఎలాగూ రెండుగా విడిపోయి చాలా కాలమైంది. అందుకే ఏ సందర్భమైనా ఏ సమస్య అయినా వారు ఒకలా వీరు ఒకలా ఇస్తారనేది ప్రజలకు అర్థమైపోయింది. వాస్తవానికి ప్రజాశక్తి, విశాలాంధ్ర వంటివి మాత్రమే తమ పరిధిలో అవకాశం మేరకు ఇరుపక్షాల సమాచారం విశ్వసనీయంగా ఇస్తున్నాయి. రెండు పాలక పార్టీల యుద్ధంలో బూతులు, రాళ్ల చుట్టూ తిరగడమే సరిపోతుందని సిపిఎం కార్యదర్శి శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్య సరైందే. ఈ క్రమంలో రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనాలు, కేంద్రం వివక్ష, నిర్లక్ష్యం వంటి వాటి ఊసే లేకుండా పోయింది. ఇరు శిబిరాలూ మోడీకి అనుకూలమే గనక తమను తాము తిట్టుకోవడానికే పరిమితమవుతున్నారు. సిపిఎం ఇరు శిబిరాలకు అనేక ప్రశ్నలు సంధించినా ఎవరూ స్పందించిన పాపాన పోలేదు. ఇరు పక్షాలూ ఇంతవరకూ ఎన్నికల ప్రణాళికలు కూడా విడుదల చేసింది లేదు. మోడీ సమర్థవంతమైన నాయకత్వంలో ఎన్నికలకు వెళుతున్నామని చెప్పిన ఎ.పిలో ఎన్‌డిఎ ఉమ్మడి ప్రణాళిక ఇచ్చే అవకాశం వుండదేమో. ఎందుకంటే అప్పుడు ప్రత్యేక హోదా, పోలవరం, రాజధాని, విభజన సమస్యలు, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వంటి అంశాలపై హామీలివ్వాలి. పదేళ్లు పూర్తవుతున్నాయి గనక ఆ హామీలకు కాలం చెల్లిపోతుందనే భయాందోళనలూ వున్నాయి. ఇన్నేళ్లలో వాటిని ఘోరంగా ఉపేక్షించిన కేంద్ర బిజెపి ఇప్పుడు స్పందిస్తుందనే ఆశ ఏ కోశానా లేదు. ప్రజల్లో దానికి ఆదరణా లేదు. తమకు ఉమ్మడి ప్రణాళిక ఇచ్చే ఆలోచన లేదని బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి ఇప్పటికే ప్రకటించేశారు కూడా. 'ఇద్దరం కలసి ప్రణాళిక' అన్న జనసేన, టిడిపి కూడా ఆరు గ్యారంటీలతో ఆగిపోయాయి. ఇక ముఖ్యమంత్రి రూ.270 వేల కోట్ల పథకాల నగదు బదిలీ గురించే ప్రచారం చేసుకుంటున్నారు. దీర్ఘకాల పథకాలు, అయిదేళ్లలో అమలు కాని హామీలు, ప్రాజెక్టుల వంటి వాటిపై మాట్లాడ్డం లేదు. సంక్షేమ పథకాలు మంచివైనా ఉపాధి, ఉత్పత్తి పెంపు వంటి వాటిపై స్పందనే లేదు. దీనిపై ప్రజల్లో ప్రశ్నలు రావడంతో తామే ఎక్కువ పెట్టుబడులు తెచ్చామని ఈ మధ్య ప్రచారం ఎత్తుకున్నారు. పేదలకు సంక్షేమ పథకాల గురించే చెబుతూ అదానీ వంటి వారికి అపారమైన అవకాశాలు, వనరులు కట్టబెట్టిన సంగతి కప్పిపుచ్చుతున్నారు. ముగ్గురి మధ్య పోలవరం ప్రాజెక్టును ప్రతిష్టంభనలో పడేశారు. ప్రాణప్రదమైన విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ పైన కూడా గట్టి వైఖరి లేదు. ఈ సమయంలోనే దాని పీక నులిమేందుకు కుట్రలు జరుగుతుంటే మూడు పార్టీలూ పెదవి మెదపలేదు. గెలిస్తే విశాఖ పాలనా రాజధానిగా అక్కడే ప్రమాణ స్వీకారం చేస్తానంటూ అర్థంతరంగా ఆగిపోయిన అమరావతి భవిష్యత్తు ఊసెత్తడం లేదు. రాష్ట్రం అప్పుల భారం ఆందోళన కలిగిస్తుంటే వైసిపి మాట్లాడదు. కోటిన్నర కోట్ల అప్పులు చేసిన కేంద్రం గొప్పదైనట్టు ఎన్‌డిఎ కబుర్లు చెబుతుంది. వ్యవసాయం, ఉపాధి హామీ, వృత్తిదారుల మనుగడ, పట్టణాల సదుపాయాలు వంటి అనేక సమస్యలు చర్చకు నోచుకోలేదు. ఇరువైపులా వున్న మీడియా అంతకు మించి సోషల్ మీడియా నిరర్థక వివాదాలను, పాక్షిక కోణాలను భూతద్దంలో చూపుతూ ఎజెండానే పక్కదోవ పట్టిస్తున్నది. బాధ్యత గల సీనియర్ నాయకులు, అధికార హోదాల్లో వున్నవారు కూడా సంయమనం చూపకపోగా ఈ ధోరణులనే ఎగదోస్తూ వస్తున్నారు. ఎ.పి లో పరాకాష్టకు చేరిన ఈ తిట్ల పురాణం తెలంగాణలోనూ కొనసాగుతున్నది. విధానపరమైన విశాల జనరాశులకు సంబంధించిన విస్తృత అంశాలు తెర మరుగైపోతున్నాయి. ఇక లౌకికతత్వం, సమాఖ్యతత్వం, రాష్ట్రాల హక్కులు, సామాజిక న్యాయం వంటివి ప్రస్తావనకే రావడం లేదు. సోషల్ జస్టిస్‌కు భిన్నంగా ఒకప్పుడు బిజెపి సిద్ధాంతకర్త గోవిందాచార్య తీసుకొచ్చిన సోషల్ ఇంజనీరింగ్ ఇప్పుడు పాలక పార్టీల మంత్రజపమైంది. విచిత్రంగా మంద కృష్ణ మాదిగ వంటి వారు వర్ణ వ్యవస్థ సమర్థించే సంఘపరివార్ ప్రధాని దళితోద్ధారకుడని భజన చేస్తున్నారు. ఎ.పి రాజకీయ రంగం ఎప్పటి కంటే ఎక్కువగా కులాల కుంపట్లు చూస్తున్నది. అంతర్వేది నుంచి రామతీర్థం దాకా బిజెపి ఎ.పి లో రగిలించాలని చూసిన మత రాజకీయాలు ప్రజలు ఆదరించకపోవడం మాత్రం స్వాగతించదగింది. అదే హైదరాబాద్‌లో అసదుద్దీన్ ఒవైసీ, బిజెపి కార్పొరేట్ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత పోటీలో సంఘ పరివార్ మతతత్వ పైత్యం గుమ్మరిస్తూంటే మజ్లిస్ తన తరహా ఆరోపణలు చేస్తున్నది. నిజానికి సికింద్రాబాద్‌లోనూ కిషన్‌రెడ్డిపై అసంతృప్తి పెరిగిందనే మాట వినిపిస్తోంది.

నా సర్వే నా ఇష్టం!

అభ్యర్థుల ఎంపిక దశలోనే వైసిపి ముందే మల్లగుల్లాలుపడి దాదాపు సగం మందిని రకరకాలుగా మార్చింది. ఇక బిజెపి వెంటబడి మరీ నేరుగా పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేన సీట్ల పంచాయితీ ఇప్పటికీ ఒక కొలిక్కి రాలేదు. 'వైనాట్ 175' అని జగన్ ప్రచారం, 165 వస్తాయని చంద్రబాబు అతిశయాల మధ్య ఇరుపక్షాలు కూడా వాస్తవంలో 110-120కి అటూ ఇటుగా తెచ్చుకుంటే పదివేలని పాచికలేస్తున్నాయి. తెలంగాణలోనైతే పది స్థానాలకు పైగా తెచ్చుకుంటేనే రేవంత్ సర్కారు స్థిరపడుతుందనే భావన వుంది. 129 స్థానాలున్న దక్షిణ భారతంలో గతంలో 25 మాత్రమే తెచ్చుకున్న బిజెపి ఇప్పుడు వాటిని కూడా నిలబెట్టుకునే అవకాశం లేదనేది స్పష్టం. క్షేత్ర స్థాయిలో ప్రచారంలో పాల్గొంటున్న ప్రజలను కలుసుకుంటున్న సీనియర్ నాయకులు, పరిశీలకులకు కొన్ని అంచనాలు స్థూలంగా వున్నా వాటిని ఎన్నికల ముందు వెల్లడించడం లేదు. ఎవరి సర్వేలు ఎవరూ నమ్మే పరిస్థితి దేశంలో లేదని రాజ్‌దీప్ సర్దేశాయి సూటిగానే చెప్పేశారు. కనుక ప్రజల సమస్యలపై సమగ్రమైన వైఖరితో ప్రచారం చేయడం, ఎన్నికల పోరాటాన్ని ప్రశాంతంగా ముగిసేట్టు చూడటం ఇప్పుడు కర్తవ్యం. తుది తీర్పు ప్రజలే ఇస్తారు.

★

రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనాలు, కేంద్రం వివక్ష, నిర్లక్ష్యం వంటి వాటి ఊసే లేకుండా పోయింది. ఇరు శిబిరాలూ మోడీకి అనుకూలమే గనక తమను తాము తిట్టుకోవడానికే పరిమితమవుతున్నారు. సిపిఎం ఇరు శిబిరాలకు అనేక ప్రశ్నలు సంధించినా ఎవరూ స్పందించిన పాపాన పోలేదు. ఇరు పక్షాలూ ఇంతవరకూ ఎన్నికల ప్రణాళికలు కూడా విడుదల చేసింది లేదు. మోడీ సమర్థవంతమైన నాయకత్వంలో ఎన్నికలకు వెళుతున్నామని చెప్పిన ఎ.పిలో ఎన్‌డిఎ ఉమ్మడి ప్రణాళిక ఇచ్చే అవకాశం వుండదేమో. ఎందుకంటే అప్పుడు ప్రత్యేక హోదా, పోలవరం, రాజధాని, విభజన సమస్యలు, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వంటి అంశాలపై హామీలివ్వాలి. పదేళ్లు పూర్తవుతున్నాయి గనక ఆ హామీలకు కాలం చెల్లిపోతుందనే భయాందోళనలూ వున్నాయి. ఇన్నేళ్లలో వాటిని ఘోరంగా ఉపేక్షించిన కేంద్ర బిజెపి ఇప్పుడు స్పందిస్తుందనే ఆశ ఏ కోశానా లేదు. ప్రజల్లో దానికి ఆదరణా లేదు. తమకు ఉమ్మడి ప్రణాళిక ఇచ్చే ఆలోచన లేదని బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి ఇప్పటికే ప్రకటించేశారు కూడా. 'ఇద్దరం కలసి ప్రణాళిక' అన్న జనసేన, టిడిపి కూడా ఆరు గ్యారంటీలతో ఆగిపోయాయి. ఇక ముఖ్యమంత్రి రూ.270 వేల కోట్ల పథకాల నగదు బదిలీ గురించే ప్రచారం చేసుకుంటున్నారు. దీర్ఘకాల పథకాలు, అయిదేళ్లలో అమలు కాని హామీలు, ప్రాజెక్టుల వంటి వాటిపై మాట్లాడ్డం లేదు.

తిట్ల దండకం ఆపరా...!

జంధ్యాల రఘుబాబు

ఏం చేయాలనుకుంటున్నావు? అని మిత్రుడి కొడుకుని అడుగుతాడు ఒక ప్రకాష్ రాజు. ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ కాకుండా బి.ఎ, బి.కాం చేద్దామనుకున్నానంటాడు ఆ మిత్రుడి కొడుకైన కథానాయకుడు వెంకీ. ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ అంటున్నప్పుడు అవతలవైపు ఉన్న నటుడు అదోలా చూస్తాడు కథానాయకుడిని. నీకంత సీనుందా అన్నట్టు. అందుకే డైలాగు మారుస్తాడు. నిజానికి ఏదైనా చేయగల సీను అందరికీ ఉంటుంది. కాని చేయాలన్న పట్టుదలే ఉండదు. ఆ పట్టుదల మస్తుగా ఉన్నవాళ్ళ గురించి తెలుసుకుందాం. గొప్ప కార్యాలు సాధించాలంటే గొప్పగా పనిచేయాలి మరి.

తెలుగు తేజాలు అన్ని చోట్లా విజృంభిస్తున్నారు. ఒక పక్క ఐ.ఎ.ఎస్సులు, ఐ.పి.ఎస్సులు, ఫారెస్టు సర్వీసుల్లో మంచి ర్యాంకులు సాధిస్తున్నారు. ఐ.ఐ.టి.లు ఇతర ఇంజనీరింగు కోర్సులు, వైద్య విద్యకు సంబంధించి ఒకటి, ఒకటి, రెండు, రెండు అలా ఎన్నో రెండులు, మూడులూ, నాలుగులు ... ఒక్కోటి పది సార్లు టీవీల్లో చెబుతున్నారు, పేపర్లలో ప్రకటిస్తున్నారు. ఇలా ర్యాంకుల మీద ర్యాంకులు తెలుగు తేజాలు తెస్తున్నారు. ఇన్ని మంచి ర్యాంకులు వస్తున్నాయి వీళ్ళకు పోటీదారులు లేరా అనుకుంటే పొరబాటే. వాళ్ళ మధ్య యమ పోటీ ఉంటుంది. ఏమేమి చదివావు అనడిగితే మాత్రం అబ్బే ఫలానావి చదవనేలేదస్సలు అని చెప్పొచ్చు. నిజం చెప్పక పోవచ్చు. ఐతే ఎవరి చదువు వాళ్ళు చూసుకుంటారు కాని ఇతరులను చదవకుండా చేయడం, ఇతరులను రెచ్చిపోయేలా మాట్లాడడం చేయరు వాళ్ళు. అలాంటి వాటి కోసం సమయాన్ని వృధా చేయనే చేయరు. అది నిజమైన పోటీ అంటే. పరుగు పందెంలోనో, అలాంటి ఇంకో పోటీలోనో ఎవరి సామర్థ్యం వాళు ్ళ చూపిస్తుంటారు. పక్కవారిని చూస్తుంటారు కాని వారికి ఆటంకం కలిగించరు. ఒకరిని చూసి ఒకరు ఇంకా ఎక్కువగా చదివి తమని తాము నిరూపించుకుంటారంతే.

ఇక రాజకీయ పోటీదారుల గురించి చూద్దాం. ఎవరైనా సరే ఒకరిని తిట్టాలన్నా, ఓ మాట అనాలన్నా పెద్దగా చదువు అవసరమే లేదు. కాస్త నిర్మోహమాటం కావాలంతే. ఇతరులు ఏమనుకుంటున్నారన్న ధ్యాసను కాస్త... కాదు కాదు పూర్తిగా... పక్కన పెట్టాలంతే. అప్పుడు నోరు, బుద్ధి అన్నీ సమాజాన్ని, మనుషులను మరచిపోయి తమ అరివీర భయంకరమైన ప్రతాపాన్ని చూపిస్తాయి, ఇప్పుడు ఎండ చూపిస్తున్నట్టు. అసలు ఇన్ని సందర్భాలు, ఇన్ని పదాలు, ఇన్ని ఆలోచనలు, ఇన్ని ప్రయోగాలు ఒక్క తెలుగు రాజకీయ వీరులకే సాధ్యమా లేక అన్ని భాషలవారూ ఇలాగే ఉన్నారా అన్న అనుమానమూ వస్తుంది. అలా కనుక్కున్నప్పుడు తేలిందేమిటంటే కేరళ, పంజాబ్, కర్ణాటక, మహారాష్ట్ర ఆ జాబితా కిందికి వస్తాయి. ఇదంతా కూడా గూగుల్ తల్లి అందించిన సమాచారం. మరి ఇవే తెలుగు తేజాలు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఎలా ప్రవర్తిస్తున్నారు అని ఒక్కసారి చూస్తే విసుగొస్తుంది. ఓ దేశమంతా ఇలానే ఉంది. విలువలు పడిపోతున్నాయి అని సర్దుకుంటే మనమేమీ చేయలేము. వాళ్ళకి ఎవరు చెప్పాలి మరి మంచి విషయాలు. అధికారం మినహా ఇతర విలువల గురించిన ధ్యాసే ఉండదు. ప్రపంచం వేడెక్కిపోతోంది. మన దేశం, మన రాష్ట్రాలు కూడా. మొదట మనల్ని మనం సరిదిద్దుకుందాం అనుకొని చెట్లను పెంచడం, నీటిని జాగ్రత్తగా భూమిలోకి పంపడం ఇలా ఇంకెన్నో చర్యల గురించి ఒక్క పార్టీ వారైనా తమ మ్యానిఫెస్టోల్లో పెట్టారా?

పైన చెప్పుకున్నట్టు ఎవరి చదువులు వాళ్ళు చదివినట్టు ఇతరులను తిట్టకుండా లేదా తగుమాత్రం తిట్టి ప్రజల కోణంలో ఎవరైనా మాట్లాడుతున్నారా? అసలు తిట్లకి విమర్శకి తేడా తెలుసుకోవాలి వీళ్ళు. ప్రజల పార్టీలు మినహా ఇతరులు నిజంగా ప్రజలకేమి కావాలి అని ఆలోచించే క్రమంలో ఉన్నారా అంటే లేదనే చెప్పాలి. ఎంతసేపూ సభల్లో, సమావేశాల్లో ఇతరులను మొదట తిట్టి ఆ తరువాత సమయం మిగిలితే తామేమి చేస్తామో చెబుతున్నారు కాని అసలు ప్రజలకు తామేమి చేస్తాము, నిజంగా వారి జీవితాల్లో ఎలా వెలుగులు నింపాలి అన్న ఆలోచన రాదు. తమ, తమ కుటుంబ, తమ పార్టీల్లో వెలుగులు నింపడమే ప్రధానం అని తెలిసిపోతూనే ఉంటుంది. ఇంతకు ముందు పాలించినోళ్ళు సరిగా ఉద్యోగాలివ్వలేదు. మేము ఉద్యోగావకాశాలను బాగా కల్పిస్తామని చెబుతారు. ఉద్యోగం ఇవ్వడానికి, ఉద్యోగావకాశం కల్పించడానికి తేడా దండిగానే ఉంది. మనం జాగ్రత్తగా వింటుండాలి వీళ్ళ మాటలు. మొదట వాళ్ళు చేయలేదని చెప్పి మరీ తామేం చేస్తామో చెబుతారు. పైకలా చెప్పినా మొదటిదే ముఖ్యం ఓట్లు అటుపక్క పోకుండా చూసుకోవడానికి.

ప్రజల తరపున మాట్లాడేవారిని ట్రోలింగ్ చేస్తున్నారు. సభ్య సమాజంలోనివారు చదవలేని, దిగజారిన భాషలో సందేశాలు పెడుతూ తమ నైజం చూపుతున్నారు. క్రికెట్ మైదానంలో కొన్ని దేశాల క్రీడాకారులు ప్రత్యర్థులను నానా మాటలూ అంటుంటారు. దాన్ని స్లెడ్జింగ్ అంటారు. ఇప్పుడు అన్ని టీముల వాళ్ళు ఒక్కో జట్టుగా ఏర్పడి ఐ.పి.ఎల్ ఆడుతున్నారు. తమ తమ జట్లలో కొట్టుకున్నంత పని చేసినోళ్ళు కూడా ఇక్కడ ఐకమత్యంగా ఆడాలి. ఇక్కడ రాజకీయాల్లోనూ అలాగే ఉంది అన్ని పార్టీలు చుట్టేసుకొచ్చినోళ్ళు ఇప్పుడు తమకవసరమైన పార్టీలో చేరు 'దోస్త్ మేరా దోస్త్' అని కలిసిపోయి పనిచేస్తున్నారు. ఈ పార్టీకే ఓట్లేయమని మరీ అడుగుతున్నారు. మీరు తిట్టుకునే తిట్లు ఆపితేనే ఓట్లేస్తామని ప్రజలు బెదిరిస్తేనన్నా బాగుండు కొద్దిగా మారతారు. అసలు ప్రతి ఓటరు పేరు లేకుండా తమ తమ అభిప్రాయాలను ఒక చీటీ రాసి దాన్ని ఒక బాక్సులో వేస్తే ఎలా ఉంటుంది? వాటిని కనీసం వచ్చే ఎన్నికల్లో అమలుపరిచేలా చేస్తే ఎలా ఉంటుంది?

తెలుగువాళ్ళు మాత్రమే కాదు. మొత్తం దేశమే ఇలా ఉందని అన్ని రాష్ట్రాల్లో, అన్ని భాషల్లో ఇది సహజమని మన తెలుగు వాళ్ళనే అనడం బాగాలేదని ఎవరైనా అనొచ్చు. వాళ్ళకు చెప్పేదొకటే. మంచి ఎవరి దగ్గరైనా సరే నేర్చుకోవాలి. మొదట చెప్పుకున్న తెలుగు తేజాల నుండి కాస్త గ్రహించమని, పాటించమని మనవి. తెలుగువీరులు ఇకనైనా తిట్ల దండకాలు ఆపి ప్రజలకు పనికొచ్చే మాటలు మాట్లాడతారని కోరుకుందాం.

/ రచయిత సెల్ : 9849753298 /

★



ఎంతసేపూ సభల్లో, సమావేశాల్లో ఇతరులను మొదట తిట్టి ఆ తరువాత సమయం మిగిలితే తామేమి చేస్తామో చెబుతున్నారు కాని... అసలు ప్రజలకు తామేమి చేస్తాము, నిజంగా వారి జీవితాల్లో ఎలా వెలుగులు నింపాలి అన్న ఆలోచన రాదు. తమ, తమ కుటుంబ, తమ పార్టీల్లో వెలుగులు నింపడమే ప్రధానం అని తెలిసిపోతూనే ఉంటుంది. ఇంతకు ముందు పాలించినోళ్ళు సరిగా ఉద్యోగాలివ్వలేదు. మేము ఉద్యోగావకాశాలను బాగా కల్పిస్తామని చెబుతారు. ఉద్యోగం ఇవ్వడానికి, ఉద్యోగావకాశం కల్పించడానికి తేడా దండిగానే ఉంది. మనం జాగ్రత్తగా వింటుండాలి వీళ్ళ మాటలు. మొదట వాళ్ళు చేయలేదని చెప్పి మరీ తామేం చేస్తామో చెబుతారు. పైకలా చెప్పినా మొదటిదే ముఖ్యం ఓట్లు అటుపక్క పోకుండా చూసుకోవడానికి.

జనవాక్యం

వేధింపులు ఆగేదెన్నడు?

పని ప్రదేశంలో మహిళలు అనేక రకాల వేధింపులకు గురవుతున్నారు. ఇటీవల అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ) విడుదల చేసిన వృత్తిపరమైన రక్షణ, ఆరోగ్యం నివేదిక పని ప్రదేశంలో మహిళలు ఎదుర్కొంటున్న హింస, వేధింపులను ఎత్తిచూపింది. ఉపాధిలో ఉన్న ప్రతి ఐదుగురిలో ఒకరు హింస, వేధింపులకు గురవుతున్నట్లు తెలిపింది. ప్రయాణాలు, పర్యటనలు, ఈవెంట్లు, డిజిటల్ కమ్యూనికేషన్, సామాజిక కార్యకలాపాలు, ఐ.టి ఆధారిత కార్యాలయాల సంబంధిత రంగాలలో ఈ సమస్య ఉందని నొక్కి చెప్పింది. పని ప్రదేశంలో...మౌఖిక, దృశ్య, శారీరక వేధింపులు మొత్తం సంస్థకు హానికరమైన ప్రభావాలను కలిగించే తీవ్రమైన సమస్య. కార్యాలయంలో శారీరక వేధింపులు ఉద్యోగులపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతాయి. ఇది ప్రతికూలమైన పని వాతావరణాన్ని సృష్టించి నైతికత తగ్గడానికి దారితీయడమే కాకుండా ఉద్యోగులలో అధిక స్థాయి ఒత్తిడి, ఆందోళనకు దారితీస్తుంది. శారీరక వేధింపులు ఉత్పాదకత తగ్గడానికి దారితీయవచ్చు. దీర్ఘకాలిక శారీరక లేదా మానసిక నష్టానికి కూడా దారితీయవచ్చు. సంస్థలు లైంగిక వేధింపులను తీవ్రంగా పరిగణించడం, వాటిని తగిన విధంగా పరిష్కరించడానికి విధానాలను కలిగి ఉండటం చాలా ముఖ్యం.

– జనక మోహనరావు దుంగ,
అధ్యాపకుడు, శ్రీకాకుళం.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

ఆ ఆరు రాష్ట్రాలు కష్టమే

- కర్ణాటక, జార్ఖండ్‌కు కాంగ్రెస్‌కు పట్టు
- పశ్చిమ బెంగాల్, ఒడిశాలో ప్రాంతీయ పార్టీల సర్కార్లు
- మహారాష్ట్ర, బీహార్‌లో అధికారమున్నా.. బలహీనంగా బిజెపి
- 2019తో పోలిస్తే మారిన రాజకీయ పరిస్థితులు

న్యూఢిల్లీ : దేశంలో ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో పలు ప్రధాన రాజకీయ పార్టీల మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా, కేంద్రంలో అధికారంలోకి రావటం కోసం రెండు ప్రధాన జాతీయ పార్టీలైన కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా ఫోరం, అధికార బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ పోటీ పడుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏకంగా లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఎకు 'అబ్ కీ బార్ చార్ సౌ పార్' అంటూ నినదాలు హోరెత్తిస్తున్నారు. బిజెపికే 370కి పైగా సీట్లను వస్తాయంటూ గొప్పలు వల్లె వేస్తున్నారు. అయితే, మోడీ, బిజెపి శ్రేణులు అనుకుంటున్నట్టుగా క్షేత్రస్థాయిలో పరిస్థితులు లేవని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. 'ఇండియా' ఫోరం ఏర్పాటుతో అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు బలపడ్డాయని వారంటున్నారు. పదేళ్ల పాలనలో బిజెపి ప్రజలకు చేకూర్చిన ప్రయోజనాలేమీ లేవని, ధరాఘాతం, నిరుద్యోగం వంటి సమస్యల నేపథ్యంలో మోడీ సర్కార్‌పై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అందువల్ల మోడీ నినాదం పగటి పూట కలగా మిగిలిపోతుందని వారంటున్నారు. ప్రీపోల్ సర్వే ఫలితాలకు భిన్నంగా.. 2004 లోక్‌సభ ఎన్నికల నాటి పరిస్థితులు రిపీట్ అయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని చెబుతున్నారు.

కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత, అవినీతి ఆరోపణలు, కేంద్రంలో కొత్త ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకోవటంతో 2014 ఎన్నికల్లో మోడీ నేతృత్వంలోని బిజెపి గతంలో ఎన్నడూ లేనంత మెజారిటీ సీట్లను సొంతం చేసుకొని అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ఉన్న సమయం లోనే బిజెపి 2014 ఎన్నికల్లో 282 సీట్లు, 2019 ఎన్నికల్లో 303 స్థానాల్లో విజయం సాధించిందనీ, ఈ సారి ఎన్నికల్లో మాత్రం మోడీ సర్కారుపై తీవ్ర వ్యతిరేకత ఉన్నందున 'చార్ సౌ పార్' అనేది కాషాయపార్టీకి సాధ్యం కాదని అంటున్నారు.

ఆరు రాష్ట్రాల్లో 193 లోక్‌సభ స్థానాలు

మోడీ చేస్తున్న చార్ సౌ పార్ నినాదానికి మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, బీహార్, కర్నాటక, జార్ఖండ్, ఒడిషా రాష్ట్రాలు కొరకరాని కొయ్యగా మారాయని చెప్తున్నారు. ఈ ఆరు రాష్ట్రాల్లో మొత్తం 193 ఎంపీ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ ప్రతిపక్ష పార్టీలు సైతం చాలా బలంగా ఉన్నాయి. మహారాష్ట్ర, బీహార్ రాష్ట్రాల్లో ఎన్‌డిఎ కూటముల్లే అధికారంలో ఉన్నా.. బిజెపి వ్యక్తి మాత్రం ముఖ్యమంత్రి స్థానంలో లేరు. ఈ రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో సహా అక్కడి స్థానిక పార్టీల నుంచి బిజెపికి తీవ్ర పోటీ ఎదురు కానున్నదని రాజకీయ, ఎన్నికల విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పశ్చిమ బెంగాల్ తృణమూల్ కాంగ్రెస్, ఒడిశాలో నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజెడి వంటి ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్లో రెండు ప్రాంతీయ పార్టీలకు బలం బాగానే ఉన్నది. కర్నాటకలో కాంగ్రెస్, జార్ఖండ్‌లో జెఎంఎం-కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాలున్నాయి. ఇక్కడా పోటీ తీవ్రంగానే ఉంటుంది.

గతంలో బిజెపిని గట్టెక్కింది ఆ 12 రాష్ట్రాలే

2019 లోక్‌సభ ఎన్నికల్లో 'పుల్వామా' ఉగ్రదాడులు, బాలాకోట్ సర్జికల్ స్ట్రైక్ అంశాలు బిజెపికి అనుకూలంగా మారాయి. ఈ అంశాలు ప్రజల్లో తీవ్ర భావోద్వేగాన్ని రగిల్చాయి. 2014 ఎన్నికలతో పోలిస్తే ఓటింగ్ శాతాన్ని పెంచుకున్న బిజెపి మరో 21 సీట్లకు ఎగబాకి 303కు చేరింది. బీహార్, మధ్యప్రదేశ్, కర్నాటక, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, యూపీ, ఛత్తీస్‌గఢ్, హర్యానా, అసోం, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ వంటి 12 రాష్ట్రాలలో ఉన్న మొత్తం 320 సీట్లలో దాదాపు 278 సీట్లను గెలుచుకున్నది. అయితే, మిగిలిన 25 సీట్లను ఇతర రాష్ట్రాలలో అతి కష్టం మీద గెలిచింది. ఈ సారి ఎన్నికల్లో మాత్రం ఈ 12 రాష్ట్రాలలోనూ బిజెపికి వ్యతిరేకంగా పరిస్థితులు ఏర్పడ్డాయనీ, ఇక్కడ నుంచి ఎంపీ సీట్లు గెలవటం కాషాయపార్టీకి అంత సులువేం కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

అన్ని తరగతుల్లోనూ వ్యతిరేకత

2019 ఎన్నికల్లో 224 స్థానాల్లో బిజెపి 50 శాతానికి పైగా ఓట్లను సాధించింది. ఈ 224 సీట్లలో ఎక్కువ భాగం కూడా బిజెపికి బలం ఉన్న పై 12 రాష్ట్రాల నుంచి వచ్చాయి. కానీ ఇప్పుడు 'ఇండియా' ఫోరం ఏర్పడింది. పుల్వామా లాంటి రెచ్చగొట్టే భావోద్వేగ అంశాలు ఈ సారి లేవు.

పైగా బిజెపి మీద ప్రజలు, యువత, మహిళ, మైనారిటీలు, దళితులు, కార్మికులు, రైతులకు తీవ్ర కోపమున్నదనీ, కాషాయ పార్టీ ప్రభుత్వంపై ఈ వ్యతిరేకత కారణంగా మోడీ 'చార్ సౌ పార్' లక్ష్యానికి గండి పడే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని విశ్లేషకులు చెప్తున్నారు. ఒకవేళ 50 శాతానికి పైగా ఓట్లు వచ్చిన ఆ 224 స్థానాలనే ఈ సారి కూడా బిజెపి గెలిచిందనుకున్నా.. తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉన్న, క్షేత్రస్థాయిలో బలం లేని మిగతా రాష్ట్రాల నుంచి ఆ పార్టీ 370కి కావాల్సిన మిగిలిన సీట్లను సాధించడం ఎలా సాధ్యమని ప్రశ్నిస్తున్నారు.

'దక్షిణాది'లో అందని ద్రాక్షే

ముందుగా చెప్పిన ఆరు రాష్ట్రాల్లోని నాలుగు రాష్ట్రాలు కర్నాటక, బీహార్, మహారాష్ట్ర, జార్ఖండ్‌లో కొత్త రాజకీయ సవాళ్లు ఏర్పడ్డాయి. మిగిలిన రెండు రాష్ట్రాలు పశ్చిమ బెంగాల్, ఒడిశాలో ఇప్పటికే మోడీకి వివిధ స్థాయిలలో ప్రతిఘటనను అందించాయని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. దక్షిణాదిన ఉన్న తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళలోని దాదాపు 100 సీట్లు బిజెపికి అందని ద్రాక్ష వంటివేనని చెప్తున్నారు. కనీసం 2019లో వచ్చిన 303 సీట్లనైనా దాటడానికి ముందుగా పేర్కొన్న ఆరు రాష్ట్రాల నుంచి మరో 100 లేదా అంతకంటే ఎక్కువ స్థానాలను బిజెపి గెలవాల్సిన అవసరం ఉంటుంది. ఆ ఎన్నికల్లో బిజెపి 102 సీట్లను ఈ ఆరు రాష్ట్రాల నుండి కైవసం చేసుకున్న కారణంగానే 303 కు చేరుకోగలిగింది.

మహారాష్ట్ర, బీహార్‌లో..బిజెపికి బలమైన మిత్రపక్షాలుగా ఉన్న పార్టీలు చాలా బలహీనంగా ఉన్నాయి. శివసేన విడిపోయింది. రాజకీయ స్థిరత్వం లేని నితీశ్ నేతృత్వంలోని జెడియు.. బీహార్‌లో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. నితీశ్‌ను బిజెపి మళ్లీ అక్కున చేర్చుకోవటం కూడా పెద్ద మైనస్‌గా మారనుందని విశ్లేషకులు చెప్తున్నారు. కర్నాటక, జార్ఖండ్‌లలో అధికారంలో ఉన్న కాంగ్రెస్.. దాని మిత్రపక్షాలతో రెట్టించిన ఉత్సాహంతో ఉన్నదని అంటున్నారు.

వయనాడ్‌లో రాహుల్ ఓటమి ఖాయం

- జోస్యం చెప్పిన మోడీ

ముంబయి : కేరళలోని వయనాడ్‌లో రాహుల్ గాంధీ ఓడిపోవడం ఖాయమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జోస్యం చెప్పారు. ఈ నెల 26 తర్వాత 'యువరాజు' ఎక్కడికి వెళ్తారోనని ఆయన ఎద్దేవా చేశారు. మహారాష్ట్రలోని నాందేడ్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో మోడీ ప్రసంగించారు. తొలి దశలో ఎన్‌డిఎకు ఏకపక్షంగా ఓట్లు పడినట్టు తెలుస్తోందని ఆయన అన్నారు. 'అమేథీలో ఓడిపోయిన కాంగ్రెస్ యువరాజు.. ఇప్పుడు వయనాడ్‌లోనూ ఓడిపోనున్నారు. ఈ నెల 26 (వయనాడ్ పోలింగ్ తేదీ) తర్వాత సురక్షిత స్థానం కోసం ఆయన వెతుక్కోవాల్సి ఉంటుంది' అని మోడీ అన్నారు. కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీపైనా మోడీ పరోక్ష విమర్శలు చేశారు. 'ఇండియా' ఫోరంలో కొందరు నేతలు లోక్‌సభను వదిలి, రాజ్యసభకు వెళ్లిపోతున్నారని సోనియాపై పరోక్ష వ్యాఖ్యలు చేశారు.

మోడీది అవినీతి పాఠశాల : రాహుల్

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో 'అవినీతి పాఠశాల'ను నడుపుతున్నారని, 'ఇండియా' ఫోరం అధికారంలోకి వస్తే ఆ పాఠశాలకు తాళం పడుతుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. బిజెపి నేతలకు అవినీతి పాఠాలను మోడీ చక్కగా బోధిస్తున్నారని శనివారం సామాజిక మాధ్యమాల్లో రాహుల్ పేర్కొన్నారు. అవినీతి పాఠశాలలో 'విరాళాల వ్యాపారం' అనే పాఠాన్ని స్వయంగా మోడీనే బోధిస్తున్నారని రాహుల్ ఎద్దేవా చేశారు. కంపెనీలపై సోదాలు నిర్వహించి విరాళాలు ఎలా సేకరించాలి? విరాళాలు తీసుకున్న అనంతరం ఒప్పందాల పంపిణీ ఎలా చేయాలి? అనే అంశాలనూ చక్కగా వివరించగలరని ఎన్నికల బాండ్ల వ్యవహారాన్ని గుర్తు చేసేలా రాహుల్ అభివర్ణించారు. అవినీతిపరుల నేర మరకలను వాషింగ్ మెషీన్‌లా బిజెపి కడిగేస్తోందంటూ తప్పుబట్టారు. ఏజెన్సీలను రికవరీ ఏజెంట్లుగా మార్చి 'జైలు - బెయిల్' ఆటను ఆడుతోందని ఆయన విమర్శించారు.

మొరాదాబాద్ బిజెపి అభ్యర్థి మృతి

లక్నో: యుపిలోని మొరాదాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన బిజెపి అభ్యర్థి కున్వార్ సర్వేష్ కుమార్ (72) శనివారం చనిపోయారు. తొలి విడతలో భాగంగా శుక్రవారం ఈ నియోజకవర్గానికి పోలింగ్ నిర్వహించారు. మొత్తం 12 మంది అభ్యర్థులు బరిలో ఎన్నికల ఉన్నారు. గొంతుకు సంబంధించి సమస్యతో బాధపడుతున్న ఆయన శుక్రవారం ఎయిమ్స్‌కు వెళ్లి ఆపరేషన్ చేయించుకున్నారు. 2014 నుండి 2019 వరకు మొరాదాబాద్ ఎంపీగా ఉన్న ఆయన 2019 లోక్‌సభ ఎన్నికల్లో సమాజ్‌వాది పార్టీ అభ్యర్థి చేతిలో ఓడిపోయాడు.

పోలీసుల బస్సు బోల్తా

- 21 మందికి గాయాలు

భోపాల్: పోలింగ్ విధుల్లో పాల్గొనేందుకు వెళ్లిన పోలీసుల బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 21 మంది గాయపడ్డారు. వీరిలో 8 మంది పోలీస్ సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. మధ్యప్రదేశ్‌లోని బేతుల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం తెల్లవారుజామున 4 గంటలకు భోపాల్-బేతుల్ హైవేలోని బరేతా ఘాట్ సమీపంలో లారీని తప్పించే క్రమంలో ఆ బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బస్సులోని 40 మంది పోలీస్ సిబ్బందిలో 21 మంది గాయపడ్డారు. తీవ్ర గాయాలైన 8 మంది బెతుల్‌లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మిగిలినవారికి షాపూర్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చైనా నుంచి పెరిగిన దిగుమతులు

న్యూఢిల్లీ : చైనా వ్యతిరేక ప్రచారాన్ని ఆరెస్సెస్, బిజెపిలు అదే పనిగా సాగిస్తున్నప్ప తరుణంలోనే ఆ దేశం నుంచి భారత్ చేసుకున్న దిగుమతులు 21 శాతం మేర పెరిగాయి. భారత్‌తో చైనా వాణిజ్య మిగులు పది వేల కోట్ల డాలర్లకు పెరిగింది. సరిహద్దు వివాదంపై ఉద్రిక్తతలు రాజేయడం, చైనా ఉత్పత్తులకు వ్యతిరేకంగా బిజెపి, ఆరెస్సెస్, దాని అధీనంలోని గోడీ మీడియా అలుపు లేకుండా ప్రచారం చేస్తుంటాయి. ఇంకోవైపు భారత ప్రభుత్వం చైనా నుంచి దిగుమతులపై అంతకంతకూ అధికంగా ఆధారపడుతున్న పరిస్థితి. వాణిజ్య పొరుగు దేశమైన చైనా నుంచి భారత్ దిగుమతులు అమాంతం పెరగడమే ఇందుకు నిదర్శనం. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24)లో చైనా నుంచి భారత్ 101.75 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.50 లక్షల కోట్లు) విలువ చేసే దిగుమతులు చేసుకుందని కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఇంతక్రితం ఏడాదితో పోల్చితే 3.29 శాతం పెరిగాయి. చైనా నుంచి ఇతర ప్రపంచ దేశాల దిగుమతులు క్షీణించగా.. భారత్ దిగుమతులు పెరగడం గమనార్హం. ఆ దేశానికి భారత్ ఎగుమతులు 8.07 శాతం పెరిగి కేవలం 16.67 బిలియన్ డాలర్లు (రూ.1.38 లక్షల కోట్లు)గా నమోదయ్యాయి. ఎగుమతులు తక్కువగా ఉండి.. దిగుమతులు పెరగడంతో భారత్‌కు పది వేల కోట్ల డాలర్లకు పైగా వాణిజ్య లోటు నమోదైంది. 2023 కేలండరు సంవత్సరంలో భారత్ నుంచి చైనా దిగుమతులు 5.5 శాతం తగ్గాయి. భారత్ నుంచి చైనాకు ఎగుమతి అవుతున్న వాటిలో ప్రధానంగా ముడి ఇనుప ఖనిజం, పత్తి నూలు, క్వార్ట్జ్, ముడి అల్యూమినియం ఉత్పత్తులు ఉంటాయి. చైనా నుంచి భారత్ దిగుమతి చేసుకున్న వాటిలో వివిధ రకాల మెషినరీలు, ప్లాస్టిక్, రసాయనాలు, ఉక్కు, స్టీల్ ఉత్పత్తులు, ఎరువులు మొదలైనవి వున్నాయి.

మహానదిలో పడవ బోల్తా ఏడుగురు మృతి

- రాష్ట్రపతి ముర్ము సంతాపం

ఒడిశా : ఒడిశాలోని ఝార్సుగూడ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. సుమారు 50 మంది ప్రయాణిస్తున్న ఓ పడవ ఆకస్మాత్తుగా మహానదిలో బోల్తా పడటంతో ఏడుగురు చనిపోయారు. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ ఘటనలో ముగ్గురు పిల్లలతో సహా ఏడుగురు గల్లంతయ్యారు. శుక్రవారం రాత్రి పొద్దుపోయే దాకా చేపట్టిన గాలింపు చర్యల్లో నలుగురి మృతదేహాలు వెలికితీశారు.

ఆ తర్వాత గాలింపు చర్యలకు ఆటకం ఏర్పడటంతో శనివారం ఉదయం నుంచి ఒడిఆర్ఎఎఫ్ బందాలు గల్లంతైనవారికోసం గాలించాయి. మరో నలుగురి మృతదేహాలు వెలికితీసినట్లు జిల్లా కలెక్టర్ కార్తికేయ గోయల్ చెప్పారు. ఈ ప్రమాద ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ బాధిత కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారం అందజేస్తామని ప్రకటించారు.

పీపుల్స్ ఆర్మీలో సమాచార సహాయక దళం

- సైబర్ దాడులను ఎదుర్కొనేందుకు ఐఎస్ఎఫ్ ఏర్పాటు

సమాచార సహాయ దళాన్ని (ఐఎస్ఎఫ్) ప్రారంభిస్తున్న చైనా అధ్యక్షులు జిన్‌పింగ్

బీజింగ్ : అత్యాధునిక సాంకేతిక పద్ధతులను ఇమడ్చుకోవడంలో దూసుకుపోతున్న చైనా సైబర్ దాడులను ఎదుర్కోవడంలోనూ ముందడుగు వేసింది. చైనా సైన్యంలో సమాచార సహాయక దళం (ఇన్ఫర్మేషన్ సపోర్ట్ ఫోర్స్ - ఐఎస్ఎఫ్) పేరిట ఒక కొత్త విభాగాన్ని ప్రారంభించారు. సైబర్ యుద్ధాలను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండేందుకు ఈ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు చైనా అధ్యక్షులు జిన్‌పింగ్ తెలిపారు. ఐఎస్ఎఫ్ ప్రారంభోత్సవ వేడుకలో ఆయన ప్రసంగిస్తూ 'ప్రపంచంలోనే అతి పెద్ద సైన్యమైన పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి వ్యూహాత్మకంగానే కాకుండా కీలక స్తంభంగా ఐఎస్ఎఫ్ నిలవనుంది' అని ఆయన అన్నారు. చైనా సైన్యంలో అత్యున్నత కమాండ్ అయిన సెంట్రల్ మిలిటరీ కమిషన్ (సిఎంసి) అధిపతిగా, అధికార కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (సిపిసి) అధినేతగా, చైనా అధ్యక్షులుగా జిన్‌పింగ్ వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఐఎస్ఎఫ్‌ను ఏర్పాటుచేయాలన్న ప్రధాన నిర్ణయాన్ని బలమైన సైన్యాన్ని తయారుచేసుకోవాల్సిన అవసరాన్ని దష్టిలో ఉంచుకుని సిపిసి, సిఎంసి నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. రాజకీయ, సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు 2015లో చైనా వ్యూహాత్మక సహాయక దళం (ఎస్ఎస్ఎఫ్) ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

పాకిస్తాన్‌లో భారీ వర్షాలు

- ఇప్పటికి 87మంది మృతి

పెషావర్‌లో భారీ వర్షాలకు ప్రజల అవస్థలు

పాకిస్తాన్ : పాకిస్తాన్‌లో భారీ వర్షాలకు ఇప్పటికి 87 మంది మృతి చెందారు. గత వారం రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తోన్న వర్షాలకు వరదలొచ్చాయి. పలుచోట్ల ఇండ్లు కూలాయి. పిడుగులుపడ్డాయి. ఈ ఘటనల్లో 87 మంది మృతి చెందగా, 82 మంది గాయపడ్డారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డిఎంఎ) ఈ వివరాలను మీడియాకు అందించింది. ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఇప్పటికీ వర్షం కురుస్తూనే ఉంది.

ప్రావిన్స్‌లో అత్యధిక ప్రాణ నష్టం...

జిన్హువా వార్తా సంస్థ నివేదిక ప్రకారం.. వర్షాల కారణంగా పాకిస్తాన్ దేశవ్యాప్తంగా 2,715 ఇళ్లు పాక్షికంగాను, పూర్తిగా దెబ్బతిన్నాయి. పాకిస్తాన్‌లోని వాయువ్య ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లో వరదల కారణంగా ... అత్యధిక ప్రాణనష్టం సంభవించినట్లు ఎన్‌డీఎంఏ తెలిపింది. ఈ ప్రాంతంలో కుండపోత వర్షాల కారణంగా 36 మంది ప్రాణాలు కోల్పోగా, 53 మంది గాయపడ్డారు. తూర్పు పంజాబ్ ప్రావిన్స్‌లో 25 మరణాలు నమోదయ్యాయి. ఎనిమిది మంది గాయపడినట్లు సమాచారం.

నైరుతి బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో మొత్తం 15 మంది మృతి చెందారు. 10 మంది గాయపడ్డారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారీ వర్షాల కారణంగా 11 మంది మతి చెందారు. మరో 11 మంది గాయపడ్డారని ఎన్ఎండీఏ తెలిపింది. వర్షాల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టంపై పాకిస్తాన్ ప్రధాని షాబాజ్ షరీఫ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ తన అంచనా నివేదికలో ఏప్రిల్ 22 వరకు వర్షాలు కొనసాగుతాయని పేర్కొంది. వర్షాల కారణంగా దేశంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని కూడా హెచ్చరిక జారీ చేసింది.

బిజెపిలోకి ఫిరాయించిన వాయనాడ్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి

వాయనాడ్: కేరళలోని వయనాడ్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పిఎం సుధాకరన్ శనివారం బిజెపిలోకి ఫిరాయించారు. బిజెపి వాయనాడ్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాలవ్యాల్ నుంచి ఆయన బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. వాయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై ఆయన విమర్శలు చేశారు. రాహుల్ జిల్లా నేతలకు అందుబాటులో ఎప్పుడూ లేరని, అయన కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన స్థితి ఉందని సుధాకరన్ విమర్శించారు.

అడవులను కాపాడాల్సిందే

- సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : పర్యావరణ పరిరక్షణ, అడవులు, వన్యప్రాణుల రక్షణకు ఉద్దేశించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 48(ఏ)కు పౌరుల జీవించే హక్కుతో ప్రత్యక్ష సంబంధం ఉందని సుప్రీంకోర్టు తెలిపింది. దేశాన్ని, ప్రపంచాన్ని వాతావరణ మార్పుల దుష్ప్రభావాల నుంచి కాపాడేందుకు ప్రభుత్వాలు అడవులను రక్షించాలని స్పష్టం చేసింది. తెలంగాణలోని వరంగల్ జిల్లాలో ఉన్న కొంపల్లి గ్రామంలో 1980 నుంచి అటవీ భూమిని సొంత భూమిగా మార్చుకొనేందుకు ప్రయత్నిస్తున్న అబ్దుల్ ఖాసిం అనే వ్యక్తితో కలసి అధికారులు కుమ్మక్కు కావడంపై మండిపడింది. ఈ విషయంలో విరుద్ధమైన వైఖరి తీసుకున్నందుకు తెలంగాణ ప్రభుత్వానికి రూ. 5 లక్షల జరిమానా విధించింది. ఈ మేరకు జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది.

కేరళలోని పథనంథిట్టలో ఎల్‌డిఎఫ్ అభ్యర్థులకు మద్దతుగా జరిగిన ఎన్నికల సభలో ప్రసంగిస్తున్న సీతారాం ఏచూరి

బిజెపిని వదిలేసి మమ్మల్ని టార్గెట్ చేస్తారా?

- కేరళలో కాంగ్రెస్ తీరుపై ఏచూరి

తిరువనంతపురం : కేరళలో పరోక్షంగా బిజెపికి సహకరిస్తూ వామపక్ష ప్రజాతంత్ర సంఘటన (ఎల్‌డిఎఫ్)ను, అందునా ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను కాంగ్రెస్ వ్యక్తిగతంగా టార్గెట్‌గా చేసుకోవడం సరికాదని సిపిఎం ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు.. కేరళలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన శనివారం అలప్పుజలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బిజెపిని ఓడించే ప్రధాన లక్ష్యంతో కాంగ్రెస్, సిపిఎం ఇతర ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా 'ఇండియా' బ్లాక్‌ను ఏర్పాటు చేసిన సంగతిని ఈ సందర్భంగా ఏచూరి గుర్తు చేశారు. అయితే కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) మాత్రం తన మొదటి టార్గెట్‌గా ఎల్‌డిఎఫ్‌ను చేసుకుందని విమర్శించారు. కాషాయ పార్టీని విడిచిపెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై వ్యక్తిగతంగా దాడి చేస్తున్నారని, ఇది విస్మయకరమని ఏచూరి అన్నారు.

కొత్త కాంగ్రెస్‌గా బిజెపి

కేరళలో యుడిఎఫ్ నుంచి, అలాగే కాంగ్రెస్ నుంచి చాలా మంది నాయకులు బిజెపి పంచన చేరుతున్నారని ఏచూరి అన్నారు. దేశమంతటా ఈ ధోరణి ఉందని, ఇప్పుడు బిజెపిని 'కొత్త కాంగ్రెస్'గా పిలుస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ నుండి ఫిరాయించిన పలువురు నేతలను బిజెపి లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిపిందని ఏచూరి పేర్కొన్నారు. ఈ విషయాన్ని అయినా గమనించి ఇప్పటికైనా కాంగ్రెస్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని, తన ప్రధాన లక్ష్యాన్ని గుర్తించాలని ఏచూరి హితవు పలికారు. 'కాంగ్రెస్ కూడా బిజెపి ప్రధాన లక్ష్యమైతే..అందరం కలిసి దానిని ఓడిద్దాం. కానీ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం ఎల్‌డిఎఫ్, కేరళ ముఖ్యమంత్రి అయితే దానివల్ల బిజెపికి కాంగ్రెస్ మేలు చేసినట్లే అవుతుంది. ఇదేనా కాంగ్రెస్ చేయాలనుకున్న పోరాటం. ఇది చాలా విస్మయకరం' అని ఏచూరి తప్పుబట్టారు.

రాహుల్‌కు ఆ విజ్ఞత కూడా లేదు..

పార్లమెంటు నుంచి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని సస్పెండ్ చేసినప్పుడు ఆయన సస్పెన్షన్‌ను ఖండించిన మొదటి వ్యక్తి కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కనీసం రాహుల్‌కు ఆ విజ్ఞత కూడా లేదా అని ఏచూరి ప్రశ్నించారు 'ఢిల్లీ, జార్ఖండ్ ముఖ్యమంత్రులను అరెస్టు చేసినప్పుడు కేరళ సిఎంను ఎందుకు మినహాయించారని బిజెపిని రాహుల్ ప్రశ్నిస్తున్నారు? దీనర్థం ఏమిటి? యుడిఎఫ్‌కు చేవ ఉంటే ఎల్‌డిఎఫ్ విధానాలపై సహేతుక విమర్శలు చేయవచ్చు. కానీ ఇదేమిటి? ముఖ్యమంత్రిని వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం దుర్మార్గం. ముఖ్యమంత్రి విజయన్ కానీ, కేరళ వామపక్ష నాయకులు కానీ మహారాష్ట్ర, జమ్ముకాశ్మీర్‌లో అరెస్టులకు భయపడి బిజెపిలో చేరిన కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రులు లాంటి వారు కారని, ప్రజాపక్షాన నిలిచే సైద్ధాంతిక పోరాటశక్తులని ఏచూరి తెలిపారు. బిజెపికి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటంలో సిపిఎం నాయకత్వ పాత్ర పోషిస్తోందని, అందువల్ల బిజెపిని వదిలేసి ముఖ్యమంత్రి విజయన్‌ను లక్ష్యంగా ఎంచుకున్న కాంగ్రెస్ నేతృత్వ యుడిఎఫ్‌కు ఈ ఎన్నికల్లో పరాభవం తప్పదని ఆయన చెప్పారు. కేరళలో 2004 నాటి ఎన్నికల్లో 20 లోక్‌సభ స్థానాలకు 18 స్థానాలను ఎల్‌డిఎఫ్ కైవసం చేసుకుందని, ఈ దఫా కంటే అవే ఫలితాలు పునరావృతమవుతాయని ఏచూరి తెలిపారు.

ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదం

దేశంలో ఎన్నడూ లేనంతగా ప్రజాస్వామ్యం ప్రమాదాన్ని ఎదుర్కొంటోందని ఏచూరి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలు భారత భవిష్యత్‌కు ఎంతో కీలకమని ఆయన అన్నారు. 'బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం మారిపోతుంది. అసహన ఫాసిస్టు హిందూత్వ దేశంగా భారత్ మారిపోతుంది. భారతదేశాన్ని లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా పరిరక్షించాలని కోరుకునే వాళ్లంతా బిజెపిని అధికారంలోకి మళ్లీ రానీయకుండా చూడాలి. ఇందుకోసం ఐక్యంగా కృషి చేసి బిజెపిని, దాని మద్దతుదారులను ఓడించితీరాలి' అని ఏచూరి పిలుపునిచ్చారు.

శక్తి తక్కువే..కానీ చిత్తశుద్ధి మెండు

వామపక్షాలు తక్కువ పోటీ స్థానాల్లో పోటీ చేస్తున్నాయి కదా బిజెపిని ఎలా ఎదుర్కొంటారు అన్న ప్రశ్నకు ఏచూరి బదులిస్తూ 'మేము తక్కువ స్థానాల్లో పోటీ చేస్తున్నా..బిజెపిని ఓడించాలన్న చిత్తశుద్ధి మెండుగా ఉంది' అని అన్నారు. 'సిపిఎం 60 స్థానాల్లో పోటీ చేస్తోంది. వామపక్షాలన్నీ కలిసి 100 లోపు స్థానాల్లో అభ్యర్థులను బరిలో దింపాయి. దేశాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడటంలో మాకు చిత్తశుద్ధి ఉంది. బిజెపికి వ్యతిరేకంగా నిలబడిన పార్టీల మధ్య పోటీ తగ్గించేందుకు కృషి చేస్తున్నాం.మా రాజకీయ పరిపక్వతకు ఇది నిదర్శనం' అని ఏచూరి పేర్కొన్నారు. కాగా లోక్‌సభ ఎన్నికల తొలి దశ పోలింగ్‌లో త్రిపురలో భారీగా రిగ్గింగ్ జరిగిందని, ఇది ఆందోళనకరమని ఏచూరి తెలిపారు.

బీహార్‌లోని భాగల్‌పుర్‌లో 'ఇండియా' అభ్యర్థులకు మద్దతుగా జరిగిన ప్రచార సభలో కాంగ్రెస్ నేత రాహుల్‌తో కలిసి అభివాదం చేస్తున్న ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్

'తొలి దశలోనే బిజెపి బోల్తా

- ఆర్ఎల్‌డి నేత తేజస్వీ యాదవ్

పాట్నా : సార్వత్రిక ఎన్నికల సమరాంగణంలో బిజెపి తొలి దశలోనే బోల్తా పడిందని రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్‌జెడి) నేత తేజస్వీ యాదవ్ అన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపి చేస్తున్న 'అబ్ కీ బార్ 400 పార్' (మరోసారి 400 పైగా) నినాదాన్ని ఆయన ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల తొలిదశ పోలింగ్‌పై శనివారం తేజస్వీ యాదవ్ మీడియాతో మాట్లాడారు. తొలి విడతలోనే బిజెపి 'అబ్ కీ బార్ చార్ సౌ పార్' సినిమా భారీ పరాజయాన్ని మూటగట్టుకుందన్నారు. 'తొలి విడతలో బీహార్‌లో జరిగిన నాలుగు సీట్లల్లో మహా ఘట్బంధన్ కూటమి ఘన విజయం సాధిస్తుంది. బ్లాకుల వారిగా నిర్వహించిన సమావేశాల ద్వారా అభిప్రాయాలు, నివేదికలు సేకరించాం. అన్ని నివేదికలు సైతం కూటమికే విజయావకాశాలు ఉన్నట్లు తెలిపాయి. బిజెపి'400 పార్' సినిమా మొదటి రోజే ఫ్లాప్ అయింది. బీహార్ ప్రజలు చైతన్యం కలవారు. ఈ సారి బిహార్ ప్రజలు బిజెపికి బుద్ధి చెబుతారు' అని ఆయన అన్నారు.

తొలి విడత పోలింగ్‌లో అసలు బలమైన పోటీనే లేదని, బీహార్‌లో బిజెపికి దిమ్మతిరిగేలా ఫలితాలుంటాయని ఆయన చెప్పారు. 'బీహార్ ప్రజలకు బిజెపి చేసిందేమీ లేదు. 2014, 2019లో ప్రధాన మోడీ ఇచ్చిన హామీలు నీటి మీద రాతలయ్యాయి. ఆయనవన్నీ నకిలీ హామీలు, గ్యారంటీలు. వీటితో బీహార్ ప్రజలు విసిగిపోయారు' అని తేజస్వీ పేర్కొన్నారు.

మహా ఘట్బంధన్, ఇండియా ఫోరం కలిసి పోటీ చేస్తున్నాయని, తమ రాష్ట్రంలో నిరుద్యోగం ప్రధాన సమస్యగా ఉందని, అలాగే ద్రవ్యోల్బణం, పేదరికం, పెట్టుబడుల సమస్యలూ ఉన్నాయని చెప్పారు. 'మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామని బిజెపి నేతలంటున్నారు..అయితే రాజ్యాంగాన్ని ధ్వంసం చేద్దాం అనుకునే వాళ్లే ధ్వంసమై పోతారు' అని తేజస్వీ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో తొలి విడతలో 48.88 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. మొదటి దశలో జముయి, నవాడా, గయా, ఔరంగాబాద్ పార్లమెంట్ స్థానాల్లో పోలింగ్ జరిగింది.

మీ కోసం

అల్లం, వెల్లుల్లి ముద్ద చేసేటప్పుడు కొద్దిగా నూనె వేస్తే పేస్టు మెత్తగా వస్తుంది. ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది.

జీవన సౌరభం

వినేందుకు కటువుగా అనిపించినా మీ గురించి వాస్తవాలు చెప్పే వారి సలహాలు తీసుకోవడం మంచిది.

పిల్ల ఎలుక సాహసం!

పాల వ్యాపారం చేసే రంగయ్య ఇంటి నిండా ఎలుకలు ఎక్కువయ్యాయని భార్య పోరు పెడుతుంటే, ఒక పిల్లిని కూడా పెంచడం మొదలు పెట్టాడు. అయితే ఆ పిల్లి ఎలుకలను పట్టుకోకుండా పాలు తాగడం మొదలుపెట్టింది. పిల్లి పాల దగ్గరకి రాకుండా ఉండేందుకు రంగయ్య ఎప్పుడూ ఒక దుడ్డు కర్ర వెంట పట్టుకు తిరుగుతుండేవాడు. ఒకసారి ఎవరూ లేరనుకుని పాలగిన్నె మీద మూత తీయబోతున్న పిల్లిపై, తలుపు మూలన నక్కిఉన్న రంగయ్య దుడ్డు కర్రను విసిరాడు. అప్పటి నుండి పిల్లి పాల జోలికి వెళ్లడం మానేసింది. ఇక అప్పుడు దాని దృష్టి ఎలుకలపై పడింది. కనిపించినదాన్ని కనిపించినట్లు పట్టుకుని తినడం మొదలుపెట్టింది.

ఈ సమస్యకు ఏదైనా పరిష్కారం ఆలోచించాలని ఎలుకలన్నీ సమావేశం ఏర్పాటు చేసుకున్నాయి. తమ సంతతి నశించిపోతుందని గ్రహించిన ఎలుకలన్నీ పిల్లితో ఒక ఒప్పందానికి వచ్చాయి. తమలో ఒక్కరం ప్రతి రాత్రి పిల్లికి ఆహారంగా వస్తామన్నది ఆ ఒప్పందం. రాత్రంతా మెలకువగా లేకుండా సమయానికి కావాల్సిన ఆహారం ముందుకు వస్తుందని పిల్లి తెగ సంతోషపడింది.

ఒప్పందం అయితే చేసుకున్నాయి కానీ ఎలుక సమూహానికి దిగులు పట్టుకుంది. తమకు తామే పిల్లికి ఆహారంగా వెళ్లడం వాటికి ససేమిరా ఇష్టం లేదు. తల్లి ఎలుకలన్నీ ఒక్కపెట్టున బోరున ఏడ్చాయి. అది చూసిన ఓ చిన్ని ఎలుక 'ఈ లోకంలో బతికే హక్కు మాకూ ఉంది. ఆ పిల్లి ఆట నేను కట్టిస్తానమ్మ' అని ప్రతిజ్ఞ చేసింది.

పిల్లికి కనిపించకుండా దాని దినచర్యను బాగా గమనించింది చిన్ని ఎలుక. రంగయ్య దుడ్డుకర్ర పక్కన పెట్టుకొని తిరగడం, పిల్లి అతని వంక భయం భయంగా చూడడం చిన్ని ఎలుకకు అనుమానమొచ్చింది. రంగయ్య కమ్మని నెయ్యి వడ్డించుకుని, వేడివేడి అన్నం తింటుంటే పిల్లి నెయ్యి గిన్నికేసి, పెరుగు ముంత కేసి ఆశగా చూస్తూ, మూతిని నాక్కోవడం గమనించింది.

ఆ క్షణమే చిన్ని ఎలుకకు ఒక ఉపాయం తోచింది. వెంటనే తల్లితో చెప్పింది. ఆ సాయంత్రం రంగయ్య పొలం నుంచి తిరిగి వచ్చి భోజనానికి కూర్చున్నాడు. యథాప్రకారంగా దుడ్డుకర్రని అతని పక్కనే ఉంది. సూరమ్మ వేడివేడి నెయ్యి గిన్ని తీసుకుని వచ్చి పక్కన పెట్టి భర్తకి అన్నం వడ్డించసాగింది.

తల్లికి చెప్పిన ఉపాయం ప్రకారం చిన్ని ఎలుక పరిగెత్తుకొని వచ్చి నెయ్యి గిన్నె అంచుని ఒక్క తోపు తోసి చెంగున దూకి పారిపోయింది. అది చూసి రంగయ్య కోపంతో దుడ్డు కర్ర తీసుకొని ఎలుక పారిపోయిన వేపు విసిరేశాడు. సరిగ్గా ఆక్షణంలోనే ఎలుకను పట్టుకుందామని పిల్లి ఆ వైపు దూకింది. ఆ దుడ్డు కర్ర కాస్తా పిల్లికి తగిలి కుయ్యో మొర్రో అనుకుంటూ వెనక్కితిరిగి చూడకుండా పరుగెత్తింది. ఆ రోజు నుండి పిల్లి ఆ ఇంటి పరిసరాలకు రాలేదు.

ఆ పిల్లి పోయినా రంగయ్య మళ్లీ ఇంకో పిల్లిని తెస్తాడు. కాబట్టి ఆ ఇంటిని వదిలి పొలంలోకి వెళ్లిపోవాలని ఎలుకలన్నీ తీర్మానించుకున్నాయి. ఆ రోజు రాత్రే, పిల్లలతో సహా ఎలుక దంపతులన్నీ పొలాల వైపు సాగిపోయాయి.

- కొత్తపల్లి ఉదయబాబు,
95337 56075.

నేను గీసిన బొమ్మ

జోగ నవ్యశ్రీ,
3వ తరగతి, ఎంపిపిఎస్ గొంపవానిపాలెం,
కె కోటపాడు మండలం,
అనకాపల్లి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ప్రకృతి ఒడిలో జంట ప్రయాణం

వాళ్లిద్దరూ అధ్యాపకులు. ఒకరు వృక్షశాస్త్రం. మరొకరు జంతుశాస్త్రం. ఇద్దరూ కలిస్తే జీవశాస్త్రం. ఇద్దరూ ప్రకృతి ప్రేమికులు. పర్యాటకులు. ఫొటోగ్రాఫర్లు. ఇలా ఆసక్తులూ, అభిరుచులూ ఒక్కటైన దంపతులు. ప్రపంచంలోని అనేక ప్రాంతాలు చుట్టొచ్చారు. ముఖ్యంగా వైల్డ్ ఫొటోగ్రఫీ మీద ఇష్టంతో కెన్యాలోని ప్రసిద్ధ అటవీ ప్రాంతాల్లో తిరిగారు. చాలామంది తమ జీవిత కాలంలో చూడడం తటస్థించని జంతు ప్రపంచాన్ని, వాటి జీవన విధానాన్ని అత్యంత సమీపంలోంచి చూశారు. తమ కెమెరాల్లో భద్రంగా బంధించారు. ఈ అపురూప ఫొటోలతో పుస్తకం ముద్రించి, మన కళ్ల ముందుంచారు.

డాక్టర్ సోమంచి శ్రీనివాసరావు.
డాక్టర్ కంభంపాటి సీత.

దొరికిన జీవితాన్ని, కాలాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు సీతా శ్రీనివాస్ దంపతులు. ఇరువురి అభిరుచులు ఒక్కటే కావడంతో వారి ప్రయాణం నిరంతరాయంగా సాగుతోంది. తమ ఉద్యోగ విరమణ తరువాత విస్తృతంగా పర్యటిస్తూ, తాము చూసిన ప్రకృతి అందాలను కెమెరాల్లో బంధించి, అనుభవాలను అక్షరీకరించి పత్రికల ద్వారా పాఠకులకు పంచుతున్నారు. భిన్న భౌగోళిక పరిస్థితులు, వాతావరణం, సుందర ప్రదేశాలున్న భారత దేశం నలుమూలలా పర్యటించారు. దాదాపు 20 ఇతర దేశాలూ తిరిగారు. తాము చూసిన ప్రతి అందాన్ని నిశ్చల చిత్రం గానో, వీడియోలోనో బంధించారు.

1970 నుంచి వరంగల్ ఫిల్మ్ సొసైటీలో అనేక బాధ్యతలు వహించిన శ్రీనివాసరావు, నాటి తరం కెమెరాలతో ప్రయోగాలు చేశారు. తరువాత వచ్చిన ఆధునిక కెమెరాలతోనూ ఎన్నో ఫొటోలు తీశారు. చెట్లలో, కలపలో ఆయన ప్రత్యేక దృష్టి ఎన్నో అద్భుత దృశ్యాలను ఆవిష్కరించింది. ఆయన రూపొందించిన దారుశిల్పాలు ఎందరి అభినందనలతో అందుకున్నాయి. కాక్టస్ మొక్కల పెంపకంపైనా ఆయనకు ప్రత్యేకమైన అవగాహన ఉంది. కేక్టో ఫైల్‌గా కూడా ఆయన ప్రసిద్ధులు. డాక్టర్ సీత భర్త శ్రీనివాసరావు నుంచే ఫొటోగ్రఫీ నేర్చుకున్నారు. డిజిటల్ కెమరాలు వచ్చాక తాను ఫొటోలు తీయటం సులభం అయిందని ఆమె చెప్పారు. ఫొటోగ్రఫీలోనే కాదు, ఈతలో కూడా ఆమెకు ప్రావీణ్యం ఉంది. తెలంగాణా మాస్టర్స్ స్విమ్మింగ్ పోటీల్లో ఇప్పటికి 27 పతకాలు సాధించారు.

ఈ దంపతులకు వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రఫీ అంటే అమితమైన ఇష్టం. ఆ కారణం చేతనే కెన్యాలోని మసైమరా నేషనల్ పార్కును ఇప్పటికి మూడు సార్లు సందర్శించారు. 2023 సెప్టెంబరులో మూడోసారి వన్యప్రాణుల మహా వలస సమయంలో అక్కడికి వెళ్లారు. అనేక జంతువులను దగ్గరగా చూశారు. తమ కెమెరాల్లో బంధించారు. వారం రోజుల పాటు ఆ పార్కు మధ్యలోనే ఓల్గా తునీ క్యాంపులో ఉంటూ, ప్రతిరోజూ అడవిలో తిరుగుతూ వన్యప్రాణులను వీక్షించారు. ఆ అనుభవం అత్యంత ఉద్వేగమూ, ఉత్కంఠ కలిగించిందని సీతా శ్రీనివాస్ దంపతులు చెప్పారు.

"వన్య ప్రాణులను చూడటానికి ప్రపంచంలో అనేక పార్కులు ఉన్నాయి. గొప్ప వైవిధ్యాన్ని, వందలాది జంతువుల సమూహాలను చూడాలంటే కెన్యాలోని మసైమరా నేషనల్ పార్కు గొప్ప ప్రదేశం. ఏడాదికోసారి వాతావరణ పరిస్థితులను అనుసరించి అక్కడి నుంచి జంతువులు టాంజానియా అడవుల్లోకి వలస పోతాయి. ఆ మహా వలస ప్రయాణాన్ని చూడడం ఒక గొప్ప దృశ్యం. ఆ పార్కుకు గతేడాది మూడో పర్యటన గొప్ప అనుభవం. అనేక జంతువులను, వాటి జీవన విధానాన్ని అతి దగ్గరగా చూశాం. వేలాది ఫొటోలూ తీశాం.

జంతు ప్రపంచం చాలా ప్రత్యేకమైనది. వాటి నుంచి మనం చాలా నేర్చుకోవొచ్చు కూడా. సింహాలు బాగా ఆకలిగా ఉన్నప్పుడు మాత్రమే వేటాడతాయి. ఏ కొన్ని సింహాలు వేటాడినా, మొత్తం ఆ గుంపు ఆహారం తినేలా సహకరిస్తాయి. అవి ఆహారాన్ని దాచుకోవు. హైనాలు సొంతంగా వేటాడవు. వేటాడేలా చీతాలను ప్రేరేపిస్తాయి. అవి వేటాడి, తినగా మిగిలిన ఆహారాన్ని తింటాయి. మగ హిప్పోలు తమ మగ సంతానాన్ని చంపటానికి వెనుకాడవు. ఆడ హిప్పోలపై తమ ఆధిపత్యం కొనసాగేలా అవి అలా చేస్తుంటాయి. కానీ, ఆడ హిప్పోలు అందుకు అంగీకరించవు. తమ పిల్లల చుట్టూ రక్షణగా నిలుస్తూ, వాటిని కాపాడుకుంటాయి. ప్రతి జంతువూ తమ పిల్లలకు తొలి దశలో ఆహారం సేకరించి అందిస్తాయి. తరువాత పిల్లలే స్వయంగా వేట సాగించేలా ప్రోత్సాహాన్నిస్తాయి.

కెన్యా అడవుల నుంచి వన్యప్రాణులు వలస వెళ్లటానికి ఒక నదిని దాటాల్సి ఉంటుంది. వేటికవి సొంతంగా దాటిపోవు. గుంపులు గుంపులు వందలాది జంతువులూ వచ్చి, నది ఇవతలే నిలిచిపోతాయి. తొట్టతొలిగా జీబ్రాలే నదిని దాటాలి. ప్రవాహ తీవ్రతను బట్టి అవి నదిని దాటాలో లేదో నిర్ణయించుకుంటాయి. జీబ్రాలు నదిని దాటుతున్నాయి అంటే- ప్రయాణం సురక్షితమని మిగతా జంతువులు గ్రహిస్తాయి. తరువాత వాటిని అనుసరిస్తాయి.

ప్రకృతిలో జంతువులకు, పక్షులకు ఉన్న సహజమైన తెలివిడి అది. ఆహారం కోసం వేటాడ్డం ఉన్నా ఊరకనే వృథాగా వేటాడవు. కొన్ని సందర్భాల్లో వైరి జంతువులు తారసపడ్డా పరస్పరం చంపుకోవు. అవసరానికి మించి దోచుకోవు, దాచుకోవు. ప్రతినిత్యం బతకటానికి ఆశగా సాగుతూనే ఉంటాయి. నిన్నటి విషాదమో, మొన్నటి ఆనందమో వాటిని వెన్నాడదు. సింహం దాడిలో చిక్కిన జింక ఆఖరి క్షణం తనను తాను రక్షించుకోవటానికి ప్రయత్నిస్తూనే ఉంటుంది. ఆకలి తీరిన క్రూర జంతువు చంపటమే పనిగా ఏ సాధు జంతువునూ బలిగొనదు.

ఈ విషయాలను బోధించే సన్నివేశాలు ఎన్నిటితో మేం కెన్యాలో చూశాం. మా సఫారీ వ్యాన్లను అనేక సార్లు సింహాల గుంపు చుట్టుముట్టడం ఉత్కంఠభరితమైన అనుభవం. వ్యాన్లకు వీపును రాస్తూ, ఎదురుగా వచ్చి నిలబడుతూ, రోడ్డు మీదనే పడుకొని చూస్తూ … అవి చేసిన విన్యాసాలు ఎప్పుడూ గుర్తుండిపోతాయి. ప్రకృతిలోకి ప్రయాణించటం అంటే మనలోకి మనం ప్రవేశించినట్టుగా ఉంటుంది. అనేక ఆదిమ జీవన సత్యాలను అనుభవపూర్వకంగా తెలుసుకున్నట్టు ఉంటుంది.

మా పర్యటన అనుభవాలను వివరిస్తూ ఇప్పటికే రెండు పుస్తకాలు తెచ్చాం. మసైమరా పర్యటన వివరాలు, ఫొటోలతో "కాల్ ఆఫ్ వైల్డ్" పేరుతో టేబుల్ బుక్ తీసుకొచ్చాం. పర్యటన మా ఇష్టమైన హాబీ. ఫొటోగ్రఫీ మాకు ప్రియమైన వ్యాపకం. మేం ఆహ్లాదంగా, ఆరోగ్యంగా ఉండటానికి ఈ రెండూ ఎంతో దోహదపడుతున్నాయి." అని వివరించారు సీతా శ్రీనివాస్ దంపతులు. మనిషి జీవితం ఒక్కటే. దానిని నిత్య నూతనంగా మలచుకోవడం మన ఆలోచనలో, ఆచరణలో ఉంటుంది. సీతా శ్రీనివాస్ విశ్వ విహంగాలై ప్రకృతిలోకి ప్రయాణిస్తూ తమను తాము తాజా పర్చుకుంటున్నారు. వారు మరిన్ని పర్యటనలతో, అపురూప ఫొటోలతో సాగాలని ఆశిద్దాం.

- డాక్టర్ శమంతక మణి

ఐటిలో 64 వేల ఉద్యోగాలు ఫట్

- టాప్ 3 కంపెనీల్లో భారీగా కుదింపు
- కొత్త నియామకాలపై నీలినీడలు
- టెక్ విద్యార్థుల్లో తీవ్ర ఆందోళనలు

న్యూఢిల్లీ : దేశంలోని దిగ్గజ ఐటి కంపెనీలు వేలల్లో ఉద్యోగుల కుదింపునకు పాల్పడ్డాయి. ఇటీవల స్టార్టప్ నుంచి పెద్ద కంపెనీల వరకూ తేడా లేకుండా దాదాపు అన్నింటిలోనూ ఉద్వాసనలు కొనసాగుతున్నాయి. ఉన్న ఉద్యోగులు మానెయ్యడం లేదా తొలగించబడిన స్థానాల్లో ఆయా సంస్థలు కొత్త వారిని తీసుకోవడం దాదాపు మానేశాయి. అగ్రశ్రేణి మూడు ఐటి కంపెనీల్లో ఒక్క ఏడాదిలోనే ఏకంగా 64,000 మంది పైగా సిబ్బందిని కుదించుకున్నాయి. వేల కోట్ల లాభాలు ఆర్జిస్తున్న పుటికీ పొదుపు చర్యల్లో భాగంగా తొలగింపులకు పాల్పడటం గమనార్హం. దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి జారుకోనుందన్న అంచనాల నేపథ్యంలో ఈ చర్యలకు పాల్పడుతుండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24)లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్), ఇన్ఫోసిస్, విప్రో కంపెనీల్లో 64వేల పైగా ఉద్యోగులు తగ్గారు. దేశంలోనే అతిపెద్ద ఐటి కంపెనీ టిసిఎస్‌లో ఒక్క ఏడాదిలోనే 13,249 మంది ఉద్యోగులు తగ్గి.. 2024 మార్చి ముగింపు నాటికి 6,01,546కు కుదించబడ్డారు. రెండో అతిపెద్ద ఐటి కంపెనీ ఇన్ఫోసిస్‌లో ఉద్యోగుల సంఖ్య 3,43,234 నుంచి 3,17,240కి క్షీణించింది. ఈ కంపెనీలో ఏడాదిలోనే 25,994 మంది కోత పడ్డారు. మరో దిగ్గజ ఐటి కంపెనీ విప్రోలో 2023 మార్చి ముగింపు నాటికి 2,58,570 మంది సిబ్బంది ఉండగా.. ఈ ఏడాది మార్చి ముగింపు నాటికి 2,34,054కు కుదించబడ్డారు. దీంతో ఒక్క ఏడాదిలోనే 24,516 మంది ఉద్యోగులు తగ్గారు.

దేశీయంగా ఆర్థిక వ్యవస్థలో పెద్దగా డిమాండ్ లేకపోవడానికి తోడు అంతర్జాతీయ మార్కెట్‌లో ఐటి సర్వీసులకు గిరాకీ తగ్గింది. మరోవైపు అన్ని కంపెనీలు పొదుపు చర్యలకు దిగినట్లే ఐటి సంస్థలు అదే బాటలో నడుస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఐటి కంపెనీలకు ప్రధానంగా బ్యాంక్‌లు కస్టమర్లుగా ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో బ్యాంక్‌లు తమ సాఫ్ట్‌వేర్‌ను మార్చుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. అత్యవసరం అయితే తప్పా మార్పులు చేపట్టడం లేదు. ఇది ఐటి కంపెనీల నియామకాలపై కొంత ప్రభావం చూపుతోంది.

ఐటి, బిపిఒ, విద్యా, రిటైల్, వైద్య తదితర రంగాల్లో ఉద్యోగాల సృష్టిలో మందగమనం చోటు చేసుకుంటుందని ఇటీవల ఓ రిపోర్ట్ వెల్లడించింది. ఏడాదికేడాదితో పోల్చితే 2023 డిసెంబర్‌లో నైపుణ్యవంతుల ఉద్యోగ (వైట్ కాలర్) నియామకాల్లో ఏకంగా 16 శాతం క్షీణత చోటు చేసుకుందని నౌక్రీ.కమ్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ పవన్ గోయల్ ఇటీవల వెల్లడించారు. ఐటి నియామకాల్లో పూర్తి రికవరీ కోసం దీర్ఘకాలం వేచి చూడాల్సిందేనని పేర్కొన్నారు. బిపిఒ, విద్యా, రిటైల్, వైద్యం వంటి రంగాల్లో నియామక విశ్వాసాలు తగ్గాయని నౌక్రీ.కమ్ వెల్లడించింది. ఆయా రంగాల్లో రిక్రూట్‌మెంట్స్ వరుసగా 17 శాతం, 11 శాతం, 11 శాతం, 10 శాతం చొప్పున క్షీణతను చవి చూశాయి. ఐటి రంగం నియామకాల్లో ఏకంగా 21 శాతం పతనం చోటు చేసుకుందని తెలిపింది. మరోవైపు కొత్త ఉద్యోగాలపై గంపెడు ఆశలు పెట్టుకున్న నిరుద్యోగుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. లక్షల రూపాయలు పోసి టెక్ చదువులు పూర్తి చేసిన వారిలో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. దీంతో దేశంలో నైపుణ్యవంతుల నిరుద్యోగం పెరుగుతోంది.

హెడ్, అభిషేక్ వీరవిహారం

- పవర్‌ప్లే 36బంతుల్లో 125పరుగులు
- సన్‌రైజర్స్ ఖాతాలో మూడో రికార్డు స్కోర్
- ఢిల్లీపై 67పరుగుల తేడాతో గెలుపు

హెడ్, అభిషేక్ రికార్డు భాగస్వామ్యం

న్యూఢిల్లీ: సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపిఎల్ సీజన్-17ఖు రికార్డుల మోత మోగిస్తోంది. ఈ సీజన్‌లో వరుసగా రెండు మ్యాచుల్లో రికార్డు స్కోర్లు నమోదు చేసిన సన్‌రైజర్స్.. శనివారం ఢిల్లీపై పవర్ ప్లే(36బంతుల్లో) 125పరుగులు చేసి మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్(89), అభిషేక్ శర్మ(46) దొరికిన బంతిని దొరికినట్లు బౌండరీలు, సిక్సర్లు బాదడంతో నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 266పరుగులు చేసింది. అనంతరం ఢిల్లీ జట్టును 19.1ఓవర్లలో 199పరుగులకే ఆలౌట్ చేసి 67పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో 10 పాయింట్లతో 2వ స్థానంలో కొనసాగుతోంది. హెడ్, అభిషేక్ ఊచకోతతో ఆరు ఓవర్లలో రాకెట్ వేగంతో 125 పరుగులు రాబట్టారు. హెడ్ కేవలం 16 బంతుల్లోనే అర్ధ శతకం నమోదు చేయగా.. అభిషేక్ సైతం సిక్సర్లతో అర్ధసెంచరీకి చేరువై నాలుగు పరుగుల దూరంలో ఔటయ్యాడు. కుల్దీప్ యాదవ్ ఓవర్లో అక్షర్ పటేల్ స్టన్నింగ్ క్యాచ్ పట్టడంతో ఔటయ్యాడు. అభిషేక్ సైతం ధాటిగా ఆడినా కుల్దీప్ యాదవ్ ఓవర్లో అక్షర్ పటేల్ స్టన్నింగ్ క్యాచ్ పట్టడంతో ఔటయ్యాడు. దాంతో, 131 పరుగుల వద్ద తొలి వికెట్ పడింది. ఆ తర్వాత వచ్చిన ఎడెన్ మర్క్‌రమ్(1), క్లాసెన్(15)లు స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. దాంతో మరోసారి రికార్డు స్కోర్ నమోదు చేస్తుందన్న అభిమానుల ఆశలు అడియాశలయ్యాయి. అయితే.. నితీశ్ రెడ్డి(37) ధనాధన్ ఆడి ఐదో వికెట్‌కు 67 రన్స్ జోడించారు. నితీశ్ ఔటైనా షహ్‌బాజ్ బౌండరీలతో చెలరేగి ఐపిఎల్‌లో తొలి హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. ఆఖరి ఓవర్లో అతడు బౌండరీ, సిక్స్ బాదడంతో హైదరబాద్ 7 వికెట్ల నష్టానికి 267 రన్స్ చేయగలిగింది. ఢిల్లీ బౌలర్లలో కుల్దీప్ (4/55)నాలుగు వికెట్లతో రాణించాడు. ఛేదనలో ఢిల్లీ ఓపెనర్లు పృథ్వీ షా(16), వార్నర్(1) విఫలమైనా.. ఫ్రేజర్(65), పోరెల్(423), రిషబ్‌పంత్(44) బ్యాటింగ్‌లో రాణించారు. వీరి నిష్క్రమణ తర్వాత లోయర్ ఆర్డర్ బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితం కావడంతో ఢిల్లీ జట్టు 199పరుగులకే ఆలౌటైంది. హైదరాబాద్ బౌలర్లు నటరాజన్‌కు నాలుగు, మార్కండే, నితీశ్ రెడ్డిలకు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ హెడ్‌కు లభించింది.

పవర్ ప్లేలో రికార్డు స్కోర్...

ఐపిఎల్ చరిత్రలో రికార్డు స్కోర్‌లు నమోదు చేస్తున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో శనివారం జరిగిన ఐపిఎల్ మ్యాచ్ పవర్ ప్లే(6ఓవర్లు) ముగిసేసరికి రికార్డు స్కోర్ నమోదు చేసింది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్(89), అభిషేక్ శర్మ(46) సునామీలా విరుచుకుపడడంతో 36బంతుల్లోనే 125 పరుగులు చేసింది. ఆ తర్వాత ఢిల్లీ బౌలర్లు అనూహ్యంగా పైచేయి సాధించి కీలక వికెట్లు తీశారు.

దాంతో హైదరాబాద్ స్వల్ప వ్యవధిలో నాలుగు వికెట్లు కోల్పోయింది. ఇక బెంగళూరుపై సెంచరీ బాదిన హెడ్ కేవలం 16 బంతుల్లోనే అర్ధ శతకం నమోదు చేశాడు. ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌లో పవర్ ప్లే 6ఓవర్లలో సన్‌రైజర్స్ జట్టు ఏకంగా 125పరుగులు చేసింది. దీంతో 2017లో కోల్‌కతా జట్టు బెంగళూరుపై కొట్టిన 105పరుగుల రికార్డు తుడిచిపెట్టుకుపోయింది.

స్కోర్‌బోర్డు...

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: హెడ్ (సి)స్టంప్స్ (బి)కుల్దీప్ 89, అభిషేక్ శర్మ (సి)అక్షర్ (బి)కుల్దీప్ 46, మార్క్రమ్ (సి)అక్షర్ (బి)కుల్దీప్ 1, క్లాసెన్ (బి)అక్షర్ 1, నితీశ్ రెడ్డి (సి)వార్నర్ (బి)కుల్దీప్ 37, షాబాజ్ అహ్మద్ (నాటౌట్) 59, అబ్దుల్ సమద్ (సి)నోర్జే (బి)ముఖేశ్ కుమార్ 13, కమిన్స్ (రనౌట్) స్టంప్స్ (బి)ముఖేష్ కుమార్ 1, సుందర్ (నాటౌట్) 0, అదనం 5. (20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 266పరుగులు. **వికెట్ల పతనం:** 1/131, 2/133, 3/154, 4/154, 5/221, 6/250, 7/256 **బౌలింగ్:** ఖలీల్ అహ్మద్ 3-0-51-0, లలిత్ యాదవ్ 2-0-41-0, నోర్జే 3-0-31-0, కుల్దీప్ 4-0-55-4, ముఖేశ్ కుమార్ 4-0-57-1, అక్షర్ 4-0-29-1.

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: పృథ్వీ షా (సి)అబ్దుల్ సమద్ (బి)వాషింగ్టన్ సుందర్ 16, డేవిడ్ వార్నర్ (సి)కమిన్స్ (బి)భువనేశ్వర్ కుమార్ 1, ఫ్రేజర్ (సి)క్లాసెన్ (బి)మార్కండే 65, అభిషేక్ పోరెల్ (స్టంప్)క్లాసెన్ (బి)మార్కండే 42, స్టంప్స్ (సి)షాబాజ్ (బి)నితీశ్ రెడ్డి 10, రిషబ్ పంత్ (సి)నటరాజన్ (బి)నితీశ్ రెడ్డి 44, లలిత్ యాదవ్ (బి)నటరాజన్ 7, అక్షర్ పటేల్ (సి)కమిన్స్ (బి)నటరాజన్ 6, నోర్జే (బి)నటరాజన్ 0, కుల్దీప్ యాదవ్ (ఎల్‌బి)నటరాజన్ 0, ముఖేష్ కుమార్ (నాటౌట్) 0, అదనం 8. (19.1 ఓవర్లలో ఆలౌట్) 199పరుగులు. **వికెట్ల పతనం:** 1/16, 2/25, 3/109, 4/135, 5/154, 6/166, 7/199, 8/199, 10/199 **బౌలింగ్:** సుందర్ 2-0-46-1, భువనేశ్వర్ 4-0-33-1, కమిన్స్ 4-0-35-0, నటరాజన్ 4-1-19-4, మార్కండే 2-0-26-2, షాబాజ్ 1-0-22-0, నితీశ్ రెడ్డి 2.1-0-17-2.

ఐపిఎల్‌లో నేడు

కోల్‌కతా × బెంగళూరు
వేదిక: ఈడెన్ గార్డెన్స్, కోల్‌కతా; మ.3.30గం॥లకు

పంజాబ్ × గుజరాత్
వేదిక: మల్లన్‌పూర్, ఛండీగడ్; రా.7.30గం॥లకు

గ్రీస్‌లోని పార్థినాన్ టెంపుల్ ముందు ఒలింపిక్ జ్యోతిని వెలిగిస్తున్న అథ్లెట్ పెరిక్లిస్ ఐకోవాకిస్ అక్రోపోలిస్.

పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	గె	ఓ	పా	నె.ర.
రాజస్తాన్	7	6	1	12	0.67
సన్‌రైజర్స్	7	5	2	10	0.91
కోల్‌కతా	6	4	2	8	1.39
చెన్నై	7	4	3	8	0.52
లక్నో	7	4	3	8	0.12
ముంబయి	7	3	4	6	-0.13
ఢిల్లీ క్యాపిటల్స్	8	3	5	6	-0.47
గుజరాత్	7	3	4	6	-1.30
పంజాబ్‌కింగ్స్	7	2	5	4	-0.25
బెంగళూరు	7	1	6	2	-1.18

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర.:నెట్‌రన్‌రేట్

నేడు 197 మండలాల్లో వడగాడ్పులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఆదివారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా 197 మండలాల్లో వడగాడ్పులు, 45 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు వీచే అవకాశం ఉంది. ఈ మేరకు శనివారం రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 22న 70 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 116 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆదివారం తీవ్ర వడగాడ్పులు వీచే మండలాల్లో శ్రీకాకుళంలో 12, విజయనగరం 22, పార్వతీపురం మన్యం 8, విశాఖపట్నం 1, కాకినాడ 1, అనకాపల్లి, కె కోటపాడు ఒక మండలం ఉంది. వడగాడ్పులు వీచే మండలాల్లో శ్రీకాకుళం 9, విజయనగరం 4, పార్వతీపురం మన్యం 5, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 10, విశాఖపట్నం 3, అనకాపల్లి 17, కాకినాడ 18, కోనసీమ 7, తూర్పుగోదావరి 18, పశ్చిమగోదావరి 3, ఏలూరు 14, కృష్ణా 13, ఎన్‌టిఆర్ 8, గుంటూరు 16, పల్నాడు 25, బాపట్ల 6, ప్రకాశం 17, నెల్లూరు 1, తిరుపతి 3 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని తెలిపారు. అలాగే శనివారం ప్రకాశం జిల్లా దరిమడుగులో 44.1, పార్వతీపురం మన్యం జిల్లా నవగాం, తిరుపతి జిల్లా మంగ నెల్లూరులో 43.9, చిత్తూరు జిల్లా నింద్రలో 43.6, నెల్లూరు జిల్లా కసుమూరులో 43.4, విజయనగరం జిల్లా నెల్లిమర్లలో 43.3, నంద్యాల జిల్లా గోస్పాడు, పల్నాడు జిల్లా రావిపాడులో 43 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

సలార్ బైక్‌ను సొంతం చేసుకోండి

హీరో ప్రభాస్- దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం సలార్. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బాగానే కనెక్షన్లు సాధించింది. సలార్' రెండో భాగం 'సలార్: శౌర్యంగపర్వం' పనులను చిత్ర నిర్మాతలు ప్రారంభించారు. ఈ నెలలోనే షూటింగ్ పనులు ప్రారంభించేందు చిత్ర బృందం ఏర్పాట్లు చేస్తోంది. కాగా, సలార్ ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు స్టార్ మాలో టెలికాస్ట్ కానుంది. ఈ సినిమాను చూస్తూ బైక్‌ను గెలుచుకోవచ్చని హోంబలే ఫిలిమ్స్ ప్రకటించింది. సినిమాను చూస్తున్న సమయంలో స్క్రీన్‌పై ఒకవైపు అప్పుడప్పుడు బైకు కనిపిస్తూ ఉంటుందట. అది ఎన్నిసార్లు కనిపించిందో ప్రేక్షకులు లెక్క బెట్టి, 9222211199 నంబర్‌కు SALAAR అని టైప్ చేసి పంపాలట. ఈ ఎస్సెమ్మెస్‌లను ఆదివారం రాత్రి 8 గంటల నుంచి పంపాలని నిర్వాహకులు తెలిపారు.

గుంటూరు కారం పాటకు మరో రికార్డు

త్రివిక్రమ్- మహేశ్ బాబు కాంబోలో తెరకెక్కిన 'గుంటూరుకారం' సినిమాలోని పాటలకు సామాజిక మాధ్యమాల్లో వ్యూస్ ఏమాత్రం తగ్గటం లేదు. 'కుర్చీని మడతపెట్టి' సాంగ్ లక్షల వ్యూస్‌తో రికార్డులు సృష్టించడమే కాకుండా సోషల్ మీడియాను షేక్ చేసింది. సాహితి చాగంటి, శ్రీ కృష్ణ పాడిన ఈ పాట విడుదలైన దగ్గర నుంచి ఇప్పటివరకు కూడా రీల్స్‌లో సందడి చేస్తూనే ఉంది. తాజాగా యూట్యూబ్‌లో 200 మిలియన్ల మార్క్‌ను ఈ సాంగ్ చేరుకుంది. సర్కారు వారి పాట సినిమా నుంచి కళావతి సాంగ్ 245 మిలియన్ల వ్యూస్‌తో టాప్ ప్లేస్‌లో ఉంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68